స్థాపితము 1938 రిజిస్టర్ నెం. ఎ. 22

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమ రెడ్డి ఎమ్. ఏ.

సంపుటి: 14 సంచిక: 195 :: హైదరాబాద్, బుధ వారము 26 - 7 - 1961 :: 6 పేజీలు 7 నయాపైసలు

రానున్న ఎన్నికలు - కమ్యూనిస్టుపార్టీ

హైదరాబాదు, జులై 25 : వచ్చే జనరల్ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ 150 శాసనసభ స్థానాలకు, 22 పార్లమెంటరీ స్థానాలకు అభ్యర్థులను నిలుపుతుంది.

ఈ నెల 13 నుండి 24 వరకు సమావేశమైన రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం మిగతా నియోజక వర్గాలలో అన్యోన్యయ వర్గాలకు వ్యక్తులను బలపరచ నిర్ణయించినది. ఎన్నికల సందర్భంగా అవసరమైన నర్దుబాట్లు ఒప్పందాలు చేయడానికై ఈ కార్యవర్గం ఎన్. రాజశేఖరరెడ్డి, సి. రాజేశ్వరరావు, ఎం. బసవపున్నయ్య ఎం. పి, బద్దం ఎల్లారెడ్డి ఎం. ఎల్. ఎ. లతో ఒక కమిటీని వేసినది.

1951 ఒప్పందాన్ని మైసూరు ఒప్పుకోలేదట

రాష్ట్ర అసెంబ్లీలో మైసూరు పబ్లిక్ వర్క్స్ మంత్రి వెల్లడి

బెంగుళూరు, జులై 25 : గత మాసంలో గుల్జారీ కమిషన్ మైసూరుకు వచ్చినప్పుడు 1951 ఒప్పందానికి మైసూరు ప్రభుత్వం ఉత్తర వాదికాదనీ ఆ ఒప్పందాన్ని మైసూరు ప్రభుత్వం అంగీకరించలేదనీ మైసూరు ముఖ్యమంత్రి శ్రీఖర్గె స్పష్టపరిచినట్లు నిన్న మైసూరు శాసనసభలో పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ హెచ్. కె. వీరన్నగౌడ తెలిపారు.

జనాభా పెరుగుదల దృష్ట్యా నగరాల ప్రతిపత్తి నిర్ణయం

ఢిల్లీ, కలకత్తా, బొంబాయి లకు 'ఏ' తరగతి

విద్యాసంస్థలమూసివేతసమస్యపై అసెంబ్లీచర్చ

నేడే జరుగ గలదని స్పీకరు శ్రీ కాళేశ్వరరావు ప్రకటన: మూడు విరామ తీర్మానాల ప్రతిపాదన

హైదరాబాద్, జులై 25

యూనివర్సిటీ ఫీజులహెచ్చింపుపై విద్యార్థులు ప్రారంభించిన ఆందోళనపర్యవసానముగా జంట నగరాల్లోని కాలేజీలు, పాఠశాలల మూసివేతవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని రాష్ట్రశాసనసభ రేపు (బుధవారం) చర్చిస్తుంది.

నేడు రాష్ట్రశాసనసభలో ముగ్గురు ప్రతిపక్ష సభ్యులు మూడు విరామ తీర్మానాలను ప్రతిపాదించగా దానిపై స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు యీవిషయాన్ని ప్రకటించారు. ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీరావినారాయణరెడ్డి మరి ఇద్దరు కమ్యూనిస్టు సభ్యులు ఒక తీర్మానాన్ని, స్వతంత్రపార్టీఉపనాయకుడు శ్రీపి. రాజగోపాల నాయుడు మరో తీర్మానాన్ని, శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య (స్వ) ఇంకొక తీర్మానాన్ని నేడు కాలేజీలు, పాఠశాలల మూసివేతవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని గురించి ప్రతిపాదించారు.

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నగరములో లేనందున ప్రస్తుత పరిస్థితిని గురించిన సమగ్ర సమాచారము తాము సేకరించిన తరువాత యీవిషయము ఎల్లుండి చర్చకు తీసుకోవచ్చునని విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు అన్నారు. వైస్ ఛాన్సలర్ నగరములో ఉండగా విద్యామంత్రి పర్యటనలో ఉన్నారనీ ఆయన యిప్పుడు వైస్ ఛాన్సలర్ ఉళ్ళోలేరంటున్నారనీ అధికారులు యీ పరిస్థితి పట్ల శ్రద్ధ చూపడములేదని తోస్తున్నదనీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య ఆక్షేపణ తెలిపారు.

దానిపై స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు ఎవరు నగరములో ఉన్నా లేకున్నా శాసనసభకు ప్రమేయము లేదనీ విద్యామంత్రి పేర్కొన్న అంశం చెల్లదుకాబట్టి రేపే చర్చ జరుగుతుందనీ ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు జనసంఘ సంసిద్ధత

110 అసెంబ్లీ, 15 పార్లమెంటు స్థానాలకు పోటీ

విజయవాడ, జులై 25

వచ్చే జనరల్ ఎన్నికల్లో ఆంధ్రదేశ్ శాసన సభలోని 110 స్థానాలకు 15 పార్లమెంటు స్థానాలకు పోటీచేయడానికి భారతీయ జనసంఘం నిర్ణయించింది.

జనసంఘ రాష్ట్రశాఖ కార్యవర్గం జులై 22, 23 తేదీల్లో విజయవాడలో సమావేశమై ఈ నిర్ణయం గైకొన్నది. శ్రీ జూపాడి యజ్ఞనారాయణ అధ్యక్షతన జరిగిన యీ సమావేశానికి 31 మంది కార్యవర్గ సభ్యులకు 28 మంది హాజరయ్యారు.

సర్కారు జిల్లాల్లోని 70 అసెంబ్లీ సీట్లకు, 10 పార్లమెంటు సీట్లకు, రాయలసీమలోని 12 అసెంబ్లీ, 2 పార్లమెంటు సీట్లకు, తెలంగాణాలోని 28 అసెంబ్లీసీట్లకు, 3 పార్లమెంటు సీట్లకు జన సంఘము పోటీచేస్తుందట.

ఆగస్టు చివరకు అభ్యర్థుల జాబితాలు సిద్ధపరుపబడగలవు.

మురికివాడల నిర్మూలన బిల్లు

శాసనసభలో ప్రాంతీయ సంఘ నివేదిక సమర్పణ

హైదరాబాదు, జులై 25

ఆంధ్ర మురికివాడల నిర్మూలన (భూమి స్వాధీనత) ఆంధ్రప్రదేశ్‌కు వర్తింపు మరియు సవరణబిల్లు 1960ని ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘము ఏకగ్రీవముగా ఆమోదించింది.

1931 మార్చి 28న ఈబిల్లు రాష్ట్రశాసనసభలో ప్రవేశపెట్టబడి ఆరోజు ప్రాంతీయ సంఘానికి నివేదించబడినది. సంఘనివేదికను సంఘాధ్యక్షులు శ్రీ కె. అచ్యుతరెడ్డి నేడుశాసన సభలో ప్రవేశపెట్టారు.

భూమిని ఆక్రమించుకొన్నందుకు చెల్లించవలసిన నష్టపరిహారం హైదరాబాద్ హౌసింగ్ బోర్డుయిచ్చు పరిహారంతోపోల్చినచో లాభస్వల్పముగాయుండదనినివేదికలో పేర్కొనైనది. ఒకేఉద్దేశముతో స్వాధీన పరచుకొను భూమికి చేర్చేరు పరిహారాలనిచ్చుటరాజ్యాంగ రీత్యా సక్రమము కాదేమోనని ప్రాంతీయ సంఘం అభిప్రాయపడ్డది. ఐతే మురికివాడల నిర్మూలన విషయంలో స్వాధీనపరచుకొను భూమికి బదులు అందునివశించే వారికి వేరే భూమి చూపయివ్వబడుతుంది గనుక పరిహారం స్వల్పముగా యుండుట సమంజసమేనని ప్రభుత్వము ప్రాంతీయ కమిటీకి తెలియజేసిందట.

ఈనెల 24 రాష్ట్ర శాసనసభ శాసనమండలి సమావేశాల గవర్నర్ శ్రీ భీమసేన సచార్ ప్రారంభించారు

తాత్కాలికరాష్ట్రపతిగా డా॥ రాధాకృష్ణ

డా॥ ప్రసాద్ సూచనపై నియామకం

న్యూఢిల్లీ, జులై 25

తాను కోలుకునే వరకూ రాష్ట్రపతి బాధ్యతలను నిర్వర్తించాల్సిందిగా రాజ్యాంగములోని 65 (2) నిబంధన ప్రకారము రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేడు ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణను కోరారు. ఈ సాయంత్రము 4 గంటలకు డా॥ రాధాకృష్ణ తాత్కాలిక రాష్ట్రపతిగా ప్రమాణము స్వీకరించారు.

రాష్ట్రపతి ఆరోగ్యము క్రమముగా మెరుగు అవుతున్నప్పటికీ ఆయన పూర్తిగా ఆరోగ్యవంతుడై తన వైనందిన కార్యక్రమాలను చూసుకొనే స్థితికి రావాలంటే కొన్ని వారాలు పట్టగలదని డాక్టర్లు భావిస్తున్నారు.

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ స్వయముగా కూడా తన హోదాలో జరుగవలసిన కార్యక్రమాలకు ఆటంకము ఉండకూడదని భావించి ఉపరాష్ట్రపతికి తాత్కాలిక రాష్ట్రపతి హోదా కల్పించడము మంచిదని ప్రధాని నెహ్రూకు సూచించారని తెలుస్తున్నది. 1960 లో రాష్ట్రపతి డా॥ ప్రసాద్ రష్యా పర్యటనకు వెళ్ళినప్పుడు ఒకసారి ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించి ఉన్నారు. అయితే యీ కాలములో ఉపరాష్ట్రపతి రాజ్యసభాధ్యక్ష హోదాను నిర్వహించే వీలు లేదు.

నేటి సాయంత్రం 4-30 గంటలకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి.పి. సిన్హా డాక్టర్ రాధాకృష్ణచే తాత్కాలిక అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేయించారు.

ఉపరాష్ట్రపతి భవనంలోనే ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వర్తించబడినది. దీనికి ప్రధాని నెహ్రూ కేంద్రమంత్రి మండలి సభ్యులు లోక సభ స్పీకర్ రాజ్యసభ ఉపాధ్యక్షుడు విదేశాంగ వ్యవహారాల మంత్రాంగ ప్రధానకార్యదర్శి రాష్ట్రపతి కార్యదర్శి మంత్రి మండలి కార్యదర్శి హోం న్యాయ మంత్రాంగాల కార్యదర్శులు హాజరయినారు. కార్యక్రమానంతరం జాతీయ గీతాలాపన జరిగింది. రాష్ట్రపతి నిన్న సాయంత్రం ఈ ఏర్పాటును చేయవలసినదిగా ప్రధాని నెహ్రూను కోరారు.

రాష్ట్రపతి ఆరోగ్యం

రాష్ట్రపతి డా॥ ప్రసాద్ ఆరోగ్యము నిన్నటికన్నా అభివృద్ధి చెందింది. ఆయన ఆహారము తినాలన్న కాంక్ష వెలిబుచ్చడముతో నేడు జావ రూపములో ఆహారం ఇచ్చారు. మామిడిపళ్ళ రసము కూడా ఆయన నేడు తాగారు.

రాష్ట్రపతికి అందజేస్తున్న చికిత్సా పద్ధతిని గురించి ఢిల్లీ డాక్టర్లు గత రాత్రి బ్రిటన్‌లోని భారత హైకమిషన్ కార్యాలయము ద్వారా ప్రపంచ ప్రఖ్యాత గాస్ట్రో ఎంటెరాలజిస్టు డా॥ ఎఫ్. ఆవెరీజోన్స్‌తో సంప్రదింపులు జరిపారు. ప్రస్తుత చికిత్సా విధానము సరయినదేనని డా॥ జోన్స్ తెలిపాడు కూడా.

రాష్ట్రపతి ఆరోగ్యము త్వరలో అభివృద్ధి చెందాలని నిన్న (బిల్లా) శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయంలో భజనలు జరిగాయి. దేశ వ్యాప్తంగా ప్రార్థనలు రేపు జరుపాల్సిందిగా ఉపరాష్ట్రపతి నిన్న సూచించి ఉన్నారు.

రాష్ట్రపతి ఆరోగ్యాన్ని గూర్చి ఈ రాత్రి విడుదలచేయబడిన ప్రకటనలో నేటి ఉదయం నుండి రాష్ట్రపతి ఆరోగ్యము సంతృప్తికరంగా ఉన్నదని సూచింపబడినది. రాజేంద్రప్రసాద్ నుండి ఉచ్ఛ్వాస నిశ్వాసలు ఉష్ణోగ్రత నాడి రక్తపు ఒత్తిడి అన్ని నిలకడగానే ఉన్నాయి. నేడు రక్తస్రావం జరిగినట్టి సూచనలేమీ కానరాకపోయినా వంట్లో రక్తాన్ని హెచ్చింపచేయుటకై నేడు మరి కొంత రక్తం ఎక్కించబడింది. నేడు తీసుకున్న ఆహారాన్ని జీర్ణించుకోగలిగారు.

ఉర్దూలో టాగూర్ జీవిత చరిత్ర

హైదరాబాదు, జులై 25

టాగూర్ శత జయంత్యుత్సవాల ఆంధ్రప్రదేశ్ కమిటీ ఉర్దూలో వజీర్ హసన్ (ఢిల్లీ) వ్రాసిన టాగూర్ జీవిత చరిత్రకు రు. 2282 నగదు బహుమతిని ప్రకటించినది. ఈ కమిటీ కార్యదర్శి శ్రీ డి. రామానుజరావు ఎం.పి. ఈ విషయాన్ని నేడు వెల్లడిచేశారు.

ఆగ్రా, వారణాసి నగరాలకు 'బి' తరగతి, మరో ఇరువది ఆరింటికి 'సి' స్థాయి

న్యూఢిల్లీ, జులై 25

భారత రాజధాని మరియు వివిధరాష్ట్రాలలోని 28 ఇతర నగరాలలోగల కేంద్రప్రభుత్వోద్యోగులందరా 1931 జులై నుండి ఈనగరాల అప్‌గ్రేడింగ్‌వల్ల నగర మరియు ఇంటి అద్దెఅలవెన్సుల రూపంలో ఎక్కువ వేతనాల పొందగలరు.

ఢిల్లీ నగరం "ఏ" తరగతికిందికి వచ్చింది. బొంబాయి కలకత్తానగరాల స్థాయిని అందుకున్నది. ఆగ్రా వారణాసి నగరాలు "బి" తరగతిలోకి మరో ఇరువదిఆరు నగరాలు "సి" తరగతిలోనికి వచ్చాయి.

ఈనగరాల అప్‌గ్రేడ్‌చేస్తూ కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఈసాయంత్రము ప్రకటించింది.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంవల్ల ఏటా రు. 2.5 కోట్ల నుండి రు. 8 కోట్లవరకు కేంద్ర ఖజానాపై భారం పడగలదు. రు. 510 పైబడి వేతనంగల ఢిల్లీలోని కేంద్ర ఉద్యోగులు ఎక్కువ హెచ్చింపును పొందకున్నా తమవేతనాలకు 8శాతం మేరకు ఎక్కువలో ఎక్కువ రు. 75 వరకు కంపెన్‌సేటరీ అలవెన్స్ అదనంగా పొందగలరు. ప్రభుత్వం గృహవసతిని చూపని ఉద్యోగుల ఇంటి అద్దెపెరుగగలదు. ఇప్పటివరకు బొంబాయి కలకత్తాలే ఎ తరగతి నగరాలుగా ఉన్నాయి. ఇప్పుడు ఐదు లక్షలకు మించిన జనాభాగల 9 నగరాలు బి, తరగతిలోనికి ఒకలక్షనుండి 5 లక్షల లోపు జనాభాగలవి 64 నగరాలు సి. తరగతిలోనికి మార్చబడినవి. ఇరువది లక్షలకు మించి జనాభాగల నగరాలే ఎ. తరగతి నగరాలుగా పరిగణింపబడటానికి ఇప్పుడు నిర్ణయం తీసుకోబడింది. ఢిల్లీ జనాభా ఇప్పటి లెక్కలబట్టి 2644058. ఆగ్రా జనాభా 509108 వారణాసిది, 573558. ——

శ్రీ ఎస్. భూతలింగం

న్యూఢిల్లీ, జులై 25

ఈవేళ శ్రీ ఎస్. భూతలింగం కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖకు చెందిన ఖర్చుల శాఖ కార్యదర్శి పదవి లోచేరారు.

ఆయన పూర్వం ఉక్కు, గనులు, ఇంధనముల మంత్రిత్వ శాఖలోని ఉక్కుశాఖ కార్యదర్శిగా ఉండేవారు.

మనకు చాలా ముఖ్యమైనవి. పోచంపాడుప్రాజెక్టు నిర్మాణము తృతీయ ప్రణాళికాంతానికి ముగించుకోవాలి" అన్నారు శ్రీనరసింహారావు.

"1951 ఒడంబడిక విషయములో రాష్ట్రప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం నైతికంగా సబబైనదే. ఒడింబడికను 25 యేండ్లవరకు రివైజ్‌చేయగూడదని ఒడంబడికలోనే ఒక షరతు" అని తీర్మానమును బలపరిచిన శ్రీ ఎల్. లక్ష్మణదాస్ చెప్పారు. 1951 ఒడంబడికను మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు గౌరవించేలా చేయుట కేంద్ర ప్రభుత్వ బాధ్యతా అయివున్నదని ఆయన స్పష్టీకరించాడు.

శాసనసభ ప్రశ్నోత్తరాలు;

బేగంపేటలో సచివాలయం: ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రాంతీయభాష:ఎన్నికల్లో గ్రామాధికారులు

హైదరాబాదు, జులై 25

ఆంధ్రప్రదేశ్ సచివాలయ భవనాన్ని రు.25 కోట్ల వ్యయముతో బేగంపేటలోనే నిర్మించుటకు ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి డి. సంజీవయ్య నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఉద్ఘాటించారు.

కాంగ్రెస్, కమ్యూనిస్టు స్వతంత్ర పార్టీలకు చెందిన 5 గురు సభ్యులుఅడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ నగర కాంగ్రెస్, జంట నగరాలకు చెందిన వివిధ సంస్థలు తెలిపిన ఆక్షేపణలను వివరంగా పరిశీలించిన తర్వాతనే యీ నిర్ణయం జరిగిందని, ఆక్షేపణలన్నీ సమంజసమైనవి కావని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రస్తుతం తలపెట్టబడిన సచివాలయ భవనానికి డబ్బు అమితంగా వెచ్చింపబడుచున్నదని కొందరు సభ్యులు తెలిపిన ఆక్షేపణకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ భవనాల ఆర్డరుపై యిపుడు వెచ్చింపబడుచున్న రు. 7 లక్షలు నూతన భవన నిర్మాణంవల్ల ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం మిగలగలవనీ, అంతేగాక కార్యాలయాలన్నిటినీ ఒకేచోటికి చేర్చిన పనికూడ చురుకుగా సాగుతుందని అన్నారు.

బేగంపేటలోప్రభుత్వభూమిచాలాయుంది గనుక తర్వాత తర్వాత అచటనే రెండు శాసనసభలను, సభ్యుల క్వార్టర్లను నిర్మించుటకు తలపెట్టనైనదని ఆయన వెల్లడించారు.

నగరంనుండి సచివాలయముచాలా దూరమౌతుందని ఒక సభ్యుడు ఆక్షేపణ తెలుపగా నగరం త్వరితగతిని వ్యాప్తి చెందుచున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, జంటనగరాల భవిష్యత్తు విస్తృతిని దృష్టినుంచుకు బేగంపేట స్థలం ఎన్నుకోబడిందని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రతిపక్షనాయకుడు శ్రీ పి.సుందరయ్య ముఖ్యమంత్రి వివరణతో సంతృప్తి చెందక యీవిషయమైచర్చించుటకు కొన్ని గంటలసమయాన్ని కేటాయించాలని సభాధ్యక్షుని కోరగా ఆయన పరిశీలిస్తానని హామీయిచ్చారు.

ప్రభుత్వకార్యాలయాలలో ప్రాంతీయ భాష

పరిపాలనా యంత్రాంగములో ప్రాంతీయభాషను ప్రవేశపెట్టేందుకై ప్రభుత్వం త్వరిత గతిని చర్యలు తీసికొనుచున్నదని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య, వ్యవసాయము, స్థానిక సంస్థలు, సహకారము, పశువైద్యశాఖల్లోను; పంచాయత్ సమితులు, పంచాయత్ కోర్టులు, జిల్లా పరిషత్తులలోను వ్యవహారాలు తెలుగులోనే నడుపాలని ఉత్తర్వులు జారీ చేయబడినవి. ప్రస్తుతానికి ఉత్తర్వు తాలూకాస్థాయివరకే పరిమితమైయుందని శ్రీ సంజీవయ్య చెప్పారు.

ముఖ్యమంత్రి అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ తెలుగుస్టెనోగ్రాఫర్ కీబోర్డును తయారు చేయుటకు ప్రభుత్వం కొంతమంది ప్రతిభిలుసనాహ్వానించిందని, సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు తెలుగు టైప్‌రైటింగ్‌ను సిద్ధము చేయకోరబడినాడని. ఈ రెండూ సాధించబడినపుడు ఉన్నత స్థాయిలో గూడ ప్రాంతీయ భాషను వాడుటకు వీలగుతుందని తెలిపారు.

ఎర్ మేల్ సర్వీస్‌కు కేంద్ర తిరస్కృతి

పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అబ్బూరి సత్యనారాయణరాజు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ రాత్రి ఎర్ మేల్ సర్వీస్‌తో హైదరాబాద్‌ను కలుపాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనను కేంద్రం తిరస్కరించిందన్నారు. రాత్రి ఎర్ మేల్ సర్వీస్‌లు బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, మద్రాసులమధ్యనడుపబడుచున్నవి. బెంగ్లూర్- హైదరాబాద్‌కు బొంబాయి నుండి కనెక్షన్ యుంది.

(వివర పేజి చూడుడు)

కృష్ణా- గోదావరి నదీజలాల వివాదం

కేంద్ర వైఖరిపై శాసనసభలో విమర్శ

హైదరాబాద్, జులై 25

కృష్ణా, గోదావరీ నదీజలాల వివాద విషయంలో కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానము సమస్యా పరిష్కారానికి సహాయపడకుండుటే గాక వివాదమునకు సంబంధించిన రాష్ట్రాల విజల మధ్య విభేదాలను రేకెత్తించుచున్నదని నేడు ఆంధ్రప్రదేశ్ శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య విమర్శించాడు.

గవర్నర్ ప్రసంగంపై ప్రవేశపెట్టబడిన అభినందన తీర్మానాన్ని గూర్చి మాట్లాడుచు శ్రీసుందరయ్య గుల్జారీ కమిషన్ నియామకాన్ని ప్రస్తావించి నదీ జలాల వివాద విషయములో దానికి సంబంధించిన రాష్ట్రాలు ఒక పరిష్కారానికి రాకున్న 1951 ఒడంబడికను రివైజ్ చేయకుండునట్లు కేంద్ర ప్రభుత్వంనుండి రాష్ట్ర ప్రభుత్వం వ్రాతమూలకంగా క్లారిఫికేషన్ పొందాలని సూచించాడు.

1951 ఒడంబడికను తిరిగి రివైజ్ చేయగూడదని రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం క్రమమైనదని తీర్మానమును ప్రతిపాదించిన శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు. ప్రభుత్వనిర్ణయాన్ని రాజకీయపక్షాలుబలపరచుచున్నవి. "గుల్జారీ కమిషన్ నియామకంవల్ల 1951 ఒడంబడికను మార్చుచేయు సూచనలు హెచ్చయ్యాయి. మార్పు జరుగదని హామీఇవ్వడమేలేదు. ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరుగకుండా రాష్ట్రప్రభుత్వం జాగ్రత్తగానుండాలి. పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులు మనకు చాలా ముఖ్యమైనవి. పోచంపాడుప్రాజెక్టు నిర్మాణము తృతీయ ప్రణాళికాంతానికి ముగించుకోవాలి" అన్నారు శ్రీనరసింహారావు.

"1951 ఒడంబడిక విషయములో రాష్ట్రప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం నైతికంగా సబబైనదే. ఒడింబడికను 25 యేండ్లవరకు రివైజ్‌చేయగూడదని ఒడంబడికలోనే ఒక షరతు" అని తీర్మానమును బలపరిచిన శ్రీ ఎల్. లక్ష్మణదాస్ చెప్పారు. 1951 ఒడంబడికను మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు గౌరవించేలా చేయుట కేంద్ర ప్రభుత్వ బాధ్యతా అయివున్నదని ఆయన స్పష్టీకరించాడు.

బిజెర్టా సమస్యపై తుదివరకు పోరాడ్తాం

ట్యూనీషియా అధ్యక్షులు బుర్గీబా హెచ్చరిక

ట్యూనిస్, జులై 25

భద్రతా మండలిలో బిజెర్టా సమస్య మరొకమారు చర్చకు తేబడగలదని నేడు పత్రికా ప్రతినిధులకు ప్రసిడెంట్ బుర్గీబా తెలిపారు.

భద్రతా మండలి ఉభయ పక్షాలవైపులు పూర్వ స్థావరాలకు ఉపసంహరింపబడాలని ఆదేశించి నాల్గు రోజులైనా ఇంతవరకు ఫ్రెంచిదళాలు వాని వెనుకటి ప్రదేశాలకు ఉపసంహరింపబడలేదని బుర్గీబా తెలిపారు.

బిజెర్టా సమస్యను మరొకమారు చర్చించాలని తాము భద్రతా మండలి అధ్యక్షుని కోరమన్నారు వీరు భద్రతా మండలి నిర్ణయం గౌరవింపబడాలని కోరారు.

తమ భూభాగంలో ఫ్రెంచివారి స్థావరం ఉండరాదని ట్యూనీషియన్ ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నా ఫ్రాన్సు బిజెర్టానుండి వైదొలగడం లేదని ఇందువల్లనే క్లిష్టత ఉత్పన్నమవుతున్నదని బుర్గీబా సూచించారు. తాము దురాక్రమణదారుల నెట్టివేయడానికి కృతనిశ్చయమై ఉన్నామన్నారు.

ప్రసిడెంట్ బుర్గీబా రెండవ మారు సమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డుతో చర్చించాడు. హామర్ షెల్డు నిన్న ఈసమస్యను భద్రతా మండలికి నివేదిస్తానని హామీనిచ్చారట.

ట్యూనీషియా మిత్ర రాజ్యాలు అన్నివిధాలా తోడ్పడాలని తమ దేశాలలో ఫ్రెంచి స్థావరాలుంటే వానిపై చర్య తీసుకోవాలని ఈతను కోరాడు.

ఆగస్టు 7 న పార్లమెంట్ సమావేశారంభం

15 క్రొత్తబిల్లుల పరిశీలనకు అవకాశం

న్యూఢిల్లీ, జులై 25

మత సామరస్యాన్ని చెడగొట్టడం వల్లా విద్వేషాన్ని పెంచడం నిర్దుష్టమైన నేరాలుగా పరిగణించడానికి ఇండియన్ పీనల్ కోడ్‌ను సవరించేందుకు ఆగస్టు 7 వ తేదీన ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశంలో ఒక బిల్లుప్రవేశపెట్టబడుతుంది.

యీపార్లమెంటు సమావేశంలో మరో 15 క్రొత్త బిల్లులు పరిశీలనకు వస్తాయి. ఇందులో ఒకటి ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సవరించేందుకు ఉద్దేశింపబడినది. 1948 అణుశక్తి చట్టం స్థానే క్రొత్తబిల్లు ప్రతిపాదింపబడుతుంది. మూడవ ప్రణాళికపై జరిగే చర్చకాక రాష్ట్రాల భాషావిధానం భాషా అల్పసంఖ్యాకుల కమిషనర్ రెండవ మూడవ నివేదికపై చర్చ జరుగుతుంది.

కొయినా ప్రాజెక్టు

1961-62లో కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, జులై 25

కొయినా విద్యుచ్ఛక్తి పథకంపై ఖర్చు భరించేందుకై 1961 జూన్ నెలతో అంతమయ్యే మొదటి మూడు సంవత్సరాలకుగాను మహారాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం రు. 1,49,00,000/-ల అప్పుమంజూరు చేసింది.

కొయినా ప్రాజెక్టు కొరకై మహారాష్ట్ర ప్రభుత్వానికి 1961-62 సంవత్సరానికిగాను ఇప్పటివరకు మంజూరు చేసిన అప్పు కలుపుకొని 1954-55 నుండి మొత్తం రు. 28,49,26,664/-ల వరకు అప్పు మంజూరు చేశారు.

Grams: "PRECISION" Phone: 1259.

DIESEL TRANSPORT OPERATORS

Durga Diesel House (Regd)

Gopala Reddy Road, VIJAYAVADA-2.

The only well established Fuel Injection Equipment SERVICE STATION in VIJAYAVADA for servicing fuel Injection pumps and reconditioning used NOZZLES of Perkins, Leyland, Benz, Ford and Meadows-engines on latest power equipment by experienced men under the supervision of qualified and experienced AUTOMOBILE ENGINEER.

నాగార్జునసాగరు కాల్వలద్వారా మూడో ప్రణాళికాకాలంలో 4న్నర లక్షల ఎకరాలకు నీటి సరఫరా

ఉభయ శాసనసభల సమావేశాన్ని ప్రారంభిస్తూ గవర్నర్ ప్రసంగం

హైదరాబాద్, జులై 25

"నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన పని అనుకున్న ప్రకారమే సాగుతున్నది. డాములో రాతికట్టడపు పని దాదాపు మూడవవంతు పూర్తయింది. 1961 జూన్ అంతంనాటికి ప్రాజెక్టు కయిన మొత్తం ఖర్చు రు. 40.68 కోట్లు. 1965-66 సంవత్సరం నాటికి రెండు కాల్వలు ఉపయోగంలోనికి రాగలవనీ, మూడవ ప్రణాళికా కాలంలో ఈ కాలవల క్రింద 4.50 లక్షల ఎకరాల మేరకు నీటిసరఫరాజరగగలదనీ ఆశింపబడుతున్నది. ఇంతేకాకుండా నిర్మాణంజరిగే కాలంలో రిజర్వాయరులోని నిలువ నీటిలో కొంత భాగం కృష్ణాడెల్టాలోని మాగాణిప్రాంతాలకు రెండవపంట కోసం సుమారు 4.50 లక్షల ఎకరాల మేరకు నీటిసరఫరా చేసే నిమిత్తం ఉపయోగించబడుతుంది" అని గవర్నర్ శ్రీ భీమసేన సచార్ నిన్న రాష్ట్ర ఉభయ శాసనసభల వర్షాకాల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

నదీజలాల వివాదంలో 1951ఒప్పందాన్నే పాటించాలన్న ప్రభుత్వవిధానాన్ని గవర్నర్ తమ ప్రసంగములో విపులపరిచారు.

1960-61 సంవత్సరంలో నాలుగు వందల గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తిని విస్తరింప చేయడానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు కార్యక్రమం తలపెట్టినప్పటికీ వాస్తవానికి 789గ్రామాలకువిస్తరింపజేయబడిందనీ మనరాష్ట్రములో ఇంతవరకువైద్యుతీకరింపబడిన మొత్తం గ్రామాలు 8231 అనీ గవర్నర్ తమప్రసంగంలో వెల్లడించారు.

ఆహార ధాన్యాల ధరలు పెరిగిపోకుండా అరికట్టేనిమిత్తం హైద్రాబాద్ నగరంతోసహా వివిధ జిల్లాలలో దాదాపు 1200 సరసధరలదుకాణాలు తెరవబడినాయి. ప్రస్తుతం బియ్యపు ధరలో చెప్పుకోతగిన తగ్గుదల లేకపోవడం వలన ఈ అంగళ్ళను వచ్చే పంట కాలంవరకు కొనసాగిస్తారు. సరసధరల దుకాణాలకు అందజేసే నిమిత్తం 25 వేలటన్నుల బియ్యాన్ని వెంటనే కేటాయించడానికి. అవసరమయితే వర్తమాన సంవత్సరంలో ఈకోటాను 50 వేలటన్నుల వరకు పెంచడానికి కూడా భారత ప్రభుత్వం అంగీకరించినదని ఆయన అన్నారు.

తాలూకాస్థాయిలోను, అంతకు దిగువస్థాయిలోను వివిధ ప్రభుత్వశాఖలలో అధికార వ్యవహారాల నిమిత్తం తెలుగుభాషను ప్రవేశ పెట్టడానికిప్రభుత్వము తీసుకుంటున్న చర్యలు ఈసంవత్సరం మరో ఆరు జిల్లాలకు విస్తరించడము జరిగిందనీ దీనితో యీ పథకం రాష్ట్రమంతటికీ వర్తిస్తున్నదనీ ఇంతేకాకుండా తెలుగురాని ప్రభుత్వోద్యోగులు తెలుగునేర్చుకోవడంలో తోడ్పడడానికి ప్రభుత్వంవారందరికీ తెలుగు బోధించేటందుకు తెలంగాణా జిల్లాల్లో తాలూకా ప్రధాన కేంద్రాలన్నిటిలోనూ తరగతులు ఆరంభించినదనీ ఇలాటి తరగతులు హైదరాబాద్ నగరములో కూడా యోగ్యమయిన కేంద్రాలలో అచిరకాలంలోనే ఆరంభించబడగలవనీ గవర్నర్ శ్రీ సచార్ తమ ప్రసంగంలో తెలపారు.

ప్రణాళికలకై కృషి

రెండవ ప్రణాళికలో రు. 175.74 కోట్ల కేటాయింపునకుగాను రు.183 5 కోట్లు ఖర్చుపెట్టామనీ కాగా యీ విధంగా మనము సుమారు నూటికి 104 వంతుల విజయం సాధించామనీ గవర్నర్ వెల్లడించారు. తెలంగాణా ప్రాంతంలో కూడా ప్రగతి మిక్కిలి ఆశాజనకంగాఉంది. మొదట్లోసుమారు రు. 55.8 కోట్లు మాత్రమే కేటాయించబడగా ఖర్చు దాదాపు రు. 61 కోట్లవరకు పోయేసూచనలున్నాయి. తెలంగాణా ప్రాంతంలో ప్రణాళికా వ్యయం రెండవ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరంలో సుమారు రు. 5 కోట్లు జరిగితే చివరి సంవత్సరానికి అదిపెరిగి రు. 17 కోట్లు దాటింది. అంటే రెండవ ప్రణాళిక ఆరంభములోని పెట్టుబడికి సుమారు 3 న్నర రెట్లు అధికం జరిగిందన్నమాట. యీ ప్రాంతంలో అభివృద్ధి వ్యయపు పెరుగుదల మున్ముందుకూడా ఇదేవిధంగా ఉండగలదని ఆయన విశ్వసించారు.

మూడో ప్రణాళికకయి రాష్ట్రానికి కేటాయించబడిన రూ. 805 కోట్లలో రూ. 78 కోట్లు వ్యవసాయకార్యక్రమాలకు, రూ. 76కోట్లు నీటిపారుదల ప్రాజెక్టులకు, రూ 65 కోట్లు విద్యుత్ కార్యక్రమాలకు. రు.19కోట్లు పారిశ్రామిక ఖనిజ అభివృద్ధికి, రూ. 12కోట్లు రవాణాకు రూ. 60 కోట్లు సాంఘిక సేవలకు వివిధ పథకాలకు కేటాయించ బడ్డాయని గవర్నర్ శ్రీసచార్ ప్రస్తావించారు. కాని మనరాష్ట్రం వ్యవసాయప్రధానమైనట్టిది కనుకప్రణాళిక కేటాయింపులో పెద్దభాగం నీటిపారుదల అభివృద్ధి నిమిత్తం ప్రత్యేకించడం జరిగిందన్నారు. నీటిపారుదలపై యెక్కువ పెట్టబడికి కారణము నాగార్జున సాగర్ ప్రాజెక్టు తాలూకు బకాయిపనులూ, (ఒక్కదీనికే రూ.45కోట్ల కేటాయింపు జరిగింది) తుంగభద్ర ఎగువ కాలువ (దీనికి రూ. 7.52 కోట్లు) కావాలి. పారిశ్రామికాభివృద్ధికయి ప్రయివేటు రంగంవారు సుముఖత్వం వహించి, రాష్ట్రంలో లభ్యమయ్యే నదుపాయాలను సద్వినియోగం చేసుకుంటారని కూడాప్రభుత్వంఆశిస్తున్నట్లుగవర్నర్ అన్నారు.

పంచాయతీరాజ్యం

"సమాజాభివృద్ధి కార్యక్రమము 78,592 చదరపు మైళ్ళ విస్తీర్ణం, 220.68 లక్షల జనాభా, 29,144 గ్రామాలు చేరివున్న 352 బ్లాకులలో అమలు జరుగుతున్నది. ఇంకా 95 బ్లాకులుఆరంభించబడవలసివున్నాయి. అది 1963 అక్టోబరువాటికి జరగగలదని ఆశిస్తున్నామనీ పంచాయతీరాజ్య పథకంక్రింద ఇప్పటికి 293పంచాయతీ సమితులు ఏర్పాటు చేయబడ్డాయనీ మనం పురోగమించేమార్గం సరియైన దైనంతవరకుప్రజలు,ప్రజాప్రతినిధులు ఈ మహత్తర సంస్కరణలో వుండే ఆశయాన్ని మరువనంతవరకూ ఈ చిన్నచిన్న బలహీనతా చిహ్నాలను చూసి మనం అంతగా ఆందోళన పడనక్కరలేదనీ శ్రీ సచార్ ఉద్బోధించారు.

రాజ్యాంగంలోని 280 (1)వ నిబంధనక్రింద కొలదిమాసాలక్రితంరాష్ట్రపతిచేత నియమింపబడ్డ మూడవ ఆర్థిక సంఘంవారు ఆగస్టునెలలో హైదరాబాదు సందర్శించ వచ్చునని కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య, రాష్ట్రాల మధ్య ఆదాయపుపన్ను, యూనియన్ ఎక్సయిజు సుంకాలు, తదితర విభజనీయమయిన పన్నులు పంపణీ చేయడానికి అనుసరించ వలసిన సూత్రాల విషయంలో తమ అభిప్రాయాలను తెలుపుతూ ఆర్థిక సంఘానికి విపులమయిన మెమొరాండాన్ని మన రాష్ట్రప్రభుత్వం ఇదివరకే పంపించారనీ ఇప్పటికన్న ఎక్కువ గ్రాంటు ఇన్ఎయిడ్ రావడానికి ప్రబలమైన కారణాలను కూడా చూపించారనీ సంఘంవారు మన అవసరాలను, ఆశయాలను తగినవిధంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాననీ శ్రీ సచార్ పేర్కొన్నారు.

భారీపరిశ్రమలు, మధ్యతరహా పరిశ్రమల విషయంలో రాష్ట్రంలో జరుగగల కృషిని రాష్ట్రంలోఏర్పాటు కానున్న భారీపరిశ్రమల్ని గవర్నర్ తమ ప్రసంగంలో ప్రస్తావించారు.

గ్రామీణపరిశ్రమల రంగానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలలో నిమగ్నులయిన అధికారులకు శిక్షణ నిచ్చేందుకు భారత ప్రభుత్వం వారు "ఫోర్డుఫౌండేషను" వారి సహకారముతో, హైద్రాబాదులో సెంట్రల్ ఇండస్ట్రియల్ ఎక్స్టెన్షన్ ట్రైనింగు ఇన్స్టిట్యూటును నెలకొల్పటానికి నిర్ణయించారనీ ఈ సంస్థ భారత దేశంలో లఘుపరిశ్రమలలో నిమగ్నులయిన సిబ్బంది అవసరాలను తీర్చటానికే కాకుండా ఆగ్నేయాశియా దేశాలలో అదే విధమయిన పనిచేసే ఉద్యోగుల అవసరాలనుకూడా తీర్చటానికి ఉద్దేశించబడిందనీ శ్రీ సచార్ వెల్లడించారు.

విద్యా రంగం

విద్యారంగంలోని ప్రగతి ప్రత్యేకముగా పేర్కొన దగ్గదంటూ శ్రీ సచార్ షెడ్యూలు పాఠశాలలో మినహా రాష్ట్రమంతటా నిర్బంధప్రాథమికవిద్య ప్రవేశపెట్టబడిందనీ అదనముగా మూడువేల మూడువందల మంది ఉపాధ్యాయులు యీ సంవత్సరం నియమింపబడతారనీ ద్రవ్యము ఉన్నంతవరకు అర్హులయిన పేద బాల బాలికలకు మధ్యాహ్న భోజనాలు ఉచితముగా పెట్టడానికి, పుస్తకాలు, వలకలు ఉచితముగా ఇవ్వడానికి ఏర్పాటు చేయబడిందనీ అనుదినము పెరుగుతున్న సెకండరీ విద్యావ్యాప్తి అవసరాలను తీర్చడంకోసం మనప్రభుత్వమువారు 1961-62లో 889 క్రొత్త మాధ్యమిక పాఠశాలలను తెరవటానికిన్నీ. ప్రస్తుతంఉన్నట్టి క్రొత్తగాస్థాపించనున్నట్టి హైస్కూళ్ళలో 576కంటె ఎక్కువగానే తరగతులను తెరవడానికిన్నీ ప్రభుత్వం ఉత్తర్వు చేసిందనీ చెప్పారు.

సాంకేతిక విద్యారంగంలో ఈ సంవత్సరం శ్రీకాకుళంలో ఒక పాలిటెక్నిక్, కాకినాడ, హైద్రాబాదులలో రెండు బాలికల పాలిటెక్నిక్‌లు, ఎస్టిమను సొసైటీ వారిచేత ప్రారంభింపబడుతూ వున్నాయి. బాలికల కోసం స్థాపించబడే పాలిటెక్నిక్‌లు భారతదేశంలో ఇవే మొట్టమొదటివి. బాలికలనుండి ట్యూషనురుసుం వసూలుచేయరు. ప్రతిభ, పేదరికం ఆధారంచేసుకొని విద్యార్థినులలో నూటికిఇరవైమంది నెలకుయాభై రూపాయలచొప్పున స్కాలరుషిప్పులు ఇవ్వబడతాయి- రెండు జూనియరు సాంకేతిక పాఠశాలలు కూడ ఒకటిగ వరంగల్లులోను, మరొకటి విజయవాడలోను నెలకొల్పబడుతున్నాయని వర్నరు వివరించారు.

స్త్రీ సంక్షేమం

స్త్రీ సంక్షేమానికి సంబంధించి మూడవ ప్రణాళికా కాలములో మహబూబునగరులోస్టేట్ హోం 1నెలకొల్పడానికి మన ప్రభుత్వం నిర్ణయించింది. విముక్తజాతి ప్రజలకోసము శ్రీహరికోట లంకలో ఒక ప్రసూతి కేంద్రాన్ని ప్రారంభించారు- హైదరాబాదులోను, అనంతపురంలోను ప్రభుత్వం నడుపుతున్న రెండు సేవా సదనాలకు అదనముగా పశ్చిమగోదావరిజిల్లా కన్నాపురంలో వదాన్యురాలయిన స్థానికమహిళ ఒకరు ఇచ్చిన విశాలముతో జరుగుతున్న సేవా సదనం నిర్మాణం చురుకుగా సాగుతు ఉన్నది. శిశుమందిరాలు, బాల విహారాలు, పిల్లలశిదంద్రులు గైడెన్సు క్లినిక్కులు, కెరీర్-పీ జేనిక్కు తరగతులుకూడా ప్రారంభించబడతాయి. వీటికోసం మూడో ప్రణాళికలో కేటాయింపు జరిగిందని శ్రీ సచార్ తెలిపారు.

ఆసుపత్రులలో పడకల సంఖ్యకు సంబంధించి - మూడవ ప్రణాళికా కాలం ముగిసేనాటికి ప్రతిజిల్లా కేంద్ర ఆసుపత్రిలో 250 కి తక్కువ కాకుండాను, ప్రతి తాలూకా కేంద్ర ఆసుపత్రిలో 80 కి తక్కువ కాకుండాను పడకలు ఏర్పాటు చేయ బడతాయని ఆయన ప్రస్తావించారు.

మురికివేటల బాగుసేత

ఆంధ్ర ప్రదేశ అవతరణకుపూర్వం ఆంధ్రవిధానసభ 1956, ఆంధ్ర మురికి వేటలబాగుసేత(భూసేకరణ)చట్టాన్ని చేసినప్పటికీ, ఆచట్టంఆంధ్రప్రాంతంలో ఇంతవరకు అమలుజరగలేదు. ఈచట్టపు నిబంధనలను తెలంగాణా ప్రాంతానికి కూడా వర్తింపచేసేబిల్లు ఇదివరకే విధానసభలో ప్రవేశ పెట్ట బడింది. ఈ బిల్లును ప్రాంతీయ సంఘంవారు 8-7-1961 తేదీన ఆమోదించడము కూడా జరిగింది. ఈబిల్లును ఆమోదించిన వెంటనే మురికివేటల బాగుసేత చట్టం మురికివేటల ఎత్తివేతకు పాకీవారి గృహనిర్మాణాలకు సంబంధించిన కొన్ని పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందనీ విజయవాడ, విశాఖపట్టణం గుంటూరు, చీరాల మున్సిపాలిటీలలో కొన్ని పథకాలకోసం 12 లక్షల రూపాయల మేరకు భారత ప్రభుత్వం వారి మంజూరునుకూడ మనప్రభుత్వం పొందిందనీ ఈ పథకాలకు సంబంధించిన పని చురుకుగా సాగుతున్నదనీ ఆయన అన్నారు.

సాంఘిక వ్యవసాయ కార్యక్రమం జరిగిన ప్రాంతాలలో ఎకరానికి మూడు బస్తాలు (498పౌనులు) ఎక్కువధాన్యం రాలుబడి గమనించవచ్చుననీ, మిరప వంట విషయంలో వంట దిగుబడిలో పెరుగుదల ఎకరానికి 125 పౌనులు ఉన్నట్లు అంచనా వేయబడిందనీ గవర్నర్ తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ విశ్వ విద్యాలయం స్థాపనను గురించి కూడా ఆయనప్రస్తావించారు.

కార్మిక రంగం

గతసంవత్సరంలో ప్రభుత్వం ఎనిమిది రకాల ఉద్యోగాలకు సంబంధించి కనీస వేతనాలను క్రొత్తగా ప్రకటించడమో సవరించడమో జరిగింది.

వంచదారా, వస్త్రాలవేతనాలసంఘము వారి నిపార్సులు చాలావరకు అమలుజరపబడినాయి. జనుముసంఘము వారిచే చేయబడిన శాశ్వాలిక సహాయం 4 ఫ్యాక్టరీలలో అమలు జరుపబడింది. రాష్ట్ర సంస్థలలో కార్మికుల సమస్యలను కట్టుదిట్టముగా పరిష్కరించే నిమిత్తం లైబ్రేరీ, రక్షణ వ్యవస్థలలో వున్నవాటి పద్ధతులలోనే ద్విపక్ష సంప్రదింపుల యంత్రాంగం రూపొందించబడుతున్నదని గవర్నర్ తెలిపారు.

61-62 లో రాష్ట్రంలో 80 సహకార వ్యవసాయ సంఘాలను మూడవ ప్రణాళికా కాలంలో 200 సంఘాలను ప్రారంభించాలనీ ఉద్దేశింపబడిందన్నారు.

బంజరు భూముల కేటాయింపు

బంజరు భూముల పంపిణీ విషయములో 27-8-1961 వ తేదీన విధాన సభలో జరిగిన చర్చలో ప్రభుత్వ బంజరు భూముల కేటాయింపులో హరిజనులకు ప్రాధాన్యం ఇవ్వబడడంలేదని కొందరు ఫిర్యాదు చేశారు ప్రభుత్వం ఈ విజ్ఞప్తులను పరిశీలించి ప్రభుత్వాధీనంలోవున్న బంజరు భూముల కేటాయింపులో హరిజనులకు, గిరిజనులకు, హరిజనక్రైస్తవులకు. ఇతర వెనుకబడిన తరగతుల వారికి ప్రాధాన్యమునుపైక్రిమములో ఈయవలసిందిగా ఉత్తర్వులను జారీ చేసింది. కేటాయింపు పని తొందరగా జరిపించే ఉద్దేశంతో 1960 మే నెలలో ప్రభుత్వము ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించి అప్పటినుండి సుమారు ఆరు లక్షల ఎకరాల భూమిని భూమిలేని పేదలకు, తదితరులకు కేటాయించిందని గవర్నర్ తెలిపారు.

కొంతకాలము క్రిందట వివిధ రాష్ట్రాలలో జాగుచేసి చక్కగా సాగుచేయడానికి వీలుగావుండే బంజరు భూముల విస్తీర్ణాన్ని నిర్ణయించే నిమిత్తము భారత ప్రభుత్వం "బంజరు భూముల సర్వే. జాగుసేత సంఘం" పేరిట ఒక సంఘాన్ని నియమించింది. ఈ రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఆ సంఘంవారి నివేదిక పరిశీలింపబడింది. బంజరు భూములను జాగుచేయడానికి, భూమిలేని పేదవారి సహకార సంఘాల స్థాపనకు, షెడ్యూలు కులాలు మొదలైన వారికి కేటాయింపునకు ప్రత్యేకించ వచ్చు నే ఉద్దేశంతో రెండు వందల యాభై ఎకరాలకు మించిన పెద్ద భూఖండాల కేటాయింపును తక్షణం ఆపవలసిందని ఉత్తరువులు జారీచేయబడినాయి. అడవులకు కావలసిన భూములను ఆటవీ శాఖ వారికి లభ్యమయ్యేటట్లు చేయవలసిందని గ్రామాల విస్తరణ నిమిత్తం పచ్చికబయళ్లు, వంట చెరకు, అడవులకు కావలసిన భూములను, అరిశట్టి వుంచవలసిందని కూడ ఉత్తరువులు జారీచేయబడ్డాయి. వంట చెరకు, అడవులకుగాను ప్రత్యేకించిన భూములను ప్రైవేటు పార్టీలకు కౌలు కివ్వడము సాధ్యమా అనే విషయము ఆలోచింపబడుతున్నది. యునైటెడ్ కింగ్డంలోని "భూమి సెటిల్మెంటు సంఘపు క్షేత్రాల" పద్ధతిలో ప్రయోగాత్మకంగా కొన్ని వ్యవసాయ క్షేత్రాలను స్థాపించే విషయము కూడ మన ప్రభుత్వమువారి పరిశీలనలో వుంది.

సమాచార పౌరసంబంధాల శాఖ పునర్వ్యవస్థీకరణ ఆరంభించబడి, అమలు జరపబడుతున్నది. దీని ఫలితముగా యిదివరకే ఒక రాష్ట్ర సమాచార కేంద్రము వున్న హైదరాబాదులో తప్ప ప్రతి జిల్లాలోను ఒక కేంద్రము చొప్పున 19 సంపూర్ణ సమాచార కేంద్రాలు స్థాపించబడ్డాయి. తర్వాతమెట్టు ఈశాఖలోని సిబ్బంది వ్యవస్థను జిల్లాకు స్థాయికి తీసికొని రావడమే.

లా కమిషన్ స్థాపనను కూడా ఆయన ప్రస్తావించారు.

నిర్మాణంలోఉన్న వంతెనకూలినసంఘటన

న్యూఢిల్లీ, జులై 25

యు.పి లోని గోరఖ్‌పూర్ వద్ద తపతీనదిపై నిర్మింపబడుతున్న వంతెన ఒకటి జులై 14 న కూలి పోయింది. ఈ సంఘటనకు హేతువు తెలియదు గాని నష్టం మాత్రం 2 న్నర లక్షలు ఉంటుందని అంచనా వేయబడింది.

జాతీయ రహదారిపై నిర్మింపబడుతున్న ఈవంతెన 41.43లక్షలఖర్చుతో పూర్తిగా నిర్మాణమయితే 1848 అడుగుల పొడవు ఉంటుంది.

వరంగల్ వైద్యకళాశాల సీట్ల పంపకం అధికారం

రాష్ట్రప్రభుత్వాధీనం

హైద్రాబాదు, జులై 25

వరంగల్ వైద్యకళాశాలలో విద్యార్థులకై కేటాయించిన వందసీట్లను పంపిణీ చేయు అధికారము పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం కైవసం చేసుకొనుటకు ప్రభుత్వం నిర్ణయించినట్లు నిన్న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వెల్లడయినది. క్రిందటి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం సగము సీట్లపై అధికారాన్ని పాలకవర్గంనుంచి తీసుకోవటం జరిగింది ఇప్పటినిర్ణయం దృష్ట్యా పాలకవర్గానికి విద్యార్థులకు దీనిలో ప్రవేశం కల్పించే బాధ్యత యేమియూ లేకుండా పోయింది.

వరంగల్ వైద్య, విద్యా సలహా సంఘ ఆధ్వర్యాన వందసీట్లపరిమితితో యీకళాశాలనిర్వహించబడుచున్నది దీనిపాలకవర్గానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షులు, సంస్థ ప్రిన్సిపాల్ కార్యదర్శి

హైదరాబాదు జిల్లాలో పొదుపు ఉద్యమ ప్రగతి

సమితి సభ్యుల వితరణ

హైద్రాబాదు, జులై 25

హైద్రాబాదు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం హిమాయత్ సాగరులో ఈ నెల 21 వ తేదీన కలెక్టరు అధ్యక్షతన జరిగింది. జిల్లాలోని వివిధ ప్రభుత్వశాఖలు జాతీయ పొదుపు ఉద్యమ ప్రగతికి చేసిన కృషినీ, వాటి ఇతర కార్యకలాపాలను ఈ సమావేశములో సమీక్షించారు.

ఇబ్రహీంపట్నం, చేవెళ్ళ బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసర్లు, తమ సమితి సభ్యులు సమితి సమావేశాలకు హాజరైనందుకు లభించే సిటింగ్ ఫీజు మొత్తాలను జాతీయ పొదుపు పథకానికి పెట్టుబడి పెట్టడానికి, రొక్కంకు మారుగా బహుమతి పత్రాలు స్వీకరించడానికి నిశ్చయించుకున్నట్టు తెలియజేశారు. ఇబ్రహీంపట్నం సమితి సభ్యులు అన్ని సమావేశాలకు లభించే సిటింగ్ ఫీజును యీ పథకానికి వినియోగించదలచగా, చేవెళ్ళ సమితి సభ్యులు రెండు సమావేశాలకు ఒక పర్యాయం యీ విధముగా పొదుపు చెయ్యడానికి తీర్మానించుకున్నారు.

విశాఖపాడు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ముద్దా వీరమల్లప్ప ఒక రూపాయి విలువగల జాతీయ పొదుపు టిక్కెట్లు కొనడానికి రూ. 600 లు ఇచ్చారు. ఈ టిక్కెట్లను ప్రజలకు అమ్మి ఆడబ్బుతో మళ్ళీ టిక్కెట్లు కొంటారు. జాతీయ పొదుపు ఉద్యమ ప్రగతికి ప్రతి ఒక్క రూ యథాశక్తి తోడ్పడాలని కలెక్టరు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి జిల్లా శాఖాధికారులందరూ హాజరయ్యారు.

యు. పి మంత్రివర్గ విస్తరణ

ప్రస్తుతంమంత్రివర్గంలోనివారి సంఖ్య 30

లక్నో, జులై 25

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం నిన్న విస్తరింపబడి మొత్తంమంత్రుల సంఖ్య 30 కి పెంచబడింది.

వివరాలు ఇవి: ఇప్పుడు యు. పి. మంత్రివర్గంలో కేబినెట్ రాంక్ మంత్రులు 7 గురు, 7 గురుస్టేట్ మంత్రులు కేబినెట్ రాంక్ లేని 4 గురు స్టేట్ మంత్రులు, 9 డిప్యూటీ మంత్రులు, ముగ్గురు పార్లమెంటరీ కార్యదర్శులు.

యు. పి. మంత్రివర్గ విస్తరణకు పూనుకొనే ముందు ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త మాజీ మంత్రివర్గ అనుయాయులవర్గ నాయకుడు శ్రీకమలాపతి త్రిపాఠీని కలిసి మంత్రివర్గములో చేరాల్సిందిగా కోరగా ఆయన తాత్కాలికముగా నైనప్పటికిని, తనను ప్రపంచ పౌరునిగా భావించుకొనుచుండును. ఇటువంటి ఉత్తమ ప్రదర్శనశాలను ఒకే యొక కుటుంబము సేకరించుట మరొక అద్భుతమైన విషయము. సాలార్జంగ్ కుటుంబము యీ వస్తు ప్రదర్శనశాలను భారత ప్రభుత్వ స్వాధీనము గావించినది. ఇందుకు ఆ కుటుంబమును అభినందించవలసి యుండును.

భారత ప్రభుత్వము యీ మ్యూజియంను జాతీయ వస్తు ప్రదర్శనశాలగా యేర్పాటు చేసినది. ఇది మిక్కిలి సమంజసమైన విషయము. మన దేశములో వస్తు ప్రదర్శనశాలలు తక్కువగా నున్నవని చెప్పవచ్చును. ముఖ్యమైన నగరాలలోనే, వస్తు ప్రదర్శనశాలలు లేకపోవుట ఒక పెద్ద లోటు. కలకత్తాలోని జాతీయ వస్తు ప్రదర్శనశాల, ఢిల్లీలో యీ మధ్యనే యేర్పాటు చేయబడిన వస్తు ప్రదర్శనశాల మరియు హైదరాబాదులోని సాలార్జంగు వస్తు ప్రదర్శనశాల మన దేశములోని మూడు జాతీయ వస్తు ప్రదర్శనశాలలు. ఇటువంటి వస్తు ప్రదర్శనశాలలు మరికొన్ని మన రాష్ట్రాల రాజధానులలో స్థాపితము కాగలవని ఆశించుచున్నాము.

కొన్ని నెలల క్రిందట సాలార్జంగు వస్తు ప్రదర్శనశాలకు సంబంధించిన శాసనము నొకదానిని పార్లమెంటు ఆమోదించినది. ఈ శాసనము ప్రకారము యీ వస్తు ప్రదర్శనశాల జాతీయ సంస్థగా ప్రకటితమై, స్వయం పరిపాలన సంస్థగా నిర్ణయించబడినది. ఈ శాసనములో నియమించబడిన ప్రకారము దీని నిర్వహణకు ఒక ప్రత్యేకమైన బోర్డు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారి అధ్యక్షతన యేర్పాటు చేయబడినది. ఈ బోర్డుకు గడచిన వారము ప్రారంభోత్సవము జరిగినది. ఈ ప్రారంభోత్సవ సందర్భమున కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గార్లు యీ మ్యూజియం ప్రత్యేకతను వివరించి యున్నారు.

ప్రస్తుతము యీమ్యూజియం సాలార్జంగ్ భవనములోనే యేర్పాటు చేయబడి యున్నది. ఈ పురాతన భవనము వస్తు ప్రదర్శనశాలకు తగినదిగా నుండలేదు. అందుచేత ఆధునిక పద్ధతుల ప్రకారము మరొక అర్హమైన భవనము యిందుకొరకు నిర్మించుట మిక్కిలి యవసరము. ఈ భవన నిర్మాణానికి మూసీనది యొడ్డుమీద పది యెకరాల స్థలము సేకరించుట జరిగినదని తెలియుచున్నది. సాలార్జంగ్ కుటుంబము ఐదు లక్షల రూపాయలను మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ఐదు లక్షల రూపాయలను భవన నిర్మాణానికి మంజూరు చేయుట ప్రశంసనీయమైన విషయము. నవంబరు నెలలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ గారి కరకమలముల చేత భవన నిర్మాణమునకు శంకుస్థాపన జరుగగలదని తెలిసికొనుటకు మిక్కిలి సంతోషించుచున్నాము. 1963 వ సంవత్సరము జూన్ లో గా నూతన భవన నిర్మాణము కాగలదని తెలియుచున్నది. ఈ విధముగా ఉత్తమమైన యీ వస్తు ప్రదర్శనశాలకు యోగ్యమైన భవనము లభింపనుండుట ముదావహము.

ఈ బోర్డు ప్రారంభోత్సవ సందర్భమున ప్రసంగించిన బోర్డు అధ్యక్షులైన ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ గారు యీ వస్తు ప్రదర్శనశాలలో శిక్షణ తరగతులను గూడ నిర్వహించుట జరుగగలదని తెలిపినారు. ఈ ఉద్దేశము మిక్కిలి సమంజసమైనది. మొత్తము ఆగ్నేయాసియాలోనే వస్తు ప్రదర్శన విజ్ఞానమును బోధించు శిక్షణ తరగతులను మొదటి సారిగా నిర్వహించు గౌరవము సాలార్జంగ్ మ్యూజియం నకు లభించుట గూడ గమనించదగిన విశేషము. ఈ విధముగా యీ వస్తు ప్రదర్శనశాల ఆసియా ఖండములో ఉత్తమమైన సంస్థగా అభివృద్ధి చెందగలదని ఆశించుచున్నాము.

గిరిజానగర్‌లో లంబాడీల కాలనీ

జిల్లాకలెక్టర్‌చే ప్రారంభోత్సవం

నల్లగొండ, జులై 25

సాంఘికసంక్షేమశాఖఇచ్చిన ఆర్థిక సహాయంతో దేవరకొండ తాలూకా గిరిజానగర్‌లో నిర్మించబడిన లంబాడీ కాలనీకి నల్లగొండ జిల్లాకలెక్టర్ శ్రీ అల్లియార్ ఖాన్ ఈనెల 20న ప్రారంభోత్సవము చేశారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి.ఎస్. రెడ్డి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు.

చిన మాధారంలో మాధ్యమిక పాఠశాల

చిన మాధారంలో నెలకొల్పబడిన మాధ్యమిక పాఠశాలకు ఈనెల 20న నల్లగొండజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి.ఎస్. రెడ్డి ప్రారంభోత్సవము చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక విద్యాసంఘ అధ్యక్షులు శ్రీ జి.వి. రాఘవరావు అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులుచేసిన ప్రసంగములో 21 మాధ్యమిక పాఠశాలలు, 14 ఉన్నత పాఠశాలలు 1961-62 లో ఈజిల్లాలో తెరవబడుతాయని ప్రకటించారు.

'కవితా తత్వాన్ని సంగీతం నుండి వేరు చేయలేము'

శ్రీమతి నాయని కృష్ణకుమారి ప్రసంగం

హైదరాబాదు, జులై 25

"మనము నూట్లాడే పదాల్లోనూ వాటి పొందికలోనే ఒక రీతి, లయ ఉన్నాయి. శబ్దగతమైన యీ సంగీత గుణము సహజమైంది. శబ్దాశయముగా ఉండే భావ ప్రకటన ప్రక్రియకు సంబంధించిన కవితా తత్వాన్ని యీ సంగీత తత్వము నుండి వేరు చేయడము అసాధ్యము" అని శ్రీమతి నాయని కృష్ణకుమారి నిన్న నాయంత్రము తెలుగు గేయ సాహిత్యాన్ని గురించి ప్రసంగిస్తూ అన్నారు.

కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయములో నిన్న స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి మందులు నరసింగరావు అధ్యక్షతన తెలుగు గేయ వాఙ్మయ గోష్ఠి జరిగింది గోష్ఠిని ప్రారంభిస్తూ శ్రీమతి కృష్ణకుమారి "గా" అనే ధాతువు నుండి ఉత్పన్నమైన గేయ, గీత పద్ధతులలోని వైవిధ్యాన్ని పరామర్శించారు తిక్కన, చతుశ్శ్రీ, ఖండ, మిశ్రగతుల్లోనే గేయ వాఙ్మయమంతా చాల వరకు నిబంధితమైందని ఆమె సోదాహరణముగా చూపారు. నన్నయ వ్రాసిన తరువోజకూ, శ్రీ నారాయణరెడ్డి వ్రాసిన యీ నాటి గేయ ఫణితికి ఆమె సారూప్యం చూపించారు. ఛందోబంధాన్ని తొలగించుకుంటున్నామంటున్న కవుల రచనల్లో కూడా లయ ప్రాధాన్యక్రమము ఉంటున్నదంటూ ఆమె పతాఖి, శిశ్రిరచనల్ని ఉదాహరించారు. ఈ నాడు ముక్తచ్ఛందంలో వ్రాయబడుతూ వచనగేయాలుగా ప్రస్తావితమౌతున్న వాటిలో కూడా అనుప్రాస, అంత్యప్రాసాదికాలు సహజలయ ధ్వనికి తావాలు కాక తప్పడము లేదని ప్రతిపాదిస్తూ ఆమె కవిత్వాన్నీ సంగీతాన్నీ విడదీయడము అసాధ్యమన్నారు.

తరువాత శ్రీయుతులు బాలాంత్రపు రజనీకాంతరావు, జూలూరి హనుమంతరావు, ముకురాల రామారెడ్డి తమ గేయ రచనల్ని పాడి వినిపించారు.

నిలయ కార్యదర్శి ధన్యవాదాలతో గోష్ఠి ముగిసింది. (మా. వి)

---

2 వేల మంది పంజాబ్ సోషలిస్టులు కాంగ్రెసులో చేరిక

పాటియాలా, జులై 25

పంజాబ్ సోషలిస్

క్షామపీడిత ప్రాంతాలను సస్యశ్యామలంచేసే

శ్రీశైలం - పోచంపాడు ప్రాజెక్టులు: ఆంధ్ర ప్రజల కర్తవ్యము

కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగాన్ని గురించి 1951 లో వివిధ రాష్ట్రాలమధ్యజరిగిన ఒడంబడికను, ఆ ఒప్పందం యొక్క కాలము ముగియకముందే, తిరుగదోడాలని మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు మొండిగా పట్టుబట్టినవి. ఇందువల్లకలిగే ప్రమాదాన్ని గుర్తించి, ఆ నదులపై ఆంధ్ర ప్రజల న్యాయమైన హక్కులను నిలబెట్టుకోడానికి, ఆంధ్రదేశమంతటా ఆందోళన ప్రారంభమైంది.

ఒకతూరి జరిగిన ఒడంబడికను గౌరవించకపోతే వివిధ రాష్ట్రాల మధ్య ముందు ముందు జరిగే ఒప్పందాలకుకూడా విలువవుండదని; ఆఒడంబడిక జరిగేనాటికి ఆంధ్రరాష్ట్రి మేర్పడలేదు కాబట్టి ఆ ఒడంబడిక ఆంధ్రులకు ఎక్కువ సౌకర్యాలు చేకూర్చిందనే వాదన సరికాదని ఆంధ్రప్రభుత్వం వాదిస్తున్నది.

ఆ ఒడంబడిక సరియైన ఆంచనాల ప్రకారం ఆధారపడి చేసుకున్నది కాదని, తమకు నదీపరీవాహక ప్రదేశం (క్యాచ్‌మెంటు ఏరియా) ఆంధ్ర ప్రదేశ్‌కంటే అధికంగా వున్నదని, రాష్ట్రాల పునర్విభజనానంతరం అదనపు భూభాగం తమ ప్రాంతాలకు వచ్చినదని, అందువల్ల ఆ ఒడంబడికను పునః పరిశీలించాల్సిన అవసరం ఏర్పడిందని మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాల వాదన.

పారుగు రాష్ట్రాల్లో నదీ పరివాహక ప్రదేశం (క్యాచ్‌మెంట్ ఏరియా) ఎక్కువగా వుండినప్పటికి, సాగుకు అనుకూలమైన భూమి (కమాండబుల్ ఏరియా) ఆంధ్రప్రదేశ్‌లో అధికం. (132 లక్షల ఎకరాలు) మహారాష్ట్ర నదీ పరీవాహక ప్రదేశాలు కొండలెక్కువ. సాగుకు అనువైన ప్రదేశం 30 లక్షల ఎకరాలకుమించదు. మైసూరు న్యాయంగా కృష్ణానది పరీవాహక ప్రదేశమేకాదు! అయినా తనకు కరువు ప్రాంతాలెక్కువగా యున్నయని రాష్ట్రాల విభజనానంతరము మరికొంత భూభాగం తనకు అదనంగావచ్చి చేరిందని అందువల్ల తనకు కృష్ణ నీటిలో ఎక్కువ వాటా రావాలని కోరుచున్నది. ఆంధ్రరాష్ట్రి నిర్మాణ సందర్భంలో ఇవన్ని చర్చించబడి, బళ్ళారి జిల్లాలోని అధికభాగం, కృష్ణానదియొక్క ఉపనదియైన తుంగభద్రపై కట్టబడిన తుంగభద్ర ప్రాజెక్టుడాం, ఆ ప్రాజెక్టుక్రింద అదనపు పారుదల సౌకర్యాలు మైసూరుకు వదలివేయబడినవి. ఇంతటితో తృప్తిపడకుండ కృష్ణానది నీటిలో అదనపు వాటా రావా నికోరడం విచిత్రంగా వున్నది.

అంతర్జాతీయ నదీజలాల పంపిణీ సూత్రాల ప్రకారం, నదీ పరీవాహక ప్రదేశం కంటే (క్యాచ్‌మెంట్ ఏరియా) పారుదల సౌకర్యంవున్న భూమికే (కమాండబుల్ ఏరియా) ఎక్కువ ప్రాధాన్యం యివ్వడం జరిగింది. దక్షిణభారత దేశంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ భూమిని సాగుక్రిందికి తెచ్చే అత్యుత్తమమైన ప్రాజెక్టులు నిర్మించడానికి చాలా హెచ్చు అవకాశాలున్న ప్రాంతం ఆంధ్రప్రదేశ్. సాగుకు అత్యంతానుకూలమైన నదీ తీరస్థ సుఖల ప్రదేశం చాలా హెచ్చుగానుంది. "ది రివర్ స్టేట్ ఆఫ్ ఇండియా" (భారతదేశ నదీమయ ప్రాంతం) అని ప్రఖ్యాతిగాంచిన ఆంధ్రప్రదేశ్, భారతదేశంలో ఆహార స్వయంపోషకత్వాన్ని తక్కువ కాలములో తక్కువ ఖర్చుతో సాధించడానికి పుణాదిగ నున్నది. ఇన్ని విధాలుగా న్యాయం మనవైపు వున్నప్పటికీ, పొరుగు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వములోవున్న పలుకుబడివల్ల, కేంద్రము ఆంధ్రప్రభుత్వంతో చర్చించకుండా నీ, యీ వాద పరిష్కారానికి గుల్జారీ కమీషన్ను నియమించింది! ఇంతేకాదు; కృష్ణా, గోదావరీ నదులపై నిర్మించబడుతున్న శ్రీశైలం-పోచంపాడు ప్రాజెక్టులను ఆపివేయాలని ఆదేశించిందిగూడ!

ఈ సందర్భంలో యావదాంధ్ర ప్రజలను కూడదీసి, ఆంధ్ర ప్రదేశ్‌కు న్యాయంగా రావలసిన నీటిని రాబట్టుకోడానికి, 1951 ఒడంబడిక ఖచ్చితంగా అమలు జరిపించాలని, శ్రీశైలం-పోచంపాడు ప్రాజెక్టులను నిర్మించడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ, కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తేవడము ఆంధ్రప్రభుత్వ విద్యుక్త ధర్మం. ఆంధ్రప్రదేశ్ శాసనసభ, ఆంధ్రప్రభుత్వ వాదనను బలపరుస్తూ ఏకగ్రీవముగా తీర్మానించింది. యావదాంధ్ర ప్రజలు ముక్తకంఠంతో 1950 ఒడంబడిక అనుబు జరిగితీరాలని కోరుతున్నారు. న్యాయసమ్మతమైన ఆంధ్ర ప్రజల జాతీయ వాంఛను కేంద్ర ప్రభుత్వం యిప్పటికి మన్నించకపోవడం శోచనీయం.

రచన:
జి. వెంకటరెడ్డి
పి. రామిరెడ్డి

ఆంధ్రప్రభుత్వం అభ్యర్థన

కేంద్రప్రభుత్వం తమ వత్తిడికి లొంగి, గుల్జారీ కమీషన్ను నియమించడంతో, అది అవకాశం తీసుకొని, పొరుగు రాష్ట్రాలు నదీజలాలపై తమకున్న ఆశలను తాము నిర్మిస్తున్న ప్రాజెక్టుల పరిమాణాన్ని పెంచుకుంటూ వస్తున్నవి. ఈ మధ్యనే ఆ రాష్ట్రి ప్రభుత్వాలు రెండు, నదీ జలాల్లో 80 శాతి వాటా తమకు రావలెనని గొంతెమ్మ కోర్కెలు కోరడం ప్రారంభించినవి. మహారాష్ట్రి ప్రభుత్వం ఆ రాష్ట్రములో కేవలము విద్యుచ్ఛక్తి కోసం 5 లక్షల ఎకరాల సాగుకు పనికివచ్చే నీటిని నిల్వ జేసి, ఆ నీటిని అరేబియా సముద్రంలోకి వ్యర్థంగా వదలుతున్న కొయనా ప్రాజెక్టుకు రెట్టింపు నీరు కావలెనని డిమాండు చేస్తూవున్నది.

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలను ప్రాణప్రదమైన నాగార్జున సాగర్, శ్రీశైలం, తుంగభద్ర ఎగువ కాలువ, పోచంపాడు ప్రాజెక్టులకు మొత్తంగా ప్రమాదం తెచ్చే పొరుగు రాష్ట్రాల వాదనలను, నిక్షేపంగా ఎదుర్కొని పోరాడకుండా, ఆంధ్రప్రభుత్వము మాటిమాటికి వెనుకడుగు వేస్తూవున్నది. ఈమధ్య శాసనసభ చేసిన తీర్మానానికి కట్టుబడకుండా, రాష్ట్రాల పునర్విభజన ద్వారా వచ్చిన మార్పువల్ల స్వల్ప సర్దుబాట్లకు సిద్ధమని ప్రకటించింది. ఆ సర్దుబాట్లేవో ఆంధ్ర ప్రజలకు వివరించలేదు. పైగా ఆ స్వల్ప సర్దుబాట్లకింద ఒక వైపు పోచంపాడు ప్రాజెక్టు స్వరూపాన్నిమార్చి, మధ్యరకం ప్రాజెక్టుగా నిర్మించే ప్లానులు తయారు చేస్తూవుంది. ఇంకొక వైపు శ్రీశైలం ప్రాజెక్టు, కేవలం పవర్ ప్రాజెక్టు మాత్రమేనని, కేంద్రంముందు ప్రాధేయపడుతు నచ్చజెప్పడానికి ప్రయత్నిస్తూవుంది. ఇందువల్ల ఒక్క నాగార్జున సాగర్‌ను మాత్రమే సాధించగలుగుతే చాలునన్నే ధోరణి ఆంధ్రప్రభుత్వానికున్నట్లు ద్యోతకమౌతున్నది. తుంగభద్ర, నాగార్జున సాగర్, పోచంపాడు ప్రాజెక్టులను ఏలాటి మినహాయింపులు లేకుండా పూర్తిగాను, శ్రీశైలం ప్రాజెక్టు 3న్నర లక్షల ఇరిగేషన్‌తో సహా సకలార్థసాధక ప్రాజెక్టుగాను నిర్మించాలన్నది ఆంధ్రుల ఏకైక వాంఛ, ఇందుకు భిన్నంగా పోవడంవల్ల ఆంధ్ర ప్రజల్లో ప్రాంతీయ విభేదాలు రేకెత్తే ప్రమాదమున్నది.

శ్రీశైలం-పోచంపాడు ప్రాజెక్టుల సత్వర నిర్మాణ ఆవశ్యకత

జాతీయ స్వాతంత్ర్యోద్యమ కాలమునుండికూడ ఆంధ్రదేశములో ప్రాజెక్టుల కోసం జరిగే ఆందోళన, ఆ పోరాటంలో విడదీయరాని భాగముగా వుంటున్నది. బ్రిటిష్ ప్రభుత్వకాలం నుండి రాయలసీమలో సిద్ధేశ్వరము ప్రాజెక్టు కోసం, తెలంగాణా, సర్కారు ప్రాంతాలలో రామపాదసాగర్ కోసం నిరంతరాయంగా ప్రజా వుద్యమం కొనసాగుతూనే వచ్చినది. మద్రాసు ప్రభుత్వం ఆంధ్రదేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు నిర్మించ తలపెట్టినప్పుడు ఆంధ్రప్రజలు తీవ్రాందోళన ద్వారా, ఆ ప్రాజెక్టునుఆపి నాగార్జున సాగర్ ను సాధించుకొన్నారు. ఆసందర్భములో కృష్ణానదీ జలాల వినియోగ విషయంలో ఖోస్లా కమిటీ కొన్ని సూచనలను చేసింది. నదీ జలాల పంపిణీలో 1951 ఒడంబడిక భగ్నమైతే ఏవిధంగా వివిధ రాష్ట్రాలమధ్య ఐక్యత దెబ్బతింటుందో, నదీ జలాల వినియోగములో ఆంధ్రదేశానికి మాగ్న కార్టాయనదగిన ఖోస్లా కమిటి సూచనలకు విరుద్ధంగా సిద్ధేశ్వరం ప్రాజెక్టుకు బదులుగా నిర్మించబడుతున్న శ్రీశైలం ప్రాజెక్టును కేవలం పవర్ ప్రాజెక్టుగా మాత్రమే నిర్మించడం; విశాలాంధ్ర ప్రయోజనాలకు అనుగుణంగా రామపాదసాగర్‌కు బదులుగా మలచుకొన్న పోచంపాడు ప్రాజెక్టును మరింత కుదించడం జరిగితే ఆంధ్రదేశంలోని వివిధ ప్రాంతాలమధ్య అంతకంటె ఎక్కువగా ఐక్యత దెబ్బతింటుందనే విషయం ఆంధ్రప్రభుత్వం గమనించకుండలేదు. కరువుకాటకాలకు నిలయమైన రాయలసీమ తక్షణ ప్రయోజనాలదృష్ట్యా కె. సి. కెనాలు 6000 క్యూసెక్కులకు రీమోడలుచేయడం, తుంగభద్ర దిగువ ఎగువ కాల్వల నిర్మాణం ముందుగా జరుగాలని, సిద్ధేశ్వరం రెండవ దశలో నిర్మించాలని-ఖోస్లా కమిటి స్పష్టీకరించింది. ఇందువల్ల మొదటి దశలో అంటే కె. సి. కెనాలు క్రింద 6 లక్షలు, తుంగభద్ర ప్రాజెక్టుక్రింద 6 లక్షలు మొత్తం 12 లక్షల ఎకరాలు కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలలో సాగులోకి వస్తుంది. కాని ఆచరణలో జరిగిందేమిటి?

కె. సి. కెనాలు 3వేల క్యూసెక్కులకు మాత్రమే కుదించబడింది; తుంగభద్ర ఎగువ కాలువ రెండవదశ అయోమయస్థితిలో పడింది సిద్ధేశ్వరానికి బదులుగా శ్రీశైలం ప్రాజెక్టు ప్రారంభించబడింది. శ్రీశైలం ప్రాజెక్టును కేవలము పవర్ ప్రాజెక్టనని ప్రకటించడంవల్ల ఖోస్లా కమిటీ మొదటి దశలో కల్పించ నుద్దేశించిన పారుదల లక్ష్యాలకంటెగూడ కాలుగు లక్షల ఎకరాల సాగు, రాయలసీమలో శాశ్వతంగా లేకుండా పోతుంది. గతంలో కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టుద్వారా తమ ప్రాంతానికి పారుదల సౌకర్యం లభించే అవకాశమున్నా, ఆంధ్ర జాతీయ ప్రయోజనాల దృష్ట్యా, తమ స్వంత ప్రయోజనాలను త్యాగం చేసి, నాగార్జున సాగర్ కోసం ఆందోళన చేసిన రాయలసీమ ప్రజల మనస్సులను-ప్రభుత్వము అనుసరిస్తున్న ఈ విధానము తీవ్రంగా గాయపరుస్తుంది. అనంతరామన్ కమిటి నివేదికలో, కరువు ప్రాంతాల హృదయ మనదగినచోట నున్నదని పేర్కొనబడి, ఇరిగేషన్ సౌకర్యాలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకంటె అధమస్థానం ఆక్రమించుకున్న కర్నూలు జిల్లాకు యిది తీరని ప్రమాదం. కృష్ణా, తుంగభద్ర నదులు రెండూ యీ జిల్లాలో ప్రవహిస్తూ పారుదల సౌకర్యాల అభివృద్ధికి అన్ని అవకాశాలుండిగూడ, యీవిధంగా జరగడం మిక్కిలి శోచనీయం.

శ్రీశైలం ప్రాజెక్టు విషయంలో యీ విధముగా వెనుకడుగుడు రాష్ట్రి ప్రభుత్వం ఎందుకు వేస్తున్నదో అర్థం కాదు; ఈ ప్రాజెక్టు క్రింద ఒక్క చుక్క నీరుకూడా వృథా కాదు. ఆంధ్రదేశపు నడిబొడ్డులోవుండి,పన్నెండు లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని వుత్పత్తి చేయగలిగి, కరువు ప్రాంతమైన రాయలసీమలో పన్నెండు లక్షల ఎకరాలకు యీ ప్రాజెక్టుద్వారా పారుదల సౌకర్యం లభిస్తుంది. భారతదేశంలో సగటు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఖర్చు కిలోవాటుకు రు. 1000 లు వుంటే, యీ ప్రాజెక్టుక్రింద అతి కచౌకగా అంటే కిలోవాటు 1కి. రు. 670 లు మాత్రమే అవుతుంది బహుళార్థసాధకమైన యీ ప్రాజెక్టును ఏలాటి కుదింపులు లేకుండా జాతీయ ప్రాజెక్టులుగా కేంద్రమే నిర్మించి యుండవలసినది. 1959వ సంవత్సరములో శ్రీశైలాన్ని సందర్శించిన సందర్భంలో ప్రెసిడెంటు రాజేంద్ర ప్రసాద్ "ఇది అత్యుత్తమ ప్రాజెక్టని, దీని సత్వర నిర్మాణానికి తనకున్న పలుకుబడిని వినియోగించి సహాయపడతాన"ని ప్రకటించారుకూడ. అదే విధంగా రామపాదసాగర్‌కు బదులుగా, గోదావరిపై నిర్మించబడుతూ, రు. 60 కోట్ల ఖర్చుతో, 1 లక్ష 25వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి, 162 లక్షల ఎకరాలకు పారుదల సౌకర్యము కల్పించే తెలంగాణాకు ప్రాణప్రదమైన పోచంపాడు ప్రాజెక్టును, మధ్యరకం ప్రాజెక్టుగా దాని స్వరూపాన్ని మార్చివేయడం మిక్కిలి బాధాకరము.

ఇక శ్రీశైలం ప్రాజెక్టుకూడ 3వ ప్రణాళిక పూర్తి అయ్యేలోగా నిర్మించబడుతుందనే ఆశకూడలేదు. ఈ ప్రాజెక్టుకు 49 కోట్లు ఖర్చుఅయితే రాష్ట్రి ముసాయిదా ప్రణాళికలో 90 కోట్ల దాకావున్న విద్యుచ్ఛక్తి పద్దుక్రింద దీనికి 27 కోట్లు కేటాయించారు. దానిని సవరించబడిన ప్రణాళికలో విద్యుచ్ఛక్తి పద్దును 60 కోట్ల రూపాలకు కుదించి అందులో యీ ప్రాజెక్టుకు యీ ప్రణాళికలో ఎనిమిది కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. పోచంపాడు ప్రాజెక్టుకు 4 కోట్లు మాత్రమే ప్రత్యేకించారు. నదీ జలాల వివాద సందర్భములోను ప్రాజెక్టుల కోసం జరిగిన జరుగుతున్న ఆందోళన నిర్మించబడుతున్న ప్రాజెక్టుల తీరు తెన్నులుచూస్తే "నోరుగల వాడిదే వూరు బలము గలవానిదే బ్రతుకు" అన్న సామెత గుర్తుకు వస్తున్నది.

ప్రభుత్వమనుసరించే యీ విధానం ద్వారా విశాలాంధ్ర సాధనానంతరం గూడ తమ ప్రాజెక్టులు దారుణంగా కుదింపబడి, నామమాత్రపు కేటాయింపులతో కళ్ళనీళ్ళ తుడుపుగా అమలు జరుగుచుండడంచూచిన తెలంగాణా ప్రజలకు ఖోస్లాకమిటి మొదటి దశలో కల్పించదలచిన లక్ష్యాల మేరకైనా తమ ప్రాంతంలో ఇరిగేషను సౌకర్యాలు పెంపొందలేదని, రాయలసీమ ప్రజలకు అసంతృప్తి అనుమానాలు పెచ్చు పెరుగుతాయి! రాష్ట్రిప్రభుత్వ మనుసరిస్తున్న విధానం ఆంధ్ర జాతీయ ప్రయోజనాలను సాధించడమటుండనిచ్చి కనీసము ఆంధ్ర జాతీయ ఐక్యతనుగూడా సాధించలేదు. నాగార్జున సాగర్ సాధించడం కోసరం యీవిధముగా చేయడమంటే రాయలసీమ-తెలంగాణా ప్రాంతాలను శాశ్వతకరువు కాటకాలను బలిచేయడమే! కాబట్టే ఆంధ్రప్రభుత్వం ప్రాజెక్టుల విషయంలో అనుసరిస్తున్న తన విధానాలను పునః పరిశీలించుకోవడం [illegible] ప్రాజెక్టులు ప్రాశస్త్యాన్ని కేంద్రానికి నచ్చజెప్పి ఆ ప్రాజెక్టులను ఏరూపములోను కుదించకుండాను సాధ్యమైనంత సత్వరంగా నిర్మించడానికి కృష్ణా గోదావరీ నదీ జలాలపై ఆంధ్రప్రదేశ్‌కు సాధ్యమైనంత గరిష్ఠ వాటాను సాధించటానికి పూనుకోవాలి. ఆంధ్ర జాతీయ ఐక్యతను సాధించడానికి, అవసరమైతే నాగార్జునసాగర్ క్రింద అంత పారుదల సౌకర్యాలను వాయిదావేసియైనా శ్రీశైలం ప్రాజెక్టును ఇరిగేషన్ సౌకర్యాలతో సహా మూడవ ప్రణాళికలోగానే ఖచ్చితంగా పూర్తిచేస్తానని ప్రకటించాలి. అప్పుడు మాత్రమే ఖోస్లా కమిటీ సూచనలు అమలు జరిగినట్లు లెక్క. గోదావరిపై నిర్మించబడుతున్న పోచంపాడు ప్రాజెక్టును, మేజరు ప్రాజెక్టుగానే నిర్మించాలి. నదీ జలాల వివాదం పరిష్కరించబడిన తర్వాత, మిగిలే నీటితోగాని, సర్దుబాట్లకోసం గోదావరి నీటిని కృష్ణానదికి మళ్ళించే ఖర్చును కేంద్రమే భరించి, రాష్ట్రాలకు నీటిని సప్లయి చేసే సందర్భంలోగాని, నాగార్జున సాగరు క్రింద తగ్గిన ఇరిగేషను సౌకర్యాలను అభివృద్ధి చెయ్యవచ్చు. పారుదల సౌకర్యం అభివృద్ధి అయిన సర్కారు జిల్లాలలో కొంతకాలము అదనపు ఇరిగేషను పథకాలను ఆపియైనా రాయలసీమ, తెలంగాణా లాంటి వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్య మివ్వవలెనన్న అనంతరామన్ కమిటీ సూచనను యీ సందర్భములో గుర్తించడం అవసరం.

అట్లుగాక తాత్కాలికోపశమనార కోసం, ఆంధ్రప్రదేశ్‌లోని అత్యధిక ప్రజలకు సంబంధించిన, శాశ్వత ప్రయోజనాలను విస్మరించి, ప్రాప్త కాలజ్ఞతకు లొంగే ఆంధ్రప్రభుత్వ ప్రస్తుత విధానం, కడకు నాగార్జున సాగర్ క్రింద పారుదలను కుదించడముతోపాటు, తుంగభద్ర యెగువ కాల్వను రెండవ దశ రద్దు చేసేవరకు రాదనే గ్యారంటీ ఏమీ లేదు.

ఈ వాదన అవాస్తవికమని, ప్రస్తుత పరిస్థితుల్లో నిర్మాణములో వున్న ప్రాజెక్టు కాబట్టి, నాగార్జున సాగర్ నిర్మించుకోవచ్చునని, అట్లే శ్రీశైలం ప్రాజెక్టు కేవలం పవర్ ప్రాజెక్టని చెప్పడంవల్లను పోచంపాడును మధ్యరకం ప్రాజెక్టుగా నిర్మించడంవల్లను, యీ ప్రాజెక్టుల నిర్మించడానికి కేంద్రం అనుమతి సంపాదించవచ్చునని, నిజంగా నదీ జలాల పంపిణీని గురించి ఆలోచించి తర్వాత శ్రీశైలం-పోచంపాడు ప్రాజెక్టులను అభివృద్ధి చేయవచ్చునని ఆంధ్రదేశ కనీస తక్షణ ప్రయోజనాలను యీ విధానంద్వారా సాధించవచ్చునని రాష్ట్రి ప్రభుత్వం వాదించవచ్చు.

ఒకవేళ యీ వాదన సరియైనదనుకొన్నా మధ్యరకం ప్రాజెక్టుగానిర్మించబడిన పోచంపాడును పనులగొట్టి మేజరు ప్రాజెక్టుగా మారుస్తారని; శ్రీశైలం క్రింద పారుదల సౌకర్యం లభిస్తుందని నమ్మడానికి ఏమాత్రం వీలులేదు. ఇందువల్ల ఆంధ్రదేశంలోని వివిధ ప్రాంతాలలో పారుదల సౌకర్యాల విషయంలో యింతకు పూర్వమున్న అగాధం యథాతథంగా వుంటుంది. దానితోపాటు ఆంధ్రదేశములో అనైక్యతకూడ నిలిచిపోతుంది. ఈ క్రింది వివరాలు ఆ అగాధాన్ని స్పష్టపరుస్తాయి:-

రాయలసీమ జనాభా 69 లక్షలు తెలంగాణా జనాభా 127 లక్షలు, సర్కారు కోస్తా ప్రాంతాల జనాభా 163 లక్షలు. రాయలసీమలో సాగు భూమి విస్తీర్ణం 75 లక్షల ఎకరాలు. తెలంగాణాలో 1 కోటి 15 లక్షల ఎకరాలు. కోస్తా సర్కారు జిల్లాల్లో 89 లక్షలు. పారుదల సౌకర్యాలున్న భూమి రాయలసీమలో 9 లక్షల 10 వేలు, తెలంగాణాలో 17 లక్షల 24 వేలు, కోస్తా సర్కారు జిల్లాలలో దాదాపు 42 లక్షల ఎకరాలున్నది. అనగా రాయలసీమ - తెలంగాణా జిల్లాలలోవున్న సాగుభూమిలో నీరు పారుదల క్రిందవున్న నికర భూమి 13.5 శతి వుండగా (రాయలసీమ 12 శతి తెలంగాణా 15 శతి) సర్కారు కోస్తా ప్రాంతాలలో ఇది 40 శతి వున్నది. దాదాపు 2 కోట్ల జనాభా 190 లక్షల ఎకరాల సాగు భూమివున్న రాయలసీమ-తెలంగాణా జిల్లాలలో 25 ఎకరాల పారుదల వుంటే, 163 లక్షల జనాభావుండి, 89 లక్షల సాగు భూమి మాత్రమే కలిగిన సర్కారు కోస్తా ప్రాంతాలలో 42 లక్షల ఎకరాల పారుదల వున్నది. అంటే సర్కారు ప్రాంతములో 3రెట్లు (శాతం) పారుదల విస్తీర్ణము అధికం. జాతీయ ప్రాజెక్టులన్నీ మాత్రమే నిర్మించుకుంటే చాలునని, శ్రీశైలం- పోచంపాడు ప్రాజెక్టుల క్రింద పారుదల సౌకర్యాలను తగ్గించివేసే యీ విధానంద్వారా పెనపేర్కొన్న అగాధం పెరుగుతుందే గాని తగ్గదు.

భారతదేశమే వ్యావసాయిక దేశం. అందులో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకంగా వ్యావసాయిక ప్రాంతము, ప్రధాన పరిశ్రమయైన వ్యవసాయము అభివృద్ధి కాదే, పారిశ్రామికాభివృద్ధి దుస్సాధ్యమన్నది నిర్వివాదాంశము. ఆంధ్రదేశంలో అధిక భాగం-26కోట్ల జనాభా, మూడిట రెండు వంతుల విస్తీర్ణంగల సాగు భూమి వున్న రాయలసీమ- తెలంగాణా ప్రాంతాలు, కూటి కరువు, నీటి కరువులతో అలమటిస్తున్న పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కష్టసాధ్యమన్న విషయం ప్రభుత్వం, ప్రధానముగా సర్కారు జిల్లాల ప్రజలు గుర్తించాలి. ఈ క్రింది వివరాలు పరిశీలిస్తే రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలు వ్యావసాయికంగా ఎంత ఆధ్వాన్న పరిస్థితిలో వున్నాయో అర్థమౌతుంది- సర్కారు కోస్తా ప్రాంతాలలో ఆహార ధాన్యములు, (తృణ ధాన్యాలు, పప్పు ధాన్యములు, కలిసి) 80 లక్షల ఎకరాలలో 30 లక్షల 26 వేల టన్నులు వుత్పత్తి అయితే, రాయలసీమ (50 లక్షల ఎకరాలలో 11 లక్షల 67 వేల టన్నులు), తెలంగాణా (89 లక్షల ఎకరాలలో 16 లక్షల 60 వేల టన్నులు) ప్రాంతాలలో 140 లక్షల ఎకరాలలో 28 లక్షల 26 వేల టన్నులు మాత్రమే పండించబడుచున్నవి!

అదేవిధంగా సర్కారు కోస్తా ప్రాంతాలలో 781 వేల ఎకరాలలో 311 వేల టన్నుల నూనె విత్తులు పండించబడుతూవుంటే, రాయలసీమ (1770 వేల ఎకరాలలో 5 వందల 66 వేలు), తెలంగాణా (22 లక్షల ఎకరాలలో 280 వేల టన్నులు) ప్రాంతాలలో దాదాపు 40 లక్షల ఎకరాలలో 846 వేల టన్నులు మాత్రమే పండించబడుతున్నవి! అంటే, యీ ప్రాంతాలలో ఎకర 1కి 1/5 టన్నులు వుత్పత్తి అవుతూవుంటే, సర్కారు- కోస్తా ప్రాంతాలలో ఎకరాకు 2/5 టన్నులు వుత్పత్తి అవుతూవున్నది. (ఈ వివరాలకు ఆధారము స్టాటిస్టికల్ అబ్‌స్టార్టు- ఆంధ్రప్రదేశ్ 1958) దీన్నిబట్టి తేలేది ఏమంటే- రాయలసీమా, తెలంగాణా ప్రాంతాలలో పండే ప్రధాన ఆహార వ్యాపార పంటలు, రెండేకరాలలో పండించే పంట, సర్కారు ప్రాంతాలలో ఒక ఎకరంలో మాత్రమే పండించబడుచున్నది, ఇందుకు ప్రధాన కారణం అక్కడ పుష్కలముగా నీటి పారుదల సౌకర్యాలు వుండడం, ఇక్కడ (ప్రాజెక్టుల నిర్మాణానికి అవకాశాలుండిగూడా) ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించబడకపోవడమే నన్నది నిర్వివాదాంశము. దీన్నిబట్టి యీ ప్రాంతాలకు ప్రాణప్రదమైన శ్రీశైలం- పోచంపాడు ప్రాజెక్టులను యథాతథంగా సత్వరమే నిర్మించవలసిన ఆవశ్యకత సుస్పష్టం. కాబట్టి శ్రీశైలం ప్రాజెక్టుకయ్యే ఖర్చులో పూర్తి మొత్తాన్ని (రు. 49 కోట్లు), పోచంపాడు ప్రాజెక్టుకయ్యే ఖర్చులో కనీసం సగమైనా (రు. 30 కోట్లు) మొత్తం 79 కోట్ల రూపాయలు యీ రెండు ప్రాజెక్టులకు మూడవ ప్రణాళికలోనే కేటాయించడం అత్యవసరం.

చిత్ర సీమ

ఫిలింస్ డివిజన్ చిత్రాలు

ఫిలింస్ డివిజన్ స్థానిక కార్యాలయంవారు యీ నెల 23 వ తేదీన రాయల్ టాకీసులో కొన్ని డాక్యుమెంటరీ చిత్రాలు ప్రదర్శించారు. అందులో 59-60లో ఢిల్లీలోజరిగిన ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనానికి చెందిన రంగుల డాక్యుమెంటరీ చాల ఆకర్షకంగా ఉంది. ఆ ప్రదర్శనం జరుగుతున్నప్పుడుఢిల్లీఒకయాత్రాస్థలముగా ఉండేది. ప్రతివారు ఢిల్లీ పోవాలనుకొనేవారు. అలా జరగని వారికి యీ చిత్రం ఆ ప్రదర్శన లక్ష్యలక్షణాన్ని స్థూలముగా చూపించ గలదు. నర్సుల శిక్షణ, మశూచివ్యాధి నివారణలకు చెందిన రెండు వైద్య విజ్ఞాన ప్రతిపాదక చిత్రాల్ని కూడా చూపించారు. ఆకాశవాణి రజతోత్సవాలు యీ మధ్య జరిగినప్పుడు ఆ సందర్భంగా తీసిన డాక్యుమెంటరీ కూడా ఒకటి ప్రదర్శింప బడింది. రోజు ప్రారంభంకాగానే జరిగే మొట్ట మొదటి వార్తా ప్రసారం తెలుగులోనే. అయితేనేం, యీ డాక్యుమెంటరీ తెలుగు భాష ప్రమేయమే లేకుండా తయారైంది. క్రిందటేడు కాలోలు బి. బి. సి. ఎలా పని చేసేదీ ఒక ప్రత్యేక వర్ణచిత్రం మనదేశపు ప్రధాన నగరాల్లో ప్రత్యేకాహూతులకు బి. బి. సి. ప్రతినిధి ఒకరు వచ్చి చూపించారు. ఆ చిత్రం స్థాయిలో పోలిస్తే యీ ఆకాశవాణి డాక్యుమెంటరీ అసమగ్రమూ అసంతృప్తికరమూ అనిపించింది. "బహుజన హితాయ బహుజన సుఖాయ" అన్న లక్ష్యంతోనడిచే ఆకాశవాణిని గురించి 14 దేశీయ భాషల్లో మరో 10 విదేశీయ భాషల్లో ప్రసారాలు నిర్వహించే ఆకాశవాణిని గురించి సమగ్రమైన ఒకగంట పార్టు తయారుచేయవచ్చునేమో? ఈప్రదర్శనంలో కేరళ మైసూర్, పూనా వరదల విశేషాలు గల వార్తా చిత్రం కూడా చూపారు.

కాంగ్రెసు టికెట్లకై కర్నూలు జిల్లాలో

కర్నూలు, జూలై 25

కర్నూలుజిల్లాలో కాంగ్రెసు పార్టీ తరపున 1962లో జరిగేసాధారణఎన్నికల్లోశాసనసభలోకనుభలలోపోటీచేసేందుకు చాలా మంది సభ్యులు ప్రయత్నిస్తూన్నారు. జిల్లాలోని 16 శాసన సభ్యులకు దాదాపు 100 మంది కాంగ్రెసు టికెట్టుకు ప్రయత్నిస్తున్నారు. పార్లమెంటు సీటుకు ఎక్కువ మంది సభ్యులు పోటీపడడము లేదు. ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘ పరిశీలకులు ఆగస్టు 15 తదనంతరం జిల్లాలో పర్యటించ వచ్చునని జిల్లా కాంగ్రెసు సభ్యులు కొందరు తెల్పారు.

పార్లమెంటు స్థానం

కర్నూలు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఉస్మాన్ అలీఖాన్ (నెల్లూరు) 1962లో జరిగే సాధారణ ఎన్నికల్లో తిరిగి పోటీచేయడం లేదని అతి విశ్వసనీయంగా తెలిసిందని మా విలేఖరి తెల్పుతున్నారు.

అయితే మరల కర్నూలు పార్లమెంటుకు ప్రస్తుత రాజ్యసభ సభ్యులు శ్రీమతి యశోదరెడ్డి, శ్రీ యి. అయ్యపురెడ్డి (ఎం. ఎల్. ఎ.) కాంగ్రెసు పార్టీ సభ్యత్వానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

(మా. వి.)

బ్రిటన్‌లో ఫుట్‌బాల్ ఆటగాండ్రకు కొత్త సౌకర్యం

లండన్, జూలై 25

ఫుట్‌బాల్ ఆటగాండ్రకు ఇంతకంటే ఎక్కువ వేతనం ఇవ్వరాదనే నిబంధన బ్రిటన్‌లో ఇటీవల రద్దయినది. తత్ఫలితంగా షెఫీల్డ్ వెన్స్‌డేలో ఇంగ్లండ్ గోల్ కీపర్ రాన్ స్ప్రింగెట్ కొత్త కాంట్రాక్టు చేసుకున్నాడు. ఈ పథకం ప్రకారం ఆట చూచేందుకు ఎంత ఎక్కువ మందివస్తే అంత ఎక్కువ డబ్బు ఆటగానికి లభించుతుంది. మంచి ఆటగానికి వారానికి పౌ. 100 దాకా లభించవచ్చు. ఇటీవలి వరకూ ఇంత ఎక్కువ వేతనం ఇంగ్లండ్ ఇన్నైడ్ లెఫ్టు జానీ హేయిన్సుకు మాత్రమే లభించవచ్చు. ఇప్పటి ఏర్పాటు ప్రకారం స్ప్రింగెట్‌కైనా పౌ. 100దాకా లభించవచ్చు.

మద్రాసు పరిశ్రమల మంత్రి అమెరికా రాయబారికి ఈ ఎస్టేట్‌లో తయారు చేయబడిన గాజు నౌక ప్రతిమను బహూకరించారు.

ప్రపంచ వ్యాప్తంగా ప్రజారోగ్య రక్షణకు ప్రపంచ ఆరోగ్యసంస్థ మహత్తర కృషి

జెనీవా (స్విట్జర్లాండ్) లో లేక్ లెమన్ తీరాన ఉన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రధాన కార్యాలయం చార్టు రూములో వైద్య నిపుణుల బృందం ఒకటి నిత్యమూ ఉదయం 9 గంటలకు సమావేశ మవుతుంటుంది.

వివిధ రాజధానుల నుంచి ప్రధాన కార్యాలయానికి చేరిన నివేదికలను ఒక గంటకు పైగా ఈ బృందంవారు పరిశీలిస్తారు. తర్వాత వారు ఆ నివేదికల ననుసరించి ఒక బులెటిన్ తయారు చేస్తారు. ఈ బులెటిన్‌ని అతి శక్తివంతమైన రేడియో ట్రాన్స్‌మిటర్ల మీద ప్రపంచంలోని ప్రతి జాతీయ ప్రజారోగ్య కార్యాలయానికి ప్రసారం చేస్తారు.

అందరూ అత్యంతాసక్తితో ఎదురు చూచే ఈ వైద్య బులెటిన్‌లో వ్యాధుల నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా మానవజాతి సాగిస్తున్న పోరాటాన్ని గురించిన విశేషాలుంటవి. అంటు వ్యాధుల విస్తరణ విషయంలో ఆరోగ్యశాఖాధికారులకు ఈ బులెటిన్ అవసరమైన హెచ్చరికలు చేస్తుంది. స్పోటకం, ఎల్లో ఫీవరువంటి అనాదిగా వస్తున్న అంటువ్యాధులు కొత్త ప్రాంతాలకు సోకినప్పుడు ఆ వ్యాధులు విస్తరించకుండా తీసుకోవలసిన క్వారంటైన్ చర్యలు గురించి ఈ బులెటిన్ సూచన లిస్తుంది.

ఈ అంతర్జాతీయ హెచ్చరిక విధానపు ఉపయోగం ఇంతంత అనటానికి వీల్లేదు. జెట్ విమాన యానం, తదితర ఆధునిక ప్రయాణ సౌకర్యాలు కారణంగా ప్రపంచం కుంచించుకపోతున్నది కాబట్టి ఏ దేశమూ దాని ప్రజారోగ్య ప్రమాణాలు ఎంతఉన్నత స్థాయిలో ఉన్నప్పటికీ - ఇతర ప్రాంతాలలో ప్రబలిన వ్యాధులు తమ దాకా విస్తరించవని తృప్తిచెంది ఊరుకోటానికి వీల్లేదు.

ఈ విధంగా వ్యాధులు విస్తరించకుండా ప్రపంచంలో ఏదేశాని కాదే శాంతి రక్షణ దుర్గాలు నిర్మించుకోటానికి ప్రపంచం అంతటా కృషిచేసే ఈ సంస్థ పేరు-ప్రపంచ ఆరోగ్య సంస్థ-(డబ్ల్యు. హెచ్. ఒ) ఇది 1948 జూన్‌లో, ఐక్యరాజ్య సమితిలో స్వపరిపాలిత అనుబంధ సంస్థగా నిర్మాణ మయింది. ఇప్పుడు దీనిలో 100 దేశాలకు సభ్యత్వమున్నది. ఇంకా ఇతరత్రా పూర్తి సభ్యత్వం పొందని 20 చిన్న దేశాలు, కాలనీలు పెరిటరీలలో కూడా ఈ సంస్థ పని చేస్తున్నది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ అతిముఖ్య బాధ్యతలలో ఒకటి-ఒక దేశపు అంటు వ్యాధులు మరొక దేశానికి విస్తరించకుండా తగిన రక్షణలు కల్పించటం. అంతే కాకుండా ప్రపంచ ప్రజల ఆరోగ్య రక్షణకు అవసరమైన ఇతర ముఖ్య కార్యక్రమాలను కూడా ఈ సంస్థ నిర్వహిస్తుంది.

ఈ ముఖ్య కార్యాలలో ఒకటి మలేరియా నిర్మూలనకు ప్రపంచ ఆరోగ్య సంస్థ పూనుకొన్నప్పుడు ప్రపంచంలో ఏటా 30,00,00,000 మంది మలేరియాతో బాధపడుతుండేవారు. ఏటా 30,00,000 మందిని ఈ వ్యాధి పొట్టన పెట్టుకొంటూ ఉండేది. పన్నెండు సంవత్సరాల పాటు ఈ సంస్థతోడ్పాటుతో డిడిటి మందుచల్లే ఉద్యమం ప్రారంభించి ఈ మారణ వ్యాధితో సాగించిన పోరాట ఫలితంగా తొమ్మిది దేశాలలో వ్యాధినిర్మూలన జరిగింది. మరి 51 దేశాలలో వ్యాధి అదుపులోకివచ్చింది. ఇప్పుడు మలేరియా రోగుల సంఖ్య 15,00,00,000 (సగానికి) పడిపోయింది. మరణాల సంఖ్యకూడా సగానికి (15,00,000) పడిపోయింది.

ఇది ఆశాజనకరమైన పరిణామం. ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించటానికి ఇంకా ఎంతో కాలం పట్టకపోవచ్చును. 1955 లో జావాలో పని చేస్తున్న ఫీల్డు వర్కర్లనుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థకు ఆందోళన కరమైన రిపోర్టులు వచ్చినవి. మలేరియా దోమలు డిడిటి మందుకు ఎదురు తిరిగినవి. మందు చల్లిన గోడల మీద దోమలు సురక్షితంగా తిరుగాడుతున్నవి. కొన్ని దోమలు ఈ మందు ప్రభావం అసలులేనట్లే ఎగురుతున్నవి.

అమెరికా దక్షిణాది ప్రాంతం నుంచి అనేక చోట్లనుంచి ఇటువంటి వార్తలే అందినవి. ఈ రిపోర్టులలో పొరపాటే మీలేదు. కొన్ని రకాలదోమలు డిడిటి నిరోధక శక్తి సంతరించుకొంటున్నవి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణులు ఈ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. డైల్‌డ్రిన్ వంటి ఇతర క్రిమిఘ్నులను డిడిటితోకలిపి మరిపది సంవత్సరాల పాటు వాడటానికి అనుగుగా మందు తయారుచేశారు. 1965 నాటికల్లా ఈ యుద్ధం సమాప్తం కావాలి. అప్పటికి మలేరియా ప్రపంచంలో నిర్మూలన కాకపోతే-ఈవ్యాధిని అంత మొందించే మహావకాశాన్ని జారవిడుచుకొన్నట్లే.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఉన్నత పాలనా సంస్థ వరల్డు హెల్తు అసెంబ్లీ 1955 సంవత్సరపు వార్షిక సమావేశానికి నిపుణుల నివేదిక సమర్పించబడింది. వచ్చే కొలది సంవత్సరాలలో ప్రపంచంలో మలేరియా వ్యాధిని సమూలంగా నిర్మూలించటానికి వలసిన ద్రవ్యంకోసం ఒక ప్రత్యేక నిధి ఏర్పాటుకు ఈ సమావేశం అత్యధిక వోట్ల మెజారిటీతో తీర్మానించింది.

వచ్చే అయిదు సంవత్సరాలలో మలేరియా వ్యాధి నిర్మూలనా కార్యక్రమాన్ని పూర్తిచేయడానికి సుమారు 60,00,00,000 డాలర్లు (285 కోట్ల రూపాయలు) కావలసి ఉంటుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం. జి. కెండావ్ అంచనా వేశారు. ఇందులో 55 శాతం డబ్బు మలేరియా ఉన్న ప్రదేశాల ప్రజారోగ్య శాఖ బడ్జెటు ద్వారా సమకూరుతుంది. ఇంకా 35 శాతం డబ్బు అమెరికా ఇంటర్నేషనల్ కోఆపరేషన్ అడ్మినిస్ట్రేషన్, సమితి బాలల నిధి వంటి సంస్థల ద్వారా సమకూర్చబడుతుంది. పోతే 5,00,00,00 డాలర్లు ఇతర ప్రభుత్వాలు ప్రయివేటు వితరణ సంస్థలు, వ్యక్తుల స్వచ్ఛంద విరాళాలద్వారా సేకరించవలసి ఉంటుంది. ఇప్పటికి ఈ విధంగా 2,00,00,000 డాలర్లకు వాగ్దానాలు చేయబడినవి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇంకా ఈ క్రింది అంటు వ్యాధుల నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా పోరాటం సాగిస్తున్నది:

యాస్: ముఖం, శరీరం మచ్చులు పడే భయంకరమైన వ్యాధి. ఈ వ్యాధికి ఉష్ణ దేశాలలో ఏటా 5,00,00,000 మందికి పైగా ప్రజలు ముఖ్యంగా పిల్లలు గురౌతున్నారు.

కుష్ఠు: ఇది వేదకాలంనుంచి మానవుణ్ణి పీడిస్తున్న మహా వ్యాధి. ఇప్పటి ప్రపంచంలో ఏటా 80,00,000 మంది కుష్ఠు వాళ్ళవుతున్నారు. అయితే ఆధునిక పరిశోధనల ఫలితంగా దాదాపు అన్నిరకాల కుష్ఠువ్యాధులు అంతగా జాడ్యాలు కావని తేలింది. అందువల్ల ఇప్పుడు కుష్ఠురోగి సమాజం నుంచి పెలివేయబడి కుష్ఠు కాలనీలలో ఉండవలసిన అవసరం లేదు. వీధులవెంట అందరిచేత ఈసడించబడుతూ తిరగవలసిన పనిలేదు. సల్ఫోన్ ఔషధాలతో చాలవరకు ఈ వ్యాధిని నయం చేయవచ్చును.

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణులు ఈ శుభవార్తను ప్రపంచ నాలుగు చెరగులా విస్తరింపజేస్తున్నారు. కుష్ఠు రోగులకు ఎట్లా చికిత్స చేయాలో స్థానిక ఆరోగ్య శాఖాధికారులకు వీరు నేర్పుతున్నారు. ఈ చికిత్సద్వారా కుష్ఠు రోగులు హెచ్చుమంది,-ఒక్కొక్కరికి 2.80 డాలర్లు (18 రూపాయల 18 నయాపైసలు) ఖర్చుతో - మామూలు సామాజిక జీవితం సాగించవచ్చును.

క్షయ: ఇప్పటికీ ఇది ప్రపంచంలో అపారంగా ప్రబల్తిన్న మారణ వ్యాధుల్లో ఒకటిగా ఉన్నది. 58 దేశాలలో ఈ వ్యాధిని నిరోధానికి మూక ఉమ్మడిగా టీకాలు వేయటంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ తోడ్పడింది. తత్ఫలింగా 20 కోట్ల మంది ప్రజలు క్షయ వ్యాధినుంచి రక్షించబడ్డారు. ఆధునిక ఆస్పత్రి సౌకర్యాలు కొరతగా ఉన్న వర్ధమాన దేశాలలో క్షయ రోగులకు ఇండ్లదగ్గరనే ఆధునిక ఐసోనియాజైడ్ మందుతో చికిత్స చేసే పద్ధతులను గురించి స్థానిక ఆరోగ్య శాఖాధికారులకు ప్రపంచ ఆరోగ్య సంస్థ తోడ్పడుతున్నది.

ట్రకోమా: కీటకాలవల్ల జరిగే కంటి జబ్బు. ప్రపంచంలో చాలమంది ప్రజల అంధత్వానికి ఇదే ముఖ్య కారణం. ఈ కంటి వ్యాధి అన్ని దేశాలలో ఉన్నప్పటికీ పేదతనం, జన సమ్మర్దం గల దేశాలలో జాస్తి.

బిల్‌హార్ జియాసిస్: ఇది రక్తాన్ని పీడింపజేసే వ్యాధి. ఇది ఉష్ణ దేశాలలో చిన్న నత్తగుల్ల కలుగుతుంది. అనేక వర్ధమాన దేశాలలో ప్రజలు జీవన ప్రమాణాభి వృద్ధికి ఈ వ్యాధి అంతరాయం కలిగిస్తుంది.

క్వాషియోర్కార్: ఇది పోషకాహార లోపంవల్ల కలిగే వ్యాధి. ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో ఈ వ్యాధి [illegible] పిల్లలపై [illegible]. తల్లిపాలు చాలక తగిన ఆహారం లేని బలహీనమైన పిల్లలకు ఈ జబ్బు వస్తుంది. ఆఫ్రికాలో కొన్ని ప్రాంతాలలోనూ, మరికొన్ని ఇతర చోట్ల పిల్లల రోగాలకు పడాది నిండక ముందే పిల్లల మరణాలకు ఈ వ్యాధి ముఖ్య కారణం.

ప్రపంచ ఆరోగ్యసంస్థ సహాయంతో నిర్మూలనకు కృషి జరిగే వ్యాధుల పేర్లు ఈ విధంగా ఎంత సేపయినా చెప్పవచ్చును.

మైఫాయిడ్, పాలిమైలిటస్, రాబిస్, బ్రూసెలోసిస్, సిఫిలిస్, ఎల్లో ఫీవర్ వంటి అనేక అంటు వ్యాధుల పరిశోధనకు నిరోధానికి ఈ సంస్థ తోడ్పడు తున్నది.

ఈ సంస్థ సాధ్యమైనంత విస్తృత ప్రాతిపదిక మీద ఖర్చు పెడుతున్నదనటానికి ఫీల్డు పథకాలకు ఈ సంస్థ సమకూర్చే ద్రవ్య సహాయమే నిదర్శనం. ఒక్కొక్క పథకానికి అయ్యే మొత్తం ఖర్చులో అయిదింట నాలుగు వంతులు గాని, అంతకు పైగా నీ ఆయా దేశాలు ఖర్చుపెట్టటానికి సిద్ధమైనప్పుడే తతిమ్మా సొమ్ము ఈ సంస్థ ఆ దేశాలకు అందచేస్తున్నది. అంతేకాకుండా ఆయా దేశాలలో అవసరమైన సలహా సంప్రదింపులకు తప్ప ప్రపంచ ఆరోగ్యసంస్థ తన నిపుణులను పంపదు. తతిమ్మా సిబ్బందిని ఆయా దేశాల ప్రజారోగ్య శాఖలవారే సమకూర్చుకోవలసి ఉన్నది. ఈ సంస్థ నిపుణులు ఆయా దేశాలలో అధికారులుగా కాక సలహాదారులుగా వ్యవహరిస్తుండగా ఆయా పథకాల నిర్వహణ భారమంతా స్థానిక ప్రభుత్వాలదే అయి ఉంటుంది.

ప్రపంచ ఆరోగ్యసంస్థకు అమెరికా నుంచి నిరంతర సహాయం లభించే అవకాశమున్నది. పలువురు ప్రముఖ డాక్టర్లు పౌర నాయకులుగల ప్రపంచ ఆరోగ్య సంస్థ తాలూకు అమెరికా జాతీయ కమిటీ, ఈ ప్రపంచ సంస్థపట్ల ప్రజలలో సద్భావాన్ని కలిగించటానికి, బడుగు దేశాలకు మానవతా దృక్పథంతో సహాయపడే అత్యంత సమర్థ వంతమైన సంస్థగానూ అమెరికా ప్రజారోగ్యానికి భద్రత కలిగించే సంస్థగానూ ఈ ప్రపంచ సంస్థ విలువను అమెరికన్ల చేత గుర్తింప చేయటానికి తోడ్పడుతున్నది.

("టుడేస్ హెల్తు" పత్రిక సౌజన్యంతో)

—లూయీ కేనెల్స్

వాక్ చిత్రం:

ఆర్థిక వేత్త జాన్ కెనెత్ గాల్‌బ్రేత్

జాన్ కెనెత్ గాల్‌బ్రేత్ అంతర్జాతీయ ఆర్థికశాస్త్ర పండితుడు. 1949 నుంచి 1960 చివరిదాకా హార్వర్డు యూనివర్సిటీ ఆర్థిక శాస్త్రి చార్యుడుగా ఉన్నారు. ఆయన ఆర్థిక సిద్ధాంతాలు ఆదర్శవాదాలు కావు. అమెరికన్ క్యాపిటలిజం మీద అనేక పుస్తకాలు వ్రాశారు. ఇవి చదువరులలో ఆలోచనలు రేకెత్తించే రచనలు. అమెరికన్ జీవితంలో రాజకీయ ఆర్థిక వ్యవస్థల మధ్యగల అవినాభావ సంబంధం విషయంలో ఆయన ఆసక్తి ఈ రచనలలో వ్యక్తమవుతుంది. రెండవ ప్రపంచ యుద్ధకాలంలోనూ, ఆ తరువాత శ్రీ గాల్‌బ్రేత్ అనేక ముఖ్య ప్రభుత్వోద్యోగాలు నిర్వహించారు. చాలకాలముగా రాజకీయవ్యవహారాలలో చురుకుగా పాల్గొంటూ వచ్చారు. ఇటీవల ఇండియా పాకిస్తాన్, సింహళ ప్రభుత్వాలకు ఆర్థిక విషయాల సలహాదారుగా ఆయన వ్యవహరించారు.

రాయబారి గాల్‌బ్రేత్ వయసు 52 సంవత్సరాలు. కెనడాలో అంటారియోలో జన్మించారు. 1931 లో అమెరికా వచ్చారు. అంటారియో వ్యవసాయ కళాశాలలో పట్టభద్రుడై, కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం నుంచి ఎం. ఎస్. డిగ్రీ, పి. హెచ్‌డి. డిగ్రీ సంపాదించారు.

శ్రీగాల్‌బ్రేత్ 1934 నుంచి 1939 వరకు హార్వర్డు విశ్వవిద్యాలయంలో ట్యూటర్‌గాను ఇన్‌స్ట్రక్టరుగాను పనిచేశారు. కేంబ్రిడ్జి (ఇంగ్లండు) యూనివర్సిటీలో చదివి 1937 లో సోషల్ సైన్సు రిసెర్చి ఫెలో అయినారు. 1939 లో ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రంలో సహాయ ఆచార్యులుగాచేరి, ఒక సంవత్సరం తరువాత మానివేశారు.

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో శ్రీగాల్‌బ్రేత్ ధరల అదుపు శాఖలో డిప్యూటి ఎడ్మినిస్ట్రేటర్‌గా పని చేశారు. ఆ తరువాత అమెరికన్ స్ట్రాటజిక్ బాంబింగ్ సర్వే డైరెక్టరుగా ఉండి, జర్మనీ, జపాను దేశాల యుద్ధోత్పత్తి కేంద్రాలమీద మిత్ర రాజ్యాల విమాన దాడుల ప్రభావాలను, ఫలితాలను పరిశీలించే వారు. యుద్ధానంతరం అమెరికా విదేశాంగ శాఖలో ఆర్థిక భద్రతా విధాన కార్యాలయాధిపతిగా పనిచేశారు. ఈ హోదాలో ఆయన నాడు యుద్ధంలో ఓడిపోయిన జపాను, జర్మనీల ఆర్థిక వ్యవహారాలు చూచేవారు. యుద్ధ కాలంలో దేశానికి ఆయనచేసిన విశిష్ట సేవలకు గుర్తుగా "మెడల్ ఆఫ్ ఫ్రీడం", "ప్రెసిడెంట్సు సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్" వంటి ఉన్నత పతకాలు శ్రీ గాల్‌బ్రేత్‌కి బహూకరించి సత్కరించారు.

దాదాపు పదేళ్ళనాడు జాన్ కెనెత్ గాల్‌బ్రేత్ హార్వర్డు విశ్వవిద్యాలయ ఆర్థికశాస్త్ర శాఖలో ఆర్థికాభివృద్ధి గురించి పాఠాలు చెప్పే కార్యక్రమాన్ని స్వయంగా ప్రతిపాదించి, ప్రారంభించారు. ఈ విషయంపై ఈయన నిర్వహించిన సెమినార్‌కి అప్పటినుంచి ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల విద్యార్థులు ఎంతో మందివచ్చి పాల్గొన్నారు.

ఇండియా పట్ల ఆసక్తి

శ్రీ గాల్‌బ్రేత్ 1956లో మొదటిసారి ఇండియా వచ్చి వెళ్ళారు. రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభ కాలంలో ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ ఆహ్వానంపై వచ్చిన అమెరికన్ ఆర్థిక వేత్తల బృందంలో ఒకరుగా అప్పుడు ఈయన వచ్చి కొన్ని నెలలు ఉండి వెళ్ళారు.

మళ్ళీ 1959 లో సింహళం వెళ్ళుతూవచ్చి కొద్దికాలంఉన్నారు. అయితే సింహళం నుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళుతూ ఇండియాలో కొన్ని వారాల పాటు ఉండి వెళ్ళారు. ఈ సారి వచ్చినప్పుడు, రూర్కెలాలో ఉక్కు కర్మాగారం పనిచేసే తీరును పరిశీలించారు. తాను వివిధ ఆర్థిక వ్యవస్థలలో ఆర్థిక యాజమాన్యం గురించి తయారు చేస్తున్న నివేదిక కోసం ఇండియా పారిశ్రామికాభివృద్ధి కృషిని కూడా ఆయన పరిశీలించారు.

ఈ రెండు మూడుసార్లు వచ్చి పరిశీలించి వెళ్ళిన మీదట, ఇండియా ప్రభుత్వం కోరికపై శ్రీ గాల్‌బ్రేత్ తన పరిశీలన గురించి ఒక పత్రాన్ని (నోట్) తయారు చేశారు. పారిశ్రామిక యాజమాన్యం, సాధారణ ఆర్థికాభివృద్ధి విషయాలను ఆయన ఇందులో పరిశీలించారు.

గత సంవత్సరం ఇండియాలో తృతీయ ప్రణాళికను రూపొందిస్తున్న సందర్భంలో ఈ నివేదిక ఆధారంగా పలు చర్చలు సాగినవి.

ఇండియా గురించి ఆయన వ్రాసిన వాటిల్లో "ఇండియాలో నిరుద్ధ ఆర్థిక సిద్ధాంతాలు" వంటి రచన మొదలుకొని "రెండు ప్రపంచాల మధ్య ఇండియా" అన్న రచన వరకూ కలవు. వీటిలో మొదటి వ్యాసం 1958 జూలై నెల "ఫారిన్ ఎఫెయిర్స్" పత్రికలో వచ్చింది. రెండవది 1957 మే 16 "రిపోర్టర్" పత్రికలో వెలువడింది.

శ్రీగాల్‌బ్రేత్ 1943 నుంచి 1948 వరకు "ఫోర్చ్యూన్" పత్రిక ఎడిటర్ల బోర్డులో సభ్యుడుగా ఉన్నారు. ఈ కాలంలో ఈయన వ్రాతలు "మరిచిపోరానంత సరళ" శైలిని సృష్టించినవి. ఈయన ఆర్థికరచనలలో వ్యంగ్య ధోరణి ఉంటుంది. అమెరికన్ ఆర్థిక వ్యవస్థ గురించి ఆయన వ్రాసిన గ్రంథాలలో "ది గ్రేట్ క్రాష్ : 1929", "అమెరికన్ క్యాపిటలిజం" "ది ఎఫ్లుయంట్ సొసైటీ", "ది లిబరల్ అవర్" వంటివి ఉన్నవి. ఈ చివరి రెండు గ్రంథాలు చాలపెద్ద పేరులోకి వచ్చినవి.

ఆర్థిక వ్యవస్థలో ఒక శక్తి పెరిగినప్పుడు దానికి విరుగుడు శక్తులు సృష్టి అవుతుంటవి. అనేసిద్ధాంతాన్ని నిరూపించే "అమెరికన్ క్యాపిటలిజం" గ్రంథం 1951లో వెలువడింది. హ్యూటన్ మిఫ్లిన్ సంస్థ ప్రచురించిన ఈ పుస్తకం 25 000 ప్రతులు అమ్ముడుపోయింది. 1956 లో దీనిని గ్రంథకర్త సవరించారు. నేటిప్రామాణిక ఆర్థిక గ్రంథాలలో ఇదొక ముఖ్య స్థానం ఆక్రమిస్తున్నది.

"ది గ్రేట్ క్రాష్ : 1929" పుస్తకాన్ని అనేకమంది విమర్శనా పూర్వకంగా అమోదించారు 1929 మాంద్యానికి ముందున్న పరిస్థితులను ఈ గ్రంథంలో గాల్‌బ్రేత్ వ్యంగ్యంగా వర్ణిస్తారు.

1958 లో ప్రచురణ అయిన "ది ఏఫ్లూయంట్ సొసైటి" అమెరికాలోను ఇతర దేశాలలోను సుదీర్ఘ వాదోపవాదాలకు గురి అయింది. ఇందులో ఆయన సనాతన ఆర్థిక సిద్ధాంతాలను అధిగమించి, అమెరికన్ ఆర్థిక వ్యవస్థ "అవసర ఉత్పత్తి" దశను దాటి పోయిందని నిరూపించారు.

ఆయన ఇటీవల ఇటీవలే వ్రాసిన గ్రంథం "ది లిబరల్ అవర్". ఉపన్యాసాలు వ్యాసాలు చేర్చి ఈ పుస్తకం కూర్చబడింది. ఇందులో రష్యాతో శాంతియుత పోటీ, హెన్రీఫోర్డు వంటి అనేక విషయాల మీద రచనలున్నవి. ఇవి గాక ఆయన ఇంకా అనేక పాండిత్య పూరిత వ్యాసాలు విశ్వవిద్యాలయ పత్రికలకు వ్రాశారు.

శ్రీ గాల్‌బ్రేత్ 1949 లో మళ్ళీ హార్వర్డు విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రాచార్యత్వం స్వీకరించారు. ఈ కాలంలో కూడా ఆయన పేరు జాతీయ, అంతర్జాతీయ రంగాలలో బాగా పెరుగుతూ వచ్చింది.

ఈ రోజుల్లో ఈయన వద్దకు ప్రసిద్ధ ఆర్థికవేత్తలు, గొప్ప నాయకులు ఎందరో వచ్చి ఆర్థిక విషయాలపై సలహా సంప్రతింపులు చేసి వెళ్ళుతుండేవారు. ఇంకా పేరుబడ్డ లాయర్లు, విద్యావేత్తలు, తచయితలుకూడావస్తూ ఉండేవారు. ఆ రోజుల్లో ఈయన గదిలో తయారైన విధాన వివరణ పత్రాలే 1956 లో ఎడ్లయ్ స్టీవెన్సన్ ప్రెసిడెంటు పదవికి పోటీ చేసినప్పుడు డెమొక్రాటిక్ పార్టీ ప్రచారానికి ప్రాతిపదిక లయినవి.

కెనెడీ ఆర్థిక సలహాదారు

ఇక్కడ చర్చలు జరిపిన బృందమే ఆ తరువాత డెమొక్రాటిక్ పార్టీ ఎడ్వయజరీ కౌన్సిల్‌గా రూపొందింది.

అప్పట్లో సెనెటర్‌గా ఉన్న జాన్ కెనెడి 1959 లో ఈ బృందంలో చేరారు. ప్రెసిడెంటు కెనెడీ ఎన్నికల సందర్భంలో కూడా ఈ బృందం రూపొందించిన సూత్రాలే పార్టీ ఎన్నికల ప్రచారానికి ఆధారమైనవి.

ఎన్నికల కాలంలో శ్రీగాల్‌బ్రేత్ శ్రీ కెనెడీకి ఆర్థిక సలహాదారుగా పని చేశారు. ప్రచారంలో కూడా పాల్గొన్నారాయన. ప్రెసిడెంటు కెనెడి పదవి స్వీకరించిన తరువాత శ్రీ గాల్‌బ్రేత్ రాయబారిగా ఢిల్లీ వచ్చేముందు వైట్ హౌస్‌లో కొంతకాలం హార్వర్డులో కొంతకాలం పని చేస్తూ వచ్చారు.

ఇండియా, తదితర దక్షిణాసియా దేశాల అభివృద్ధి పట్ల ఆయనకు గల ప్రత్యేక ఆసక్తి విషయంలో దాపరికం ఏమీ లేదు.

గాల్‌బ్రేత్ దంపతులకు ముగ్గురు కొడుకులు. ఆయన అమెరికన్ ఆర్ట్సు అండ్ సైన్సెస్ అకాడమీలోను, వాషింగ్టన్ కాస్మోస్ క్లబ్‌లోను సభ్యుడు. ఆయనకు మంచు గడ్డ మీద ఆడే స్కీయింగ్ ఆట అంటే ఇష్టం. విశ్రాంతి దొరికినప్పుడు కుటుంబంతో సహా వెళ్ళి, దక్షిణ వెర్మాంట్‌లో ఉన్న సొంత వీడు పొలంలో గడిపి రావటం శ్రీ గాల్‌బ్రేత్‌కి సరదా.

శ్రీనాథభారతము

పలనాటివీరచరిత్ర (1)

"శ్రీనాథ భారతము" 7వ వ్యాసము "పలనాటి వీర చరిత్ర" నేటినుండి ప్రారంభింపబడుచున్నది. 6వ వ్యాసము ఆదివారముతో సమాప్తమైనది.

(సంపాదకుడు)

జె. హేమలత

ఆంధ్ర వాఙ్మయములో ఛందోవిషయకమగును, కథావస్తు విషయకమగను కూడ నొక విశిష్ట మార్గము ననుసరించి పండిత పామర జనముల యాదరమునకు పాత్రమైన గ్రంథమీ పలనాటి వీరచరిత్ర. తెలుఁగు సారస్వతమున ఆచారముగానున్న సంస్కృత వాఙ్మయానుసరణ మిను మంతయు నిందు కానరాదు. నన్నయ భారతాదులవలె అనువాదముగాని, హంసవింశత్యాదులవలె క్షుద్రవృత్త బాహుళ్యముగల పుక్కిటి పురాణముగాని, మనుచరిత్రాదులవలె పూర్వకథా విశిష్టముగాని కానటువంటి యొక అపూర్వ కృతి. తెలుగుతల్లి తొలినుండి వీర ప్రసవు. ఆమె కన్నబిడ్డలే వీరాధివీరులని నేటికిని కీర్తింపబడుచున్న బ్రహ్మనాయుఁడు, బాలచంద్రుడు మొదలగువారు. బాలచంద్రుని భార్య మాంచాల ఆమె తల్లి రేఖాంబ స్త్రీలోకమునకంతటికి నాదర్శమూర్తులు. వీరి చరిత్రమును మరుగుపడనీక గ్రంథరూపముగా తీర్చిదిద్దిన శ్రీనాథుఁడు మనకు చిరస్మరణీయుడు.

ఏతద్గ్రంథ కర్తృత్వ విషయమై వాదోపవాదములు గలవు. విద్వదౌషధమువంటి నైషధమును అయిః పిండమనబడు కాశీఖండమును వ్రాసి, కనకాభిషేకాది గౌరవములనంది వేమభూపతి యాస్థానమున విద్యాధికారిగానుండిన శ్రీనాథుఁడిట్టి పామరజనామోదకరమైన వీరచరిత్రను "శాశ్వతంబైనట్టి సద్గ్రంథమ"ను నమ్మికతో వ్రాసెననుట సమంజసముకాదని కొందరి తలంపు. ఈ యభిప్రాయమును వెలిబుచ్చుచు శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రిగారు వారి "శ్రీనాథ కవితా సమీక్ష"లో నిట్లు వ్రాసిరి. "క్రీడాభిరామ రచనానాటికే యొరుగఁటలో పలనాటి వీరుల కాలయ మేర్పడి యుండినట్లును ఆ వీరచరిత్రము గచ్చు పలకపై చిత్రింపబడి యున్నట్లును ఆ చరిత్రము నభినయించువారు అచ్చలకెక్కి పతకములువడసి యుండినట్లును తెలుపుటనుబట్టి పల్నాటి వీరచరిత్ర మావఱకే యాంధ్ర దేశమున కడుప్రసిద్ధి వహించి యుండెననుట తెల్లమగుచునే యున్నది. శ్రీనాథున కీరచనతో కృత్యాద్యంత పద్యరచనతో మాత్రమే సంబంధమున్నటులు స్పష్టము. నైషధాది గ్రంథకర్తయగు శ్రీనాథుఁడే యాపలనాటి వీరచరిత్ర రచయితకూడ నైనచో దానికాతని శాలమునందే యంతటి ప్రసిద్ధినిచ్చుట యసంభవముకదా! మరియు శ్రీనాథుఁడు పల్నాటిసీమపై రచించిన చాటువులను పరికించిన నా సీమపై నాతనికి సద్భావమేపాటియు నున్నటుల దోపదు. కావున పల్నాటి వీరచరిత్రమును రచించిన శ్రీనాథుఁడు నైషధాది గ్రంథకర్తయైన శ్రీనాథుడుగాక చెన్నకేశవ భక్తుడై యుండిన వేఱొకడేయగును" శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారుకూడ వ్యాకరణ దోషము లెక్కువగా నుండుటచేతను, కవిత్వమంత ప్రౌఢముగా లేకుండుటచేతను నిది శ్రీనాథ కృతముకాదనియే తెల్పిరి. ఆంధ్ర కవి తరంగిణీకర్తలు శ్రీ చాగంటి శేషయ్యగారు కీ॥ శే॥ అక్కిరాజు ఉమాకాంతముగారు ప్రకటించిన భాగమునందు కృత్యాదియు నంతమందుటచే ఈ భాగమును మాత్రమే యొక గ్రంథముగా శ్రీనాథుడు రచించినట్టు కన్పట్టుచున్నదని తెల్పియు ఇతర గ్రంథములలో విష్ణు ప్రశంస చేయవలసిన తావులయందు చేయకయు చేసినను అత్యల్పముగాచేసియు "తోసిపుచ్చిన శ్రీనాథుడు చెన్నకేశవస్వామి క్రీగ్రంథము నంకితమిచ్చుటయు "శ్రీ రఘునాయకు చిత్తమందెంచి" యను పదముతో కావ్యారంభము చేయుటయు చూడ నిది శ్రీనాథ కృతము కాకపోవచ్చునని యభిప్రాయపడిరి. కాని పలువురు విమర్శకులు పలనాటి వీరచరిత్రము శ్రీనాథ కృతమేయని తలంచిరి. క్రీడాభిరామమనం దీగ్రంథ ప్రశంస కలదు.

"ద్రుత తాళంబున వీరగుంఫితక ధుంధుంధుం కిటాత్కార సం
గతి వాయించుచు శాంతరాళిక యతి గ్రామాభి రామంబుగా
యతిగూడన్ ద్విపద ప్రబంధమున వీరానీకముంబాడె నొ
క్కతె ప్రత్యేకముగాఁ గుమారకులు ఫీఁత్కారంబునం దూలగన్"

ఆను పద్యమునందు చెప్పబడిన ద్విపద ప్రబంధము శ్రీనాథునిదే యని పలువురు పండితుల యభిప్రాయము. అంతియకాక గ్రంథాదిని

"పలను భారద్వాజ వంశవర్ధనుడ
కవిసార్వభౌముడ ఘనత గన్నట్టి
శ్రీనాథుడనువాడ శివభక్తి పరుడ
శాశ్వతంబైనట్టి సద్గ్రంథ మొకటి
చెప్పబూని....."

యని కలదు. కవిసార్వభౌముడను ప్రసిద్ధి నైషధాది గ్రంథకర్తయగు శ్రీనాథునకేగాని మరి యే శ్రీనాథునికిని లేదు. నైషధాది గ్రంథకర్త శ్రీనాథుడుకూడ భారద్వాజ గోత్రుడే, ఈశ్వరార్చన కశాశీలుడే గదా! చెన్నకేశవస్వామి భక్తుడైన వేరొక శ్రీనాథుడే యీ గ్రంథమును రచించి యుండిన తాను చెన్నకేశవస్వామి భక్తుడనని గ్రంథమున చెప్పుకొని యుండునుగాని, శివభక్తిపరుడనని చెప్పుకొనియుండడు. శ్రీనాథుఁడు తాను పలనాటి వీరచరిత్ర రచించినట్లెచటను చెప్పుకొనలేదు. మాత్రముచే నీగ్రంథకర్తృత్వ విషయమై యనుమానింప నక్కర లేదు. ప్రసిద్ధ గ్రంథమగు హరవిలాసమునుకూడ నాతడెచటను పేర్కొనలేదు. ఇతడు మొదట పల్నాటికేగినపుడతని వైదుష్యము నచటి ప్రజలదివర కెరుగమిచ కాబోలంత గౌరవము చూపినట్లు కాన్పించదు. అతడును తనకు గలిగిన యనాదరణసూచకముగా నచటి ప్రజలనుగూర్చి, వారి ఆచార వ్యవహారములనుగూర్చి చాటువుగ కొన్ని పద్యములను చెప్పియుండవచ్చును. ప్రథమమున గౌరవము నడయకపోయినను రానురాను శ్రీనాథుఁడు పల్నాటివారితో మిక్కిలి మైత్రిని పాటించి తన వార్ధక మునచట గడిపి, పల్నాటివీర చరిత్రమచ

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

గురువారం, జులై 27

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 సంగీత పరిచయ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీ సంసార్ (ఉర్దూ), 1-30 రేడియో కళాశాల, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ.వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాటీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 ఉర్దూ కార్యక్రమము, 7-30 రాష్ట్రాభివృద్ధి గోష్ఠి, 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 విరామ సంగీతం, 8-45 అహ్మద్ జాన్ తిరాఖ్వా, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 వి. సరస్వతి: వీణ, 10-00 ప్రభాకాశే: ఖయాల్ యమన్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 క్లారినెట్: నిలయవిద్వాంసుడు 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 కె. ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 కె. ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె.వా 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీత్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

ప్రత్యేక పోలీసుశాఖ కేసులు

హైదరాబాద్, జులై 25

ఆత్మకూరులోని ఒక మాజీ సబ్ పోస్టుమాస్టర్ జాతీయ ప్రణాళికా సర్టిఫికేట్ల జారీకి ఆయన అధీనములో వుంచిన 102 రూపాయల 50 నయాపైసలను అపహరించినందుకు ఆయనపై ప్రత్యేక పోలీసుశాఖ హైదరాబాదు శాఖ వారు సికింద్రాబాదులోని ప్రత్యేక న్యాయమూర్తి వద్ద చార్జిషీటు దాఖలు చేశారు.

గుడివాడలోని రైల్వే ఇంజను తాలూకు స్టిమ్‌మన్ తన అధీనములో వున్న రెండు బస్తాల రైల్వే బొగ్గును 6 రూపాయలకు విక్రయించినందుకు ఆయనపైకూడా పైన్యాయస్థానంలో చార్జిషీటు దాఖలు చేశారు. భారత ప్రభుత్వ దేశీయాంగ మంత్రిత్వశాఖకు చెందిన ప్రత్యేక పోలీసుశాఖవారు పైనేరాలను దర్యాప్తు చేశారు.

హామర్ షెల్టుకు బోర్గిబా ఆహ్వానం

ట్యునిస్, జులై 25

సమితి ప్రధానకార్యదర్శి హామర్ షెల్టుకు ట్యునీషియా అధ్యక్షులు హబీబ్ బోర్గిబా ట్యునిస్‌కు సంప్రదింపుల నిమిత్తము రావలసినదిగా ఆహ్వానించారు.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని, 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా, 7-15 ఎ. కృష్ణయ్య: నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 లలిత సంగీతం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 వయొలిన్ నిలయవిద్వాంసుడు, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 ఎ. కృష్ణయ్య: నాదస్వరం, 1-30 రేడియో కళాశాల శ్యామ్సన్ డిలైలా నాటిక, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ప్రసంగము, 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 ఢిల్లీనుండి రిలే, 8-40 లలిత సంగీతం, 9-00 ఆం-వా, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 హరిహర లీలావిలాసము సంగీత నాటిక రచన: మేలటూర్ వెంకటరామశాస్త్రి సంగీతం: మేలటూర్ బాలు భాగవతర్ రేడియో అనుసరణ: ఎస్. సి హెచ్. కృష్ణమాచార్యులు నిర్వహణ: మంగళంపల్లి బాలమురళీకృష్ణ, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

దిగువ పేర్కొనబడిన పనిని అంగీకరించినప్పటినుండి 6 మాసముల లోపు పూర్తిచేయుటకు 19-8-61 మధ్యాహ్నం 13-00 గం. వరకు అందునట్లు నిర్ణీత ఫారములో టెండర్లు కోరబడు చున్నవి.

	అంచనా విలువ రు.	డిపాజిట్ పైకం రు.
రామగుండం కోల్ ట్రాఫిక్ యార్డ్ బాగుచేయుట.	1,06,000/-	2,650/-

ఇతర వివరములు, రు. 2/- ఖరీదుగల టెండర్ ఫారమును డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్ బ్రాంచి-XEN"C"SC) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

హలో మోటారిస్ట్స్!

మరల ఇప్పుడు మేము మీసర్వీసులోవున్నాము.

అన్ని విధములైన రిపేర్లకు, అప్‌హోల్‌స్ట్రీవర్కు, బ్యాటరీ చార్జింగ్, పెయింటింగ్ మొదలగువాటికి మీ కార్లను, జీపులను ట్రక్కులను పంపించండి.

అదనపు చార్జీలేకుండా మిమ్ముల తృప్తిపరచెదము.

రిలయన్స్ ఆటోమోబైల్స్

ఫతేమైదాన్ : హైదరాబాద్- (ఆం. ప్ర.)

(K. P.) ఫోన్: 2761.

6 వ సంయుక్త వారం!

బి. ఆర్. ఫిలిమ్స్ వారి:

BR FILMS

కానూన్

తా: అశోక్‌కుమార్, రాజేంద్రకుమార్, నందా, జీవన్, మహమూద్.

జమ్ ఉద్ — అజంతా

(పూర్తి ఎయిర్ కండిషన్డు థియేటర్)

హైదరాబాద్. — సికింద్రాబాద్

3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥ — 2 ఆటలు: 6-30, 9-30

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

గ్రామవార్తలు

ప్రయివేటు ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు

ఖమ్మం, జులై 25

స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయములో 22 తేదీన శ్రీ వి. రాఘవరాజు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశములో ప్రయివేటు ఉపాధ్యాయ సంఘానికి ఎన్నుకొనబడిన నూతన కార్యవర్గము ఇది:

అధ్యక్షులు: శ్రీ ఊడల రామతిరుపతిరావు ఉపాధ్యక్షులు: వేగ్గళం సత్యనారాయణాచారి ప్ర. కార్యదర్శి: శ్రీ గద్దె కృష్ణమూర్తి. కోశాధికారి: వి రాఘవరాజు కార్యవర్గ సభ్యులు; ఆలేటి బసవాచారి, కొలాచల బుచ్చిరాజు, కె. రత్నమ్మ. ఎం. సీతారామరావు.

సిద్దిపేటలో కలరా వ్యాధి

సిద్దిపేట, జులై 25

స్థానికంగా కలరా వ్యాధి నిర్మూలనకై మెడికల్ హెల్తు శాఖ వారు కృషి సలుపుచున్నారు. ముగ్గురు వ్యక్తులు ఈ వ్యాధికి గురియయినారు. అమృత్ నారాయణ. (మెడికల్ ఆఫీసర్) తగుశ్రద్ధ గైకొనుచున్నారు. పి. డబ్ల్యు. డి. శాఖలో పనిచేయుచున్న ఒక లెంపరరి మేస్త్రి ఈ వ్యాధికి గురికాగా డాక్టరు చికిత్సవలన ఆరోగ్యం కోలుకొంటున్నాడు.

స్థానికహోటళ్ళుమరియుమిఠాయి దుకాణములు చాలా మురికిగా ఉన్నవి. హెల్తు (ఆరోగ్య) శాఖవారు ఈ విషయముపై యేవిధమైన చర్య గైకొనుటలేదు.

దేవాదాయశాఖమంత్రిచే మన్నెంకొండ దేవస్థానసందర్శన

మహబూబ్‌నగర్, జులై 25

మహబూబు నగరమునకు దేవాదాయ ధర్మాదాయ శాఖా మాత్యులు శ్రీ కల్లూరి చంద్రమౌళి అలంపూరు నుండి వచ్చిన సందర్భములో జులై 20 తేదీ ఉదయం కాంగ్రెస్ కార్యాలయములో కార్యకర్తల సమావేశము జరిగినది. ఈ సమావేశములో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు భవిష్యత్తు దృష్టియందుంచుకొని నీతి నిజాయతీలతో మెలిగిననాడు మనము చూచుచున్న ముఖాతత్వము మాసిపోగలదని తెలిపిరి. మహబూబునగరం జిల్లాలో కాంగ్రెస్‌పట్ల ప్రజలుచూపిన భక్తి విశ్వాసాలు ఇతర జిల్లాలో కనుపించవనియు కాంగ్రెస్ కార్యకర్తలను ఇచ్చట కలుసుకోవడం చాలాసంతోషమైనదని ఆయన అన్నారు. సమావేశానంతరం ఇచ్చటికి పదిమైళ్ల దూరంలోనున్న మన్నెంకొండ దేవస్థానానికి మంత్రి వెళ్లినారు. ఈ దేవస్థానము నుండి జడ్చర్ల సమీపములో నున్న గంగాపురం కూడా వెళ్ళినారు.

.....

వికారాబాదు ఉన్నిపారిశ్రామిక సహకార సంఘ కార్యవర్గం

వికారాబాదు, జులై 25

వికారాబాదు తాలూకాగంగ్యాడ్ గ్రామంలో యీనెల 20 న జరిగిన వికారాబాదు ఉన్ని పారిశ్రామికసహకార సంస్థ సర్వసభ్య సమావేశంలో 1961 - 62 కు సంఘ కార్యవర్గానికి యీక్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుయులు కందాడ నారాయణ, కానాపురం చందయ్య; కార్యదర్శి కోశాధికార్లు శ్రీ నాంచారి వీరయ్య శ్రీ అలంపల్లి బుచ్చయ్య; సభ్యులు - శ్రీ తుతులు దోసాడ జంగయ్య, వొగ్గు శాయన్న, శివగోనుమల్లయ్య, గోరిగ అగమయ్య, కె. బాలయ్య, బార్ల చంద్రయ్య

...—

జార్జియా భాషలో టాగూర్ కథానికలు

తిబిలిసి, జులై 25

జార్జియా ప్రభుత్వ ప్రచురణాలయం "మేఘ్ - ఓ - రౌద్ర" అన్న పేరుతో రవీంద్రనాథ్ టాగోర్ కథానికలను జార్జియా భాషలో ప్రచురించింది. ఈ కథలను ల్వోసి కలంట్టీ జార్జియా భాషలోకి అనువదించారు.

జార్జియా భాషలో టాగోర్ వచన రచనలు ప్రచురింపబడటంయిదే మొదటిసారి. లోగడ "జీవనస్మృతి", "బెంగాల్" అన్న శీర్షికలతో కొన్ని వ్యాసాలు ప్రకటింపబడ్డాయి.

ఇదే ప్రచురణాలయం తమిళ్ చెకెనెలి అనే జార్జియా సాహితీ విమర్శకుడు వ్రాసిన "టాగోర్ జీవితా"న్ని కూడా ప్రచురించింది.

.....

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, జులై 25

బంగారము	140-75
అశోక్ రీపులు	141-00
సవరన్	94-0-0
వెండి 100 తు.	282-00
చిల్లర	2-87

నగర వార్తలు

కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ పాఠకుల గోష్ఠి

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయములో చర్చావేదిక పాఠకుల గోష్ఠి 16 వ తేదీన జరిగింది. సమావేశానికి శ్రీ పత్రి గోపాలకృష్ణారావు అధ్యక్షత వహించారు. శ్రీ రా. సూ. శాస్త్రి సభికుల నాహ్వానించారు. ఈ గోష్ఠిలో శ్రీయుతులు వి. యస్. హరి, సత్యప్రసాద్, జి. శంకరరావు, వై. కోదార్క పాల్గొన్నారు.

శ్రీ వి. యస్. హరి "నాకు నచ్చిన కథలు" అని తమకు నచ్చిన నాలుగు కథలపై ప్రసంగించారు. శ్రీ సత్యప్రసాద్ అడివి బాపిరాజు వ్రాసిన "కోణంగి" అనే నవలపై ప్రసంగించారు. హాస్యరస ప్రధానమైన ఈ నవలలో అసలయిన తెలుగు తనం కనపడుతుందని చెప్పారు. శ్రీ జి. శంకరరావుపోతుకూచిసాంబశివరావు రచించిన "అన్వేషణ" అనే నవలపై ప్రసంగిస్తూ ఈ నవల వాస్తవములో రచయిత నూతన పంథానవలంబించారని హైదరాబాదు వాతావరణాన్ని కన్నులకు కట్టినట్లు వర్ణించారని చెప్పారు. శ్రీ వై. కోదార్క మన్నవ గిరిధరరావు వ్రాసిన "యం. ఎల్. ఎ. ఆత్మకథ"పై ప్రసంగించారు. అధ్యక్షులు శ్రీ పత్రి గోపాలకృష్ణారావు మాట్లాడుతూ కథకుని కంటె కథ ముఖ్యమనీ, కథలోని నీతిసందేశాలు, మొదలగు వానికంటె ఆ కథలో బహిర్గతమయ్యే రచయిత అనుభూతిని గ్రహించాలనీ చెప్పారు. సమావేశ కర్త శ్రీ టి. పి. విఠల్ వందన సమర్పణ చేశారు.

లాల్ దర్వాజా శ్రీ మహాకాళీ దేవాలయ కమిటీ

శ్రీ మహాకాళీ దేవాలయము లాల్ దర్వాజా సర్వసభ్యసమావేశము యువజన సంఘ కార్యాలయంలో 20 సాయంత్రము 9 గంటలకు శ్రీ బి. వెంకట్ స్వామి అధ్యక్షతన జరిగి శ్రీ మహాకాళి 56 వ వార్షికోత్సవములకొరకు ఈ దిగువ వారిని ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు:

అధ్యక్షులు ఎ. అనంత్‌రామ్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎ. రాజ్ గోపాల్ (మున్సిపల్ కౌన్సిలర్), యం. లోకనాథం, ప్రధాన కార్యదర్శి డి. లక్ష్మి రాజ్ వైద్య, కార్యదర్శి జి. హరి శంకర్ గౌడ్, సహాయ కార్యదర్శులు శ్రీ యస్. జ్ఞానేశ్వర్ గౌడ్, యు. గోవిందరావు, కోశాధ్యక్షులు ఆర్. లింగంగౌడ్, యి. ఈశ్వరయ్య మరో 12 మంది కార్యవర్గ సభ్యులు.

—...

అస్పృశ్యతా నిర్మూలన చట్టం క్రింద నేరాలు

న్యూఢిల్లీ, జులై 25

గత సంవత్సరం ఆఖరువరకూ రాష్ట్రాలవద్ద నుంచి అందిన సమాచారాన్నిబట్టి అస్పృశ్యతా నిర్మూలన చట్టం క్రింద 2100 నేరారోపణలు జరిగినట్లు తెలిసింది.

ఈ బిల్లుకు 1955 మే 8 వ తేదీన రాష్ట్రపతి ఆమోదం లభించింది. 1955 జూన్ 1 వ తేదీన అమలులోకి వచ్చింది. ఈ చట్టాన్ని అమలు జరిపే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే.

ఈ చట్ట నిబంధనలకు బహుళ ప్రచారమిచ్చేందుకుగాను ప్రాంతీయ భాషలలో యీ చట్టానికి అధికార పూర్వకమైన అనువాదాలు తయారు చేయించాలని దేశీయాంగ మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. కేంద్ర ప్రభుత్వం ఇంగ్లీషు, హిందీ భాషలలో యీ చట్టం తాలూకు ఒకలక్ష ప్రతులనుముద్రించి స్థానిక కార్యాలయాలకూ, అధికార సాంఘిక సంక్షేమ సంస్థలకూ పంపిణీచేసే నిమిత్తం రాష్ట్రప్రభుత్వాలకు పంపింది.

—

ఇండియన్ పండితులకు అమెరికన్ పుస్తకాలకై గ్రాంటు

న్యూయార్క్, జులై 25

ఇండియన్ నాయకులకు, పండితులకు, పుస్తకాలు బహుమాన మివ్వడానికి గాను ఒక నమూనా ప్రాజెక్టు నిమిత్తం ఫోర్డు ఫౌండేషన్ వారు 15000 డాలర్లు ఇస్తున్నారు.

అమెరికన్ పండిత మండలికి (అమెరికన్ కౌన్సిల్ ఆఫ్ లెర్నెడ్ సొసైటీస్) ఈ ఆ సాధారణమైన గ్రాంటు ఇవ్వబడింది ఫోర్డు ఫౌండేషన్ వారు దానితోపాటే విద్యా, శాస్త్ర పరిశోధనలనిమిత్తం ఆదివారంనాడు ఇంకా అనేక గ్రాంట్లు ప్రకటించారు.

మరొక 2500 డాలర్ల గ్రాంటు (సుమారు 11875 రూపాయలు) ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూటుకు ఇచ్చారు. ఈ ఇన్‌స్టిట్యూటు వారు క్రిందటి నెల జెనీవాలో జరిగిన ఒక సమావేశంలో పాల్గొన్న ఫలితముగా ఈ గ్రాంటు ఇవ్వడంజరిగింది.

'కొందరు స్వార్థపరుల చర్యల వల్ల కాంగ్రెసుబలహీనపడదు'

అది మహాసంస్థ అనీ, దాని గెలుపు నిక్కమనీ డోర్నకల్ నియోజకవర్గ సర్యటనలో మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఉద్బోధ

(మా ప్రత్యేక విలేఖరి)

మహబూబాబాద్, జులై 25

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, కార్మిక అటవీ శాఖల మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి గత వారంలో మహబూబాబాద్ పట్టణమునకువచ్చినారు. వారికి స్థానిక రహదారుల బంగ్లాలో ప్రముఖులు స్వాగతం చెప్పారు. తర్వాత వారు అధికార-అనధికారులతో తాలూకా గ్రామాలలో వ్యావసాయికంగా జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరిపారు.

తాలూకాకాంగ్రెస్ వారేర్పాటు చేసిన కార్యకర్తల సమావేశములో మాట్లాడుతూ శ్రీ రామచంద్రారెడ్డి వ్యక్తి విలువ ఎంత పెద్దదైనా ఆవ్యక్తి కంటె సంస్థ చాలా గొప్పదనేది పత్రికా కాంగ్రెస్‌వాది మరువరాదన్నారు. మహాసముద్రంవంటి కాంగ్రెస్ సంస్థలో కొంతమంది స్వార్థపరులు ఉండటం సహజం. వారి స్వప్రయోజనాలకు సంస్థను వదిలిపోవటం జరగుతూన్నమాట కూడా వాస్తవమే అయినా తిరిగి వారు కాంగ్రెస్‌లోకి రావటం జరుగుతూందని కూడా ఆయన అన్నారు.

"కాంగ్రెస్ సంస్థలో అభిప్రాయ విభేదాలున్నమాట వాస్తవమైనా వాటిని వ్యక్తిపరశే పరిమితంచేయాలి కాని సంస్థకు అంటగట్టరాదు. రాజాజీ వంటివారు కూడా ఇటువంటి అభిప్రాయభేదాలతోనే కాంగ్రెస్‌ను వదలి మరొక సంస్థను స్థాపించారు అయితే అంతమాత్రంతో కాంగ్రెస్ ఎన్నడూ బలహీనం కాదు. ఇదొక సముద్రం. దీనిలోకి వ్యక్తులు నదులల్లాగా వస్తూంటారు. సముద్రి జలం అవిరైపోయినట్లు పోతుంటారు" అని శ్రీ రామచంద్రారెడ్డి వక్కాణించారు

శ్రీ రామచంద్రారెడ్డి కాంగ్రెస్ ఈసారి కూడా అన్ని రాష్ట్రాలలో తమ ప్రభుత్వాన్ని స్థాపించుకోగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. ఇందుకు తార్కాణం ఒరిస్సా రాష్ట్రములో జరిగిన మధ్యాంతర ఎన్నికల నాయన ప్రస్తావించారు.

కాంగ్రెస్ సంస్థ ప్రతిష్ఠను ఇనుమడింపచేయుటకుకాంగ్రెస్ వాదులంతా క్రమశిక్షణతో, ఐకమత్యంతో ఎన్ని అభిప్రాయభేదాలున్నా దేశసాభాగ్యముకొరకు ఏమరకుండా పనిచేయాలన్నారు. మానుకోట తాలూకాలో కాంగ్రెస్‌ను పటిష్ఠంచేయుటకు కార్యకర్తలు పాటుపడాలన్నారు.

ఈ సమావేశానికి తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ టి. రామారావు అధ్యక్షత వహించారు శ్రీయుతులు రావూరి వీరయ్య, గండిమల్లికార్జున రావు, మహబూబాబాద్ పంచాయతి సమితి అధ్యక్ష - ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, సి. హెచ్ సుందరరామయ్య తాలూకా కాంగ్రెస్ వ్యవహారాలపై మాట్లాడినారు. శ్రీ చౌడవరపు పోత్తం మంత్రికి ఒక సన్మానపత్రము మహబూబాబాద్ కిరాణ వ్యాపార సంస్థ తరపున సమర్పించారు.

శ్రీ నూకల రామచంద్రారెడ్డి తమనియోజకవర్గమైన డోర్నకల్లులో మూడురోజులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన సోలార్ బంజారా కాలనీ, మొగిలిచర్ల బంజారా కాలనీ, కంచెర్లగూడెంబంజారాకాలనీ, గుండ్రాతిమడుగు బంజారా కాలనీ మరియు బాలాజీనగర్ బంజారా కాలనీలకు ప్రారంభోత్సవం చేశారు.

ఈబంజారాకాలనీల ప్రారంభోత్సవ సమావేశాలలో మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బంజారా ఇతర వెనుకబడిన జాతుల ఉద్ధరణకు లక్షల కొలది ద్రవ్యాన్ని ఖర్చుచేస్తున్నదని దాని వలన ఈ వెనుకబడిన జాతులవారు పూర్తిలాభమును పొందుతున్నారని ముందుపొందగల అవకాశములు కూడా కలవనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా వెనుకబడియున్న వారి అభివృద్ధికై చేసే కృషి చాలా ప్రశంసనీయంగా ఉన్నదన్నారు. మొత్తం ఐదు కాలనీలలో 400 గృహాల నిర్మాణానికిగాను సమాజ వికాసశాఖ తరపునుండి రు. 3 లక్షలు ఖర్చుచేయబడినవి

నిరుద్యోగ నిర్మూలన గురించి మాట్లాడుతూ శ్రీ రామచంద్రారెడ్డి గుండ్రాతిమడుగులో ఒక ఇనుపకర్మాగారం, డోర్నకల్లులో ఒక మందుల ఫ్యాక్టరీస్థాపించుటకు రాష్ట్రప్రభుత్వం ఆలోచించుతున్నదని తెలిపారు.

విద్యాభివృద్ధిగురించి మాట్లాడుతూ శ్రీ రామచంద్రారెడ్డి ఇలాఅన్నారు: వెనుకబడిన జాతులవారి పిల్లల విద్య గురించి ఈ రంగంలో ప్రభుత్వము చాలా కృషి సల్పుతున్నది ముఖ్యముగా మొత్తం రాష్ట్రములోని ఇరవై జిల్లాలలో అనేకపాఠశాలలు ఏర్పాటు చేయబడినవి. ఇవేకాక ప్రభుత్వము నిర్బంధ విద్యావిధానమును కొద్దిరోజులలోనే రాష్ట్రమంతటా ప్రవేశపెట్టనున్నది. ఈ నిర్బంధ విద్యను ప్రవేశపెట్టడంవలన దేశంలో అక్షరాస్యుల సంఖ్య అధికతతోపాటు విజ్ఞానము అభివృద్ధి కాగలదు. ముఖ్యముగా వెనుకబడిన జాతులలో విద్యా-విజ్ఞానాభివృద్ధి తీసుకొని రావటానికి ప్రభుత్వం చేసేకృషి చాలా ప్రసంశనీయమైనది.

ముఖ్యముగా వెనుకబడిన జాతుల వారి వ్యవసాయాభివృద్ధికై కూడా ప్రభుత్వం చాలా కృషి సల్పుతూంది. విత్తనాల సప్లయి, వ్యవసాయ పనిముట్ల సప్లయి మొదలగు వానిగురించి కూడా ప్రభుత్వం వారికి (వెనుకబడిన తరగతివారలకు) చాలా సహాయము చేస్తున్నదన్నారు. విద్యుత్తు కూడా తొందరలో సప్లయి చేయబడుతుందనీ కాబట్టి ఆహార ధాన్యాల అధికోత్పత్తికై కృషిచేయాలనీ ఆయనతో రారు.

రైతులు ముఖ్యముగా కల్లు-సారా మొదలగు మత్తుపదార్థాలను సేవించరాదని అన్నారు. తెలంగాణలో మద్యపాన నిషేధ సమస్య పరిశీలన ఆలోచనలో ఉందన్నారు.

వెనుకబడిన తరగతుల అభివృద్ధి గురించి రాష్ట్రప్రభుత్వం ఇవన్నీ చేస్తున్నందువలన మీరందరూ కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి రాష్ట్రంలో నెలకొల్పుటకుగాను కాంగ్రెస్ సంస్థకుఅమూల్యమైన ఓటునుఇచ్చి దానిని వచ్చే ఎన్నికలలో గెలిపించవలసిన బాధ్యత ఎంతైనా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. కమ్యూనిస్టులు ఇతర స్వార్థపరులు చెప్పేమాటలకు మోసపోరాదని కూడా వారు హెచ్చరించారు.

ఈ సమావేశాలకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీయర్రబల్లి వెంకట్రామనర్సయ్య అధ్యక్షత వహించారు. ముస్మందు శ్రీగండిమల్లికార్జునరావు, మహబూబాబాద్ పంచాయతి సమితి ఉపాధ్యక్షులు స్వాగతం చెప్పారు. శ్రీ రావూరి వీరయ్య బ్లాక్ పంచాయతి సమితి అధ్యక్షులు కూడా ఈ సమావేశాలలో ప్రసంగించారు.

శ్రీ రామచంద్రారెడ్డిగారి ఈ మూడురోజుల పర్యటనలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ డిప్టి డైరెక్టర్ శ్రీ కమలా మనోహర్ రావు జిల్లా సాంఘిక సంక్షేమాధికారి, ఆటవిక శాఖ అధికారి శ్రీ బాబు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, తహసీలుదారు సీతారామదాసు, తాలూకాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. జితేంద్రరెడ్డి ఇతర అధికారులు కలరు.

———

విదేశీ సహాయానికై కటాంగా ప్రయత్నం

కమ్యూనిస్టు దేశాలకు, పాశ్చాత్య దేశాలకు ప్రతినిధి వర్గాల ప్రయాణం

ఎలిజబెత్‌విల్, జులై 25

కటాంగాకు ఆర్థిక, సాంస్కృతిక సహాయాన్ని కల్పించే విషయమై చర్చలు జరుపడానికి తక్షణమే రెండు ప్రతి నిధివర్గాలను కటాంగా ప్రభుత్వం తూర్పు ఐరోపాలోని కమ్యూనిస్టు దేశాలగు యుగోస్లావియా, జెకోస్లావేకియాలకు పంపుతున్నట్లు నిన్న ప్రకటించబడింది.

శాంతియుత పద్ధతులద్వారా కటాంగాకు సాయపడడానికి రష్యా తన సంసిద్ధతను తెలిపినట్లు కటాంగా దేశీయాంగ మంత్రి ముసాంగో తెలిపాడు.

పాశ్చాత్య రాజ్యాలకు కూడా మరో ప్రతినిధి వర్గము పంపబడుతున్నదని ఆయన ప్రకటిస్తూ ఆ ప్రతినిధి వర్గం ఏ దేశానికి వెళ్లేదీ తెలుపలేదు.

—...

గోరెంట పంచాయత్‌కు 7 గురు మహిళల ఎన్నిక

మొత్తము స్థానాలు 8

హైదరాబాదు, జులై 25

నల్గొండ జిల్లాలోని గోరెంట గ్రామ పంచాయత్‌కు నిన్న జరిగిన ఎన్నికలలో మొత్తం 8 స్థానాలకు 7 స్థానాలను మహిళలే గెల్చుకున్నారు ఈ మహిళల ఎన్నిక ఏకగ్రీవంగానే జరిగింది.

గత రెండు సంవత్సరాలుగా పూర్తిగా మహిళలే ఎన్నికై మహిళల పరిపాలనలో ఉంటున్న మఠంపల్లి పంచాయత్ కూడా నల్గొండ జిల్లాలోనిదే.

గోరెంట పంచాయత్‌కు ఎన్నికైన 7 గురు మహిళలు వీరు: శ్రీమతులు జి. యశోద, ఎ. సుగుణమ్మ, బి. వెంకటమ్మ, కె. వజ్రమ్మ, ఎం. సుగుణమ్మ, బి అనసూయ, ఎం. లక్ష్మమ్మ.

కేరళ వరదల్లో 116 గురి మృతి

3 వేల గృహాలు నాశనమైనట్లు

ప్రత్యేకాధికారి వెల్లడి

త్రివేంద్రం, జులై 25

కేరళ వరద బాధితుల సహాయతా వ్యవహారాల ప్రత్యేకాధికారి శ్రీ బి వారియర్ ఇప్పటివరకూ అందిన సమాచారం ప్రకారం కేరళ వరదలవల్ల మరణించిన వారిసంఖ్య 116 అని తెలిసింది మరో 27 మంది గాయపడ్డారు. 3 వేల గృహాలు కూడా దెబ్బతిన్నట్లు శ్రీ వారియర్ నేడు విలేఖరులకు తెలిపారు.

ఇప్పటివరకూ కేరళ ప్రభుత్వము 20 లక్షలు వరద బాధితుల సహాయం నిమిత్తం కేటాయించిందనీ అవసరమైతే మరికొంత మొత్తం కూడా కేటాయించగలదనీ ఆయన తెలిపారు.

ప్రత్యేకాధికారి తన వరద ప్రాంతాల పర్యటన ముగించుకొని నేడే నగరానికి చేరారు.

తెలుగు తెలంగాణ ప్రాంతీయ భాషా కాదా?

హైదరాబాదు, జులై 25

భాషా అల్పసంఖ్యాక కమిషనర్ యూనాధ్య సమర్పించిన నివేదికలో తెలుగు ఆంధ్ర ప్రాంత ప్రాంతీయ భాషయని, ఉర్దు తెలంగాణ ప్రాంతీయ భాషయని పేర్కొన్న విషయాన్ని శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య నేడు శాసనసభలో సభాధ్యక్షుని దృష్టికి తెచ్చారు.

తెలుగు ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ భాషకాని కమిషనర్ పేర్కొన్నట్లు ఆంధ్ర ప్రాంతానికే పరిమితమైంది కాదని ఆయన అన్నారు.

ఈ విషయమై కమిషనర్‌ను తాను ప్రశ్నించానని, ఆయన సమాధానమందిన వెంటనే సభ ముందుంచుతానని ముఖ్యమంత్రి తెలిపారు.

కమిటి ఇంతజామి ప్రయివేట్ హెచ్. ఇ. హెచ్. ది నిజాం అజ్ఞ వలన

గడ్డి వేలము

మలక్‌పేటలో వుండబడే మైబూబ్ మేన్షన్ దేవుడి శరఫుభూములోని గడ్డి కోసుకొని తీసుకొనుటకు వేలము తేది: 29 జూలై 1961 యిసివి శనివారం ఉదయం 11-00 గంటలకు. ముద్దతు ఒక సంవత్సరము అనగా ఆఖరు మేనెల 1962 సంవత్సరమువరకు మైబూబ్ మేన్షన్ లో నిశ్చయమైనది. వలయువారు సరియైన వేళకు వచ్చి తీసుకొనగలరు. వలయు నిబంధనలగురించి దస్తర్ కోటియాత్ హవేలి, మంజ్లి బేగం, పాలిబండరోడ్‌కువచ్చి తీసుకొనవచ్చును.

తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులకు శక్తివంతముగాపనిచేయు

రింగోజోన్

ఆయింట్‌మెంట్ లేక లోషను

RINGOZONE

RINGWORM OINTMENT... LOTION

జోన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13

పచ్చిక కోయుటకు లైసెన్సు

హెచ్. ఇ. హెచ్. నిజామ్స్ ప్రయివేట్ ఎస్టేటుకు సంబంధించిన పచ్చిక కంచెలు 29-7-1961 శనివారం ఉ॥ 11-0 గం. వేలం వేయబడును.

పాటదారులు కలెక్టర్‌చే ఇవ్వబడిన సాల్వెన్సీ సర్టిఫికెట్‌తో కంచాజాత్ కార్యదర్శి లేక సూపరింటెండెంట్‌తో సంప్రదించ వచ్

లేఖావళి

గద్వాల ప్రజల ఇబ్బందులు

ఆర్యా!

మహబూబునగరంజిల్లాలో కృష్ణా తుంగభద్రానదులమధ్యనగల గద్వాల అలంపూర్ తాలూకాల గ్రామాల సామాన్యప్రజల కడగండ్లు నానాటికీ తుత్రిమించిపోవుచున్నవి. ముఖ్యముగా గద్వాల అలంపురంరైల్వేస్టేషనుల మధ్యనగల పూడూరు, ఇటిక్యాల, మానవపాడు రైల్వే స్టేషనులలో దిగే గ్రామీణులు ప్రతిదినమూ కొన్ని వందలమంది వుంటారు. ప్రతి స్టేషనులో దిగవలసినవారు తాదాపు పాతిక ముప్పదిగ్రామాలవారల వరకు ప్రతి రోజూ వుంటారు- ప్రతి స్టేషన్‌నుంచి దాదాపు పదిపదహేను మైళ్ళ దూరమువనుండే గ్రామాలవారునూ దిగివెళ్ళుచుంటారు. వాస్తవ స్థితి యీ విధముగా వుండినప్పటికీ, పగలు సికింద్రాబాదు నుండి దోర్నాచలంవెళ్ళే రైలుకాని వచ్చేరైలుకాని యీ పూడూరు, ఇటిక్యాల, మానవపాడులలో ఆగక కాళ రాత్రిలందు తిరిగే రైళ్ళు నిలబడుచున్నందున రాత్రిలందు యీ స్టేషనులలో దిగే ఆబాలగోపాలం నీద ప్రయాణీకులు సర్వాలమూలంగాకన్నుపొడచుకొన్నారాని కాయుచీకట్లలో యమయాతనలు పడుచున్నారు. స్టేషన్‌ల వైశాల్యములు పిల్లి పృష్ఠములకు సమానముగా వుండడమూ నానారకాల జనమందరూ ఆ జానెడు స్టేషనులలో రాత్రిలంతా శవజాగరణలు చేయవలసి రావడమూ జరుగుచున్నది.

ఎక్కడనో మద్రాసులూ బెంగుళూరులకు వెళ్ళే రైళ్ళు అనుకూలాలకొరకని అసంఖ్యాకులయిన అమాయక గ్రామీణ ప్రజలకువున్న ఆటక్కపగటిరైలు ఆపుదలను కూడా నిలిపివేసి ప్రభుత్వము వారు ఏమి ప్రజాస్వామ్యక ప్రజాసేవా ఫలితములు పొందుచున్నారో అంతు పట్టడము లేదు. ముఖ్యముగా యీవర్షాకాలంలో రైళ్ళు పగలు నిలువనందున విధిలేకున్నా రాత్రిలందు యీనడిఅడవి స్టేషనులలో దిగి ప్రాణమాన ధనములను పిడికిడిపట్టుకొని వూళ్ళుచేరవలసి వచ్చుచున్నది. దీనికారణముగా అటవీ మార్గాలలో దారి దొంగతనాలూ, స్టేషనులలో చోరిలూ నిరభ్యంతరముగా జరుగుచున్నవి.

ఈ వర్షాకాలము అయిపోయే వరకయినా ప్రభుత్వం యీ రైలు

(1 వ పేజి తరువాయి)

ఎల్లరి ప్రసంగాలు, ప్రకటనలు, మంత్రుల జవాబులూ రికార్డులనుండి తొలగించ నిర్ణయించానని స్పీకర్ అన్నారు. లోకసభలో ఆర్థికమంత్రి ఆడిటర్ మీద కంప్ట్రోలర్ మీద కొన్ని రిమార్కులు చేయగా వాటిని లోకసభ రికార్డునుండి తొలగించిన అంశాన్ని స్పీకర్ ప్రస్తావించారు.

అసెంబ్లీ అధ్యక్ష మండలి పేర్ల ప్రకటన

స్పీకర్, డిప్యూటీ స్పీకర్లులేని సమయములో అసెంబ్లీ కార్యక్రమాల నిర్వహణకై అధ్యక్ష స్థానాన్ని ఆక్రమించగల అధ్యక్ష మండలి పేర్లను నేడు స్పీకర్ ప్రకటించారు. వారు: శ్రీయుతులు బి. నరసింగరావు, పి. రాజగోపాలనాయుడు, పి.సత్యనారాయణ, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ.

పిటిషన్ల కమిటీకి శ్రీమతి టి.ఎస్. సదాలక్ష్మి అధ్యక్షురాలుగను, శ్రీమతి సుమిత్రాదేవి, శ్రీ శంకరయ్య, శ్రీ కొండయ్యచౌదరి, శ్రీశేషాద్రి సభ్యులుగాను స్పీకర్‌చే నియమింపబడ్డారు. అలాగే హౌసీల సంఘానికి శ్రీ పి.వి. నరసింహారావు అధ్యక్షుడుగా శ్రీయుతులు విజయభాస్కరరెడ్డి, రాఘవులు, యాదయ్య, బాలయ్య, నాగిరెడ్డి సభ్యులుగాను నియమింపబడ్డారు.

ట్యునీస్‌కు హామర్షెల్డు చేరిక

ట్యునీస్, జులై 25

ట్యునీషియా అధ్యక్షుడు హబీబ్ బోర్గ్విబా అభ్యర్థనను అనుసరించి ఐక్యరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి దాగ్‌హామర్ షెల్డు న్యూయార్క్ నుండి బయలుదేరి గతరాత్రి ట్యునీస్ చేరాడు.

గతవారం బిజెర్టాలో యుద్ధప్రజ్ఞల తరువాత భద్రతామండలి యుద్ధ విరమణను ఆదేశించింది. కాని ఆ ఆదేశాన్ని ఇరుపక్షాలూ ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. యుద్ధవిరమణ చర్చలకై ఒక ప్రదేశాన్ని నిర్ణయించుకోడం కూడా యిరువర్గాలకూ సాధ్యపడలేదు.

బోర్గ్విబాతో చర్చలకు వచ్చిన దాగ్‌హామర్షెల్డు ప్రస్తుతము యీ సమస్య భద్రతామండలి అధీనాంతము కాబట్టి తాను స్వయముగా చేసేదేమీ లేదని సూచించాడు.

ట్యునీషియా వ్యవహారముపై న్యూఢిల్లీలో విలేకరుల ప్రశ్నలకు భారత ప్రధాని శ్రీ నెహ్రూ జవాబిస్తూ సహజముగా భారత దేశపు సానుభూతి ట్యునీషియా పట్ల ఉండగలదని బిజెర్టాపై బాంబు ప్రయోగం చాల భీభత్స విషయమనీ వ్యాఖ్యానించారు.

స్టేషనులలో పగలు రైళ్లు నిలచు నదుపాయముకానీ, యింకే విధమయిన సౌకర్యములయినా కానీ గావించవలయునని ప్రభుత్వమును వేడుచున్నాము.

ఇట్లు
ఒక పౌరుడు
గద్వాల | 28-7-1961

కందస్వామి బాగ్ దుస్థితి

ఆర్యా!

కందస్వామి బాగ్‌లో దాదాపు 150 బీద ప్రజల ఇండ్లు గలవు. అందులో ఉండే బీదప్రజలు చాల యిబ్బందితో ఉన్నారు. వారికి నల్లాలు మరియు మరుగుదొడ్లు లేవు. వర్షాకాలం దిన గండంగా యుంటుంది. నీరు గృహాల్లోకి ప్రవేశించుటచే జనులు వాటిని వదలి ధర్మశాలలకు పోవలసి వచ్చుచున్నది. మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యతీసి కోవాలని ప్రార్థించుచున్నాను.

ఇట్లు
హైద్రాబాద్
25-7-61 యం. యాదగిరి

చేమకూర వేంకటకవి

ఆర్యా!

ముద్రింపబడిన విజయవిలాస కావ్యము మీద గ్రంథకర్త చేమకూర వేంకటకవి యనియున్నది. కాని యొక శాసనపత్ర గ్రంథములో గ్రంథకర్త చేమకూర వెంగళకవి యని యున్నది. విజయ విలాస గ్రంథకర్త వేంకటకవియా? వెంగళ కవియా? పండితాగ్రణు లీవిషయమును పరిశోధింతురు గాక.

ఇట్లు
పామర్రు
25-7-61 | కోగంటి దుర్గామల్లికార్జున రావు

.....

నిజామాబాదులో తెలుగురాని అధ్యాపకుడు

ఆర్యా!

నిజామాబాదు మల్టీ-పర్పస్-స్కూల్‌లో అగ్రికల్చర్ అభిమాన విషయముగా యున్న విద్యార్థులకు (11 వ తరగతి, 12 వ తరగతి) ఇద్దరు టీచర్లు యున్నారు, కాని అందొకరికి తెలుగు రానందున విద్యార్థులు సరిగా అర్థం చేసికో లేకున్నారు

తెలుగు భాషా పరిజ్ఞానమున్న ఒక టీచరును త్వరగా నియమించాలని మా కోరిక.

నిజామాబాదు
25-7-61 | జి. వి. సర్వారెడ్డి

శాసనసభ

(1 వ పేజి తరువాయి)

గ్రామాధికార్లు ఎన్నికల్లో పాల్గొనకుండా చట్టం

శ్రీ నారాయణప్ప ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి సమాధానమిస్తూ పంచాయత్ సమితులకు గ్రామాధికారులు పోటీచేయుట చట్టరీత్యావ్యతిరేకమేమీకాదని ప్రభుత్వం ఒక మెమొరాండంలో పేర్కొనిందని, ఆ మెమొరాండంగ్రామపంచాయతులకు వర్తించదని, గ్రామపంచాయతులలో వలెనే పంచాయత్ సమితుల్లోను జిల్లా పరిషత్తుల్లోను గ్రామాధికారులు పోటీ చేయుటను నిషేధిస్తూ చట్టాన్ని రూపొందించుటకు ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు.

హైదరాబాదు ఇనాంల రద్దుచట్టం కొన్ని సూత్రాలు ప్రస్తుతానికి అమలులో నున్నాయని, మిగతా సూత్రాలు ఆపివేయబడినవని, పూర్తి ఆంధ్రప్రదేశ్‌లో ఒకే ఇనాంల రద్దుచట్టాన్ని ప్రవేశపెట్టుటకు ప్రభుత్వము పరిశీలిస్తున్నదని శ్రీ కె. వి. రంగారెడ్డి శ్రీ బాగారెడ్డికి తెలిపారు.

తెగిపోయిన తెలంగాణ చెరువులు

ప్రథమ పంచవర్ష ప్రణాళికారంభమునకు పూర్వము తెలంగాణ ప్రాంతములో పెక్కు చెరువులు తెగిపోయి యుండినవని, ప్రథమ, ద్వితీయప్రణాళికల్లో వీలునుబట్టి మరమతులు చేపట్టబడినవని మరోసభ్యునికి ఉపముఖ్యమంత్రి జవాబిచ్చారు.

బి. డి. ఓ. లకు, ఎక్స్‌టెన్షియన్ ఆఫీసర్లకు, వి. ఎల్. డబ్ల్యు. లకు సాధారణముగా గృహవసతి కల్పించబడుచున్నదని, బి. డి. ఓ. శాఖాధికారులకు సంబంధించినగుమస్తాలు,ఇతర సిబ్బందికి క్వార్టర్లు నిర్మించే ప్రతిపాదన లేదని ప్రణాళికమంత్రి తెలిపారు.

ఆంధ్ర ప్రాంతంలో స్టేజి 1, 2 సమాజాభివృద్ధి బ్లాకులు 187 వున్నవి, 183 మేనేజర్ పదవులు మంజూరు చేయబడినవి. మిగతా వాటిలో ఏజన్సీ బ్లాకులు ఈపదవులలో మూడింట రెండు వంతులు డిప్యూటి తహసీల్దార్లను,మిగిలినవాటిలో జిల్లాపరిషత్తు, పంచాయత్ సమితుల్లో పనిచేయువారికి ప్రమోషన్ యిచ్చి భర్తీచేయాల్సి యుండిందని ఆయన మరో ప్రశ్నకు సమాధానమిచ్చాడు.

ఆంధ్ర ప్రాంతములో 2440, తెలంగాణ ప్రాంతంలో 36 దేవాలయాల ధర్మకర్తల పదవీకాలం 1960 సెప్టెంబర్ 1 తో ముగిసినా క్రొత్తగా ధర్మకర్తల నియామకంజరుగలేదని మంత్రి శ్రీ కల్లూరి ఒక సభ్యునికి తెలిపారు.

1959 - 60 లో 2,990.95 ఎకరాలు; 1960 – 61 లో 3,629.78 ఎకరాల భూమిలో అడవులు కొట్టివేయబడినవని వ్యవసాయ అటవీశాఖ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ వేమయ్యకు తెలిపారు.

గ్రామ సహకార సంఘాలు, పంచాయతీల సంబంధాలు

పరిశీలక బృందం నియామకం

న్యూఢిల్లీ, జులై 25

గ్రామ సహకార సంఘాలు, పంచాయతీలు, వాటిపై సంస్థలకుగల సంబంధాలను గురించి పరిశీలించడానికి భారత ప్రభుత్వం ఒక నిర్వహణ బృందాన్ని నెలకొల్పారు.

ఈ బృందంలో 8 మంది సభ్యులున్నారు. వారిపేర్లు: శ్రీ యస్. డి. మిశ్రా, కేంద్రసమాజవికాస సహకార మంత్రిత్వశాఖ పార్లమెంటరీ కార్యదర్శి (అధ్యక్షుడు); శ్రీ చింతామణి పాణిగ్రాహి (యం.పి.); శ్రీ హెచ్.సి. మధుర్ (యం. పి.); శ్రీ ఎస్. ఎం. జోషి (మహారాష్ట్ర శాసనసభ సభ్యుడు); శ్రీ పి. కేశవరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రసహకార యూనియను అధ్యక్షులు, శ్రీ ఎ ప్రకాశ్, పంచాయతీ కమిషనరు, కేంద్ర సమాజ వికాస సహకార మంత్రిత్వశాఖ, శ్రీ రాంసింగ్, జాయింటు అభివృద్ధి కమిషనరు, రాజస్థాన్; శ్రీ జి. డి. గోస్వామి, సంయుక్త కార్యదర్శి, కేంద్ర సమాజ వికాస సహకార మంత్రిత్వశాఖ (కార్యదర్శి).

కొన్ని నిర్ణీత రాష్ట్రాలలో పంచాయతీరాజ్యం, సహకార సంఘాలకుగల సంబంధాలను ఈ బృందం పరిశీలించి, పంచాయతీలయొక్క, సహకార సంఘాలయొక్క బాధ్యతలను కేటాయించడానికి కొన్ని సూచనలు చేస్తారు. ఆ రెండింటిమధ్య సమన్వయ సాధనకు కూడా సిఫార్సులుచేస్తారు.

ఇనుపరాయి ఎగుమతి లాభంలో వాటా

హైద్రాబాద్, జులై 25

ఆంధ్ర ప్రదేశ్ నుండి ఎగుమతి చేయబడే ఇనుపరాయి ఎగుమతి వల్ల వచ్చే లాభంలో కొంత భాగం ఇవ్వవలెనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌ను కోరగలదని నేడు శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తెలిపారు.

ఇంతవరకు పది లక్షల టన్నుల ఇనుపరాయి మనరాష్ట్రం నుండి ఎగుమతి చేయబడింది.

గవర్నర్ ప్రసంగంపై అభినందన తీర్మానం

విద్యుత్తు సరఫరాపథకాలకై తృతీయప్రణాళికలో 65 లక్షలే కేటాయించినందుకు శ్రీ పి. వి. నరసింహారావు అసంతృప్తి

హైద్రాబాదు, జులై 25

రాష్ట్ర శాసనసభలో నిన్న గవర్నర్ చేసిన ప్రసంగమునకు కృతజ్ఞత తెలిపేందుకై నేడుతీర్మానము ప్రవేశపెట్టబడింది. శ్రీ పి. వి. నరసింహారావు తీర్మానమును ప్రతిపాదిస్తూ తృతీయ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకై కేటాయించిన రు. 65 లక్షలు చాలా స్వల్పమని అసంతృప్తి వెల్లడించాడు.

విద్యుత్తు సరఫరా పథకము నమలు పరచునపుడు యితరప్రాంతాలకన్నా జాతుల ద్వారా వ్యవసాయముచేయు ప్రాంతాలకు ప్రాధాన్యత యివ్వాలని ఆయన సూచించారు.

రాష్ట్రంలో అచ్చటచ్చట వర్షాలు క్రమంగా లేనందున నాటువేయుటలో జాప్యంజరిగిందనీ, వర్షాలులేక పంటలు దెబ్బతిను పరిస్థితి యేదైన ఏర్పడుటకు ప్రభుత్వం ముందే తగుజాగ్రత్త పడాలని శ్రీ నరసింహారావు అన్నాడు.

ప్రస్తుతం ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలో నున్న వివిధ చట్టాలను సమైక్య మొనర్చు వుద్దేశంతో లా కమిషన్‌ను యేర్పాటు చేసినందుకు ఆయన సంతోషం వెలిబుచ్చారు.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు (కాం), తీర్మానమును బలపరుస్తూ పారిశ్రామికంగా వెనుకబడిన ఆంధ్ర ప్రదేశులో కేంద్ర యాజమాన్యమున పరిశ్రమలను స్థాపించు అవసరాన్ని భారత ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం నచ్చజెప్పాలని కోరాడు.

బంజరు భూముల పంపకంలో అధికారులకు సలహా లిచ్చేందుకై జిల్లా స్థాయిలో కమిటీలను యేర్పాటు చేయాలని ఆయన చెప్పాడు.

ప్రతిపక్ష నాయకుని విమర్శ

గవర్నర్ వుపన్యాసములో వివిధ సమస్యలను ముఖ్యముగా ప్రజలెదుర్కొనుచున్న వుద్యోగ సమస్యను పరిష్కరించుటకు యెట్టి ప్రతిపాదనచేయబడలేదని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య విమర్శించాడు.

బంజరు భూములను రాజకీయ బాధితులకు కేటాయించుటకై చిరకాలము నుండి వాటిలో వ్యవసాయము చేసికొనుచున్న హరిజనులను బేదఖలు చేసినందుకు ఆయన మిక్కిలి విచారం వెలిబుచ్చాడు. బంజరు భూముల పంపకమును శీఘ్రగతిని చేయుటలో ప్రభుత్వానికి సహాయపడేందుకై వివిధస్థాయిల్లో అఖిలపక్ష సంఘాలనేర్పాటుచేయాలని శ్రీసుందరయ్య సూచించాడు.

సింగరేణి కాలరీలను విస్తృతము చేయుటకు కేంద్ర ప్రభుత్వం రు. 21 కోట్ల పెట్టుబడి పెట్టి యాజమాన్యమును కోరిన రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించ గూడదని కేంద్రం అట్టి ప్రతిపాదనను యింతవరకు ఒకప్పుడుచేసిందని, అయితే అప్పటి రాష్ట్రప్రభుత్వం అంగీకరించలేదని ఆయన చెప్పాడు.

రాష్ట్రంలో శాంతిభద్రతలయిన్నవనుటతో శ్రీ సుందరయ్య అంగీకరించలేదు. ఈ సందర్భమున ఆయన తెలంగాణ పంచాయత్ ఎన్నికలలో ఒక ప్రత్యేక పార్టీ సభ్యులపై జరిగిన దౌర్జన్యాలను ప్రస్తావించాడు. జనరల్ ఎన్నికలు సమీపిస్తున్నవి. అధికారంలో నున్న పక్షానికి చెందినవారు వ్యతిరేక పార్టీలవారిని అణచుటకు చేయునట్టి దౌర్జన్య కాండను అణచుటకు తగు చర్యలు తీసికొనున్న ఎన్నికలు నిష్పాక్షికముగా జరిగేఆశ లేదని ఆయన అన్నాడు.

రు. 1.25 కోట్ల వ్యయముతో నచివాలయాన్ని నిర్మించుటను శ్రీసుందరయ్య వ్యతిరేకిస్తూ ఆ మొత్తాన్ని యేవైన ఉపయోగకర ప్రాజెక్టులపై వెచ్చించిన బాగుంటుందన్నారు.

తీర్మానముపై రేపుకూడ చర్చ కొనసాగుతుంది.

గ్రామాధికారులు దుర్వినియోగం చేసిన డబ్బు

భూమిశిస్తు, యితరత్రా వసూలు చేసిన డబ్బును దుర్వినియోగం చేసిన 803 గురు గ్రామాధికారుల నుండి యింకా రు. 10,51,988 రాబట్టవలసి యుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 1961 ఆడిట్ నివేదికలో పేర్కొనియున్నది. మార్చి1960వరకు రు. 4,51,829 మాత్రమే వసూలయిందట.

దుర్వినియోగం చేయబడినడబ్బును రాబట్టకుండుటవలన, దుర్వినియోగం చేసినవారి వ్యతిరేకముగా డిపార్టుమెంటల్ మరియు క్రిమినల్ చర్యలు పూర్తి కానందున పైమొత్తం వెరుకుపోయిందట. తీర్పు కాని కేసులవిషయంలో పరిశోధనలు జరిపి వాటిని త్వరగా పరిష్కరించేందుకై మార్గాలు సూచించే నిమిత్తం 1960 మార్చిలో ఒక ప్రత్యేకాధికారి కూడ నియమింపబడ్డాడు.

ఆల్విన్ మెటల్ వర్క్సు అనవసర ఖర్చు

హైద్రాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్సు నిపుణులసలహాకై రు. 21,000 ఖర్చు పెట్టినా సలహా అనవసరమే అయిందని 1959 - 60 అప్రాప్రియేషన్ అకౌంట్స్‌లో వెల్లడైనట్లు 1961 ఆడిట్ నివేదికలోయుంది.

1958 జనవరిలో రు. 21,000 ప్రతిఫలంతో ఒక పైవేటు లిమిటెడ్ కంపెనీని ఆల్విన్స్ నియమించింది. ఈ కంపెనీచేసినసూచనలనుకార్మికసంఘం నిరాకరించుటచే ఖర్చు చేసి కూడా లాభం లేకుండా పోయింది.

—...

ఆగస్టు 15 - జీతంతో కూడిన సెలవు

యజమానులకు ప్రభుత్వాదేశం

న్యూఢిల్లీ, జులై 25

లోగడ భారత స్వాతంత్ర్య వార్షికోత్సవాల సందర్భములో కేంద్ర కార్మిక ఉద్యోగ సాధక మంత్రిత్వశాఖ జారీచేసిన ఉత్తర్వుల మేరకు ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో కార్మికులు పాల్గొనడానికి వీలుగా ఆరోజు జీతనష్టంలేని సెలవు ప్రకటించడం జరిగినదని, భారత ప్రభుత్వము యీసారి కూడా అదేమాదిరి ఉత్తర్వులు తమ క్రింది పారిశ్రామిక సంస్థల ప్రధానోద్యోగులకు ఉత్తర్వులు పంపినదనీ, ఇతర యజమానులుకూడా తమక్రింద గల కార్మికులకు ఆరోజు జీతనష్టంలేని సెలవుయిచ్చి తమతో సహకరించగలరని ఆశిస్తున్నదనీ, కేంద్ర కార్మిక ఉద్యోగ వ్యవహారాల మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

స్వాతంత్ర్య దినోత్సవానికిగల ప్రాముఖ్యం దృష్ట్యా అనేక సంస్థలు ఆగస్టు 15 ను రిగ్యులర్ సెలవుల జాబితాలో చేర్చామనీ, అట్లాచేయనివారు ఆరోజును జీతంతోకూడిన అదనపు సెలవుగా భావించాలనీ దానికి బదులుగా మరొకరోజు పనిచేయాలని కోరరాదని కూడా అప్రకటనలో పేర్కొన్నారు.

జరుగుతున్న పడవ ప్రమాదాలు

అరికట్టేందుకు కేంద్రం యోచన

న్యూఢిల్లీ, జులై 25

దేశంలో పడవ ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నందుకు కేంద్ర ప్రభుత్వం ఆందోళనను వ్యక్తపడుస్తున్నది. రోడ్డు మరియు అంతర్ దేశీయ జలరవాణా సలహా కమిటీతో సంప్రదించి ఈ ప్రమాదాల నివారణకు అవసరచర్యలు తీసుకోగలదు.

కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల స్టేట్ మంత్రి రాజబహదూర్ అధ్యక్షతన ఈకమిటీ ఈనెల 28న సమావేశమౌతున్నది.

ఈమధ్య ఢిల్లీలో జరిగిన బస్సు ప్రమాదమే కాక ఈ సంవత్సరం మయి క్రితం సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ అస్సాం బిహార్ ఉత్తర ప్రదేశ్ పశ్చిమ బెంగాల్ లలో బోటు ప్రమాదాలు చాలా జరిగి పలువురు మరణించడం జరిగింది.

లంచం పుచ్చుకొన్నందుకు బర్తరఫ్

న్యూఢిల్లీ, జూలై 25

పశ్చిమ బెంగాలులోని కోసిపూరులో గల తుపాకుల ఉత్పత్తి ఫాక్టరీలో ఇరవరలో కార్మికశాఖోద్యోగిగా పనిచేసి, ఇటీవలబదిలీ కలకత్తాలోని జాదవ్‌పూర్ నేషనల్ ఇన్స్ట్రుమెంట్సు ఫ్యాక్టరీలో సిబ్బంది ఆఫీసరుగా పనిచేస్తూవచ్చిన ఒకఉద్యోగి డిపార్టుమెంటుద్వారా జరిగిన విచారణ ఫలితంగా ఉద్యోగము నుండి బర్తరఫ్ చేశారు.

ఆయన కార్మికశాఖ అధికారిగా పనిచేస్తున్నప్పుడు పై అధికారులతో తనకుగల పలుకుబడి ఉపయోగించి వారి బంధువులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని వాగ్దానంచేసి పలువురి వ్యక్తుల వద్దనుండి లంచాలు కోండం. పుచ్చుకోవడం జరిగింది.

దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందిన ప్రత్యేక పోలీసు సంస్థ యొక్క కలకత్తాశాఖ చేసిన దర్యాప్తు ప్రాతిపదికగా ఈ ఉద్యోగిపై చర్య తీసుకోవడం జరిగింది.

కృష్ణానది వరదమట్టం తిరిగి పెరుగుదల

విజయవాడ, జులై 25

కృష్ణానది నీటిమట్టం యింకా పెరుగుతూనే వున్నది. ఈరోజు ఉదయం 9 గంటలకు నీటిమట్టం 19.4 అడుగులున్నది. జులై 18న పెరిగిన నీటిమట్టం 12.5 అడుగులు కాగా యీరోజున మరో అడుగు పెరిగింది. తెలంగాణా ప్రాంతంలో కురిసిన కుంభవృష్టి వల్ల పొలేరు, మునేరులకు వరదలు వచ్చిన కారణాన కృష్ణకు యీ తాకిడి తగిలిందని తెలుస్తున్నది. ఈ వెల్లువల్లగట్లుతెగి గండ్లు పడ్డట్లు వార్త యేదీరాలేదని క్రిష్ణాసెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ యింజనీరు శ్రీ కె. వి. సుబ్బారావు నేడు పి. టి. ఐ. విలేఖరికి తెలియచేశారు.

విజయవాడకు దూరమున 48 మైళ్ల దూరంలోవున్న దివి తాలూకాలోని పెద యాదరవద్ద నది వెల్లువ కారణంగా కొంత నష్టం సంభవించిందని తెలుస్తున్నది. అక్కడ నదీప్రవాహపు ఒత్తిడి తట్టుకొనుటకు అవసరమైన గట్టి యేర్పాట్లు చేస్తున్నారు. మునేరునది ఆనకట్ట నీటిమట్టం మామూలుగా మూడు నాలుగు అడుగులుండటంకద్దు. నిన్న వచ్చిన వరదల కారణంగా దాని నీటిమట్టం 11 అడుగులకు పెరిగింది. పాలేరు ఆనకట్టవద్ద ఐదున్నర అడుగులు వరదనీరు పారుతున్నది.

దివి తాలూకాలోని నదితీర గ్రామాలకు చెందిన ప్రజలను వారి గ్రోడ్డూగోదాతోసహా సురక్షిత ప్రాంతాలకు తరలించటం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రకటించారు. వరదల కారణంగా అంటువ్యాధులువ్యాపించకుండా ప్రజారోగ్యశాఖ సిబ్బంది చర్యలు తీసుకొంటున్నది.

విజయవాడలోని కృష్ణ లంకకు చెందిన కొన్ని పల్లపు ప్రాంతాలలో 5 అడుగులనీరు యిప్పటికేఉంది; కృష్ణ లంకలో రక్షణ నిమిత్తం పోసిన కరకట్టకు యీ వెల్లువవల్ల ప్రమాదమేమీ వుండబోదని అధికార రీత్యా తెలుస్తున్నది. ఈ లంకలో కాపురముండే జనాభా(వెయ్యిమందికిపైగా)కు పాఠశాల భవనాలలోను, తదితర తావులందు ఆశ్రయం కల్పించబడింది. జిల్లా అధికారులు భోజన వసతులు చేకూర్చుతున్నారు. విజయవాడలో వాతావరణం పొడిగా వున్నది.

బ్రిటన్ బ్యాంకు రేటు హెచ్చింపు

లండన్, జులై 25

5 నుండి 7 శాతానికి బ్రిటన్ బ్యాంకురేటు హెచ్చింప బడగలదని బ్రిటిష్ ఖజానా మంత్రి సెల్విన్ లాయిడ్ నేడు కామన్స్‌సభలో ప్రకటించాడు.

బ్రిటన్ బ్యాంకురేటును 2 శాతం హెచ్చించడంవల్ల భారతదేశం ఇక బ్రిటన్‌నుండి తీసుకునే రుణాలకై ఎక్కువవడ్డీ చెల్లించవలసి రాగలదు. మన మూడవ ప్రణాళికకు 2 వేల మిలియన్ డాలర్ల మేరకు బ్రిటన్ తోడ్పడనున్నది.

చర్మకార పరిశ్రమకు ప్రావిడెంటు ఫండ్ చట్టం

న్యూఢిల్లీ, జులై 25

చర్మకార పరిశ్రమకుగూడా ప్రావిడెంటు ఫండ్‌ను వర్తించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించినది. 1961 ఆగస్టు 31 నుండి ఈ పరిశ్రమకు పి ఎఫ్. చట్టం వర్తింప చేయబడగలదు.

వాణిజ్య వ్యాపారాలు:

మెసర్స్ కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజు కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4413
హైద్రాబాద్, జులై 25
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్రులు బియ్యం	57-50 62-00
గుజ్జులు ,,	62-00 64-00
నెం 19 నెంబర్లు	58-000 62-00
దొడ్డు బియ్యం	55-00 58-50
గర్కులు	54-0 55-00
నానకరాలు	61-00 63-00
బంగారుతీగెలు	65-00 67-50
గొట్టెబియ్యం	52-00 53-50
24 నెంబర్లు	65-00 66-00
ఎస్.కె.కె. బియ్యం	64-00 66-00
కొత్త సాంబర్లు	66-00 74-50
పాతసాంబర్లు	68-00 77-00
కుసుమబియ్యం	59-00 61-00
పచ్చజొన్నలు	32-00 33-50
పచజొన్నలు	33-00 37-00
తెల్లజొన్నలు	37-00 40-00
పసుపు	118-00 121-00
కందులు పెద్దవి	41-00 43-00
కందులు చిన్నవి	35-00 37-50
మినుములు	51-00 53-00
సెనగలు	43-00 47-00
పెసలు	50-00 53-00
వులవలు	35-00 35-50
బెల్లం	27-00 33-00
మిరపకాయలు	60-00 120-00
చింతపండు	68-00 95-00
వుల్లిగడ్డ	27-00 29-00
యెల్లిగడ్డ	52-00 70-00
తెల్ల నువ్వులు	130-00 155-00
ఆముదాలు	64-00 65-00
ధనియాలు	83-00 90-00
కుసుమలు	52-00 53-00
యిలాతిపల్కు-పెద్దది	112-00 122-00
యిలాతికాయ నం॥15	82-00 91-00
బన్సి గోధుమలు	58-00 61-00
శర్బతి గోధుమలు	51-00 53-00
పత్తిగింజలు	32-00 37-00
కందిపప్పు	[illegible] 61-00
కందిపప్పు చిన్నది	[illegible] 55-00
సెనగపప్పు	48-00 54-00
మినుపపప్పు	74-00 76-00
పెసరపప్పు	71-00 75-00
వల్కునూనె 10 కిలో	22 44 22-50

2 వ వారం!
నేడు, రేపు
సా॥ 2-30 గం॥
ప్రత్యేక మ్యాటినీలు
తగ్గింపు రేట్లతో
పాండురంగ మాహాత్మ్యం
శ్రీ॥ ఎన్. టి. రామారావు,
అంజలీ, బి. సరోజ.
కమల్ టాకీస్
చాదర్ ఘాట్.

28-7-61 [శుక్రవారం] 12-30 గం॥
బసంత్ లో విడుదల
బాలుర నాకర్షించు అత్యద్భుత గేవాకలర్ చిత్రము.
అనుపమ చిత్రావారి:
ప్యార్ కి ప్యాస్



(సినిమాస్కోప్ & గేవాకలర్)

రచన	దర్శకత్వం	సంగీతం
ముఖరం శర్మ	మహేశ్ కౌల్	వసంత్ దేశాయ్

బసంత్ - హైద్రాబాద్. అలంకార్ - సికింద్రాబాద్

రెండు థియేటర్లలోను హెచ్చు తరగతులకు నేటినుండి
ఆటల సమయములలో అడ్వాన్స్ బుకింగ్.

—కవితా పిక్చర్స్ వారి సమర్పణ.

కావలెను

చక్కగా తెలుగు కంపోజు చేయగల కంపాజిటర్లు కావలయును. వారియొక్క యోగ్యతలనుబట్టి వేతనము లివ్వబడును.

వివరములకు:

మేనేజరు
గోలకొండ పత్రిక,
హైదర్‌గూడా రోడ్, హైద్రాబాద్.

ప్రధానమంత్రి వరదనిధి సహాయార్థము
హైద్రాబాద్ లయన్స్ క్లబ్ వారు
సమర్పించుచున్న
సితార్ కార్యక్రమం
(పండిత్ రవిశంకర్ చే)
29-7-1961 శనివారం రాత్రి 9-15 గం॥
సరోజినీదేవి హాల్
రామ్‌కోట్, — హైద్రాబాద్.
ప్రవేశ రుసుము: రు. 10/-, 7/-, 5/-, & 3/-
(1) ప్రభాత్ టాకీస్ (ఫోన్: 94343), (2) తాజ్‌మహల్ హోటల్ అబిడ్ రోడ్, సుల్తాన్‌బజార్ మరియు సికింద్రాబాద్, (3) సికింద్రాబాద్ క్లబ్ లందు టికెట్లు లభించును.
[Bahar]

సంయుక్త ఆర్మీ, నేవీ, ఏర్ ఫోర్స్ పరీక్ష

1962 జూలై - 28 వ కోర్సు నేషనల్ డిఫెన్స్ అకాడమి ప్రవేశమునకు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌చే అలహాబాద్, బ